
# షెడ్యూల్డు ప్రాంత చట్టాలు



- షెడ్యూల్డు ప్రాంత పాలన - రాజ్యాంగ నియమాలు
- భూమి బదలాయింపు నిబంధనలు (1/70)
- అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006
- పెసా చట్టం - 1996

పల్లా త్రినాధరావు

# షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు

- షెడ్యూల్డ్ ప్రాంత పాలన - రాజ్యాంగ నియమాలు
- భూమి బదలాయింపు నిబంధనలు (1/70)
- అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006
- పెసా చట్టం - 1996

డా॥ పల్లా త్రినాథరావు

# షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు

ప్రచురణ : జనవరి, 2017

కాపీలు : 500

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ సౌజన్యంతో

ముద్రణ : సుధా ఆఫ్‌సెట్, రాజమహేంద్రవరం

కాపీలకు :

**డా॥ పల్లా త్రినాధరావు, అడ్వకేట్**

డో.నెం. 78-10-4/3, ఎస్‌బిఐ కాలనీ

శ్యామలానగర్, రాజమహేంద్రవరం - 533 103

ఫోన్ : 96182 96682

| విషయం | పేజీ నెం |
|---|---|
| ముందుమాట | I |
| 1. షెడ్యూల్డ్ ప్రాంత పాలన | 1 |
| భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ ప్రాంత నియమాలు | 3 |
| ఆంధ్రప్రదేశ్ ఏజన్సీ ప్రాంత న్యాయ విచారణ నియమాలు | 7 |
| 2. షెడ్యూల్డ్ ప్రాంత భూమి చట్టాలు - నిబంధనలు | 12 |
| ఏజెన్సీ ప్రాంతాల వడ్డీ మరియు భూమి బదలాయింపు చట్టం 1917 | 12 |
| ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంత భూమి బదలాయింపు నిబంధనలు 1/59 | 13 |
| భూమి బదలాయింపు నియమాలు 1969 | 14 |
| భూమి బదలాయింపు (సవరణ) నిబంధనలు 1/70 | 14 |
| భూమి బదలాయింపు (సవరణ) నిబంధనలు 1/71 | 15 |
| భూమి బదలాయింపు (సవరణ) నిబంధనలు 1/78 | 15 |
| భూమి సర్వే సెటిల్‌మెంట్ నిబంధనలు 2/1969 | 16 |
| భూమి సర్వే సెటిల్‌మెంట్ నిబంధనలు 2/1970 | 16 |
| ప్రగతిశీల కోర్టు తీర్పులు | 17 |
| భూ సంబంధ రెవెన్యూరిజిష్టర్ | 26 |
| 3. అటవీ చట్టాలు - ఆదివాసీల హక్కులు | 30 |
| అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006 | 43 |
| కొన్ని ప్రశ్నలు సమాధానాలు | 59 |
| కోర్టు ఉత్తర్వులు | 68 |
| 4. షెడ్యూల్డ్ ప్రాంత గ్రామ సభ అధికారాలు (పెసా చట్టం) | 70 |
| పెసా నియమాలు 2011 | 86 |
| రాష్ట్ర పెసా చట్టం 1998 | 104 |
| కేంద్ర ప్రభుత్వ పెసా చట్టం 1996 | 106 |
| గ్రామ పంచాయితీలకు అధికారాల బదిలీ - ఉత్తర్వులు | 111 |
| గ్రామ సభ తీర్మానాలు - మోడల్ నమోనాలు | 120 |

# ముందుమాట

ఆదివాసీల భూమి హక్కుల పరిరక్షణకు అనేక నిబంధనలు, చట్టాలు వున్నప్పటికీ రాష్ట్ర షెడ్యూల్డు ప్రాంత భూములలో సగానికి పైగా గిరిజనేతరులే అనుభవిస్తున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో అమలులో వున్న భూమి బదలాయింపు నిబంధనలు 1/59, తెలంగాణ ప్రాంతంలో 1963లో అమలులోకి వచ్చాయి. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజన, గిరిజనేతరుల మధ్య భూమి బదలాయింపులతో పాటు, గిరిజనేతరుల మధ్య కూడా భూమి బదలాయింపులు చెల్లవని 1/59, 1/70 స్పష్టం చేస్తున్నాయి. తమ సాగు వున్న భూమి తమదేనని గిరిజనేతరులు ఋజువు చేసుకోలేనంతవరకు ఆ భూమి గిరిజనుల నుండి "బదలాయింపుల" ద్వారా వచ్చినట్లుగానే చట్టపరంగా భావించాలి. పి. రామిరెడ్డి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనే కేసులో 1/70 రాజ్యాంగ బద్ధంగా లేదని గిరిజనేతరులు సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసారు. గతంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును ఖాయం చేస్తూ గిరిజనులు పోగొట్టుకొన్న భూములను తిరిగి రాబట్టుకునేందుకు 1/70 ఉపకరిస్తున్నదని, అది లేకపోతే గిరిజనుల ఉనికి ప్రశ్నార్ధకంగా మారిపోతుందని, 1/70 రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు 1988లో స్పష్టం చేసింది. అయినప్పటికీ గిరిజనేతర భూస్వాములు ప్రభుత్వాలను లొంగదీసుకొని 1/70 రద్దు చేయించేందుకు విఫలయత్నం చేస్తూనే వున్నారు.

1/70 గిరిజనుల భూమి పరిరక్షణతో పాటు గిరిజన ప్రాంతాలకు మైదాన ప్రాంతాల ప్రజల వలసలను నిరోధించేందుకు ఉద్దేశించబడినది. దానిని కేవలం గిరిజనుల భూమి బదలాయింపుల నిషేద చట్టంగా భావించకూడదు. అయితే చట్టంలో గల లోసుగుల ఆధారంగా గిరిజనేతరులు తమ సాగులో భూములు నిలబెట్టుకుంటున్నారు.

భూమి బదలాయింపు నిబంధనలు అమలు చేయడానికి 1/59, 1/70 నిబంధనలు 1917 నుండి ఆంధ్రప్రాంతంలో, 1356 ఫసలీ నుండి తెలంగాణా ప్రాంతంలో అమలులోనికి వచ్చేలా సవరణ తీసుకురావాలి. 1/70 చట్టం కింద, లేదా సర్వేసెటిల్‌మెంట్ నిబంధనల కింద దాఖలయ్యే పిటీషన్ల కాలపరిమితి చట్టం నుండి మినహాయించడానికి, ఇతర ఆటంకాలపై విచారణ కొనసాగించడానికి చట్టసవరణ అవసరం. గిరిజన భూమి బదలాయింపు నిబంధనలకు గిరిజనులకు అనుకూలంగా ఇచ్చిన కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా సాగుచేస్తున్న గిరిజనేతరులకు సెక్షన్ 6 (ఎ) ప్రకారం విధించే శిక్షను – నిబంధనల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులకు వర్తింపచేయాలి. కోర్టు విచారణలలో గిరిజనేతరులు ప్రవేశపెట్టే విరుద్ధ



రాతపూర్వక సాక్ష్యాన్ని అధిగమించేలా గిరిజనుల మౌఖిక సాక్ష్యానికి విలువ ఇస్తూ చట్టాలు తేవాలి. షెడ్యూల్డు ప్రాంతాలకు విస్తరింపచేస్తూ చేసిన కేంద్ర, రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టాలను అమలుచేసి, గిరిజన ప్రాంత భూమి అన్యాక్రాంత నిరోధానికి, అన్యాక్రాంతమైన గిరిజనుల భూమిని తిరిగి రాబట్టేందుకు విచారణలు సజావుగా సాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గ్రామ సభ అంటే గిరిజనులతో కూడిన గ్రామ సభగా నిర్వచించాలి. గిరిజన భూమి సమస్యలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గిజినులకు అనుకూలంగా ఇచ్చిన కింద స్థాయి కోర్టు తీర్పుల అమలును మధ్యంతర ఉత్తర్వుల ద్వారా నిలుపుచేసే అధికారం ఉన్నత న్యాయస్థానాలకు వుండకూడదు. కేసు విచారణ పూర్తి అయిన తర్వాతే కోర్టు తీర్పును ప్రకటించాలి. గిరిజన ప్రాంతాలలో భూమి గిరిజనులకే చెందాలి. 1970 – 76 సర్వే సెటిల్‌మెంట్ కాలంలో గిరిజనులకు చెందవలసిన వేలాది ఎకరాలను గిరిజనేతరుల పేర సర్వే చేయించుకొన్నారు. ఈ అవకతవకల దృష్ట్యా గిరిజనేతరులు పొందిన అక్రమ సెటిల్‌మెంట్ పట్టాల రద్దు కోరుతూ కేసులు దాఖలు చేయాలని ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంత జిల్లా కలెక్టర్లను 1990లో ఆదేశించింది. అందువల్ల గతంలో గిరిజనేతరులు అక్రమ పద్ధతిలో పొందిన రైత్వారీ సెటిల్‌మెంట్‌ను రద్దు పరచాలి. పట్టాభూములు స్వయంగా సాగుచేయని గిరిజనేతరుల పట్టాలు కూడా రద్దు పరిచేలా శాసనపరమైన చర్యలుచేపట్టాలి.

రాష్ట్రంలో గిరిజన భూమి సమస్యల అధ్యయనానికి కోనేరు భూమి కమిటీ రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు జెఎం. గిర్‌గ్లానీ, ఆంధ్రప్రాంత గిరిజన భూమి సమస్యపై మూర్తి 2005లో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. 1/70 అమలుకోసం అనేక సిఫార్సులు చేసింది. అవి అమలుకు నోచుకోవడం లేదు.

**1/70 నిబంధనల అమలు :**

భూమి బదలాయింపు నిబంధనలు 1/70 కింద, రైత్వారీ సర్వే సెటిల్‌మెంట్ నిబంధనల కింద గిరిజనులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గతంలో వచ్చిన కోర్టు తీర్పులపై అప్పీళ్ళు దాఖలు చేయాలి.

అందువల్ల గిరిజనుల భూమి హక్కు పరిరక్షణకోసం సమగ్ర దృక్పధంతో 1/70కి సవరణలు తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ పుస్తకంలో 1/70 అమలుకు ఉపకరించే అనేక తీర్పులు, ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వబడినవి. 1/70 అమలుకు ఉపయోగపడతాయని ఆశిస్తున్నాను. ఆదివాసీయుల భూమి హక్కుతో పాటు అటవీ భూమి హక్కు చట్టం కూడా చాలా ముఖ్యమైనది.

భారతదేశంలోని అటవీ ప్రాంతంలో అనాధిగా నివసిస్తున్న ఆదివాసీలు

మరియు ఇతర అటవీ నివాసుల విషయంలో జరిగిన చారిత్రక అన్యాయానికి పరిహారముగా 2006 సం॥రంలో ప్రభుత్వం అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం ఆదివాసీలకు అటవీ భూములపై రెండు రకాల వ్యక్తిగత మరియు ఉమ్మడి హక్కులను కల్పిస్తుంది.

తెలుగు రాష్ట్రాలలో మొత్తం తొమ్మిది జిల్లాల్లో షెడ్యూల్డ్ ప్రాంతం వుంది. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలు, తెలంగాణాలో ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాలు.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల్లోని ఇతర జిల్లాలతో పోలిస్తే అటవీ హక్కుల చట్టాన్ని అమలుపరచడంలో పశ్చిమ గోదావరి జిల్లా బాగా వెనుకబడి వుంది. ఈ జిల్లాలో తాము సాగుచేస్తున్న అటవీ భూములపై హక్కులను గుర్తించమని ఆదివాసీలు పెట్టుకొన్న మొత్తం అభ్యర్థనల్లో (క్లైమ్స్) అరవై ఏడు శాతం అర్జీలు తిరస్కరించబడ్డాయి. స్వీకరించిన ఆ 33 శాతం అర్జీలలో కూడా కేవలం 17 శాతం అర్జీదారులకు మాత్రమే అటవీ భూమి పంపిణీ చేశారు. అంతేకాకుండా, చట్టం ప్రకారం ఒక్కొక్క అర్జీదారునకు 10 ఎకరాల వరకూ భూమిని పంపిణీ చేసే అవకాశం వుండగా, ఒక్కొక్కరికి సగటున కేవలం 2.22 ఎకరాలు మాత్రమే పంపిణీ చేశారు.

ఇదే జిల్లాలో రెండవ విడతలో 5,925 ఎకరాల భూమికిగానూ, 1,435 మంది అర్జీదారులు దరఖాస్తు చేయగా, 2014 మే నెల నాటికి కేవలం ఒకే ఒక అర్జీని స్వీకరించడమైనది. అర్జీదారులకు పంపిణీ చేయబడిన అటవీ భూముల సగటు పరిమాణం రీత్యా చూసినప్పుడు దీని తరువాత స్థానం విశాఖపట్నం జిల్లా ఆక్రమిస్తుంది. (1.86 ఎకరాలు) రికార్డుల్లో నమోదైన సమాచారం ప్రకారం అర్జీల తిరస్కరణలో తూర్పు గోదావరి జిల్లాది రెండవ స్థానం (58 శాతం) ఉమ్మడి హక్కుల (కమ్యూనిటీ రైట్స్)కు సంబంధించి లభించిన సమాచారాన్ని బట్టి చూస్తే, కేవలం ఒకే ఒక్క అర్జీ, మహబూబ్ నగర్ జిల్లాలో అదీ 2 ఎకరాల విస్తీర్ణానికి నమోదుకాబడడం నిజంగా ఆశ్చర్యకరమైన విషయం. కాగా వరంగల్ జిల్లాలో వీటికి సంబంధించి అత్యధిక అర్జీలు (క్లైమ్స్) తిరస్కరించబడ్డాయి. ఇక్కడ మొత్తం 1,222 కమ్యూనిటీ క్లైమ్స్‌ను అధికారులు అందుకోగా, వీటిలో 1,088 క్లైమ్స్ (89%) తిరస్కరణకు గురయ్యాయి.

వీటికి సంబంధించిన గిరిజన సంక్షేమ శాఖ వద్ద సమాచారం కూడా విస్పష్టంగా లేదు. ఈ చట్టం కింద ఉమ్మడి వనరులపై అటవీవాసులకు లభించాల్సిన హక్కులు (కమ్యూనటీ రైట్స్), అటవీ శాఖ ప్రోద్బలంతో వన సంరక్షణ సమితుల



(వి.ఎస్.ఎస్)కు దక్కాయి. అంటే వీటికి దఖలు పర్చబడ్డాయి. గ్రామ అటవీ భూమిపై యాజమాన్య హక్కును వి.ఎస్.ఎస్‌ల చేతుల్లోనే వుంచడం ద్వారా, అటవీశాఖ షెడ్యూల్డ్ ప్రాంతాల పంచాయితీల విస్తరణ చట్టం (పెసా), 1996 కింద స్థానిక స్వపరిపాలనా విభాగంగా ఒక గ్రామ సభకు రాజ్యాంగబద్ధంగా కల్పించబడిన అధికారాన్ని కాలరాసి, తన పెత్తనాన్ని ఇకపై కూడా కొనసాగించాలని చూస్తుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 2010 నాటికి అటవీశాఖ దాదాపుగా 9.48 లక్షల ఎకాల అటవీ భూమిపై అటవీ హక్కుల గుర్తింపు చట్టం మరియు పెసా చట్టాల స్ఫూర్తికి, లక్ష్యాలకు భిన్నంగా గ్రామ సభ లేక గ్రామ ప్రజలకు (కమ్యూనిటీలకు) జారీ చేయాల్సిన హక్కు పత్రాలను సుమారుగా 1,669 వి.ఎస్.ఎస్‌ల పేర మంజూరు చేసింది. గ్రామ ఉమ్మడి అటవీ వనరులకు సంబంధించిన హక్కుల (కమ్యూనిటీ ఫారెస్ట్ రైట్స్)ను ఈ విధంగా వి.ఎస్.ఎస్‌లకు మంజూరు చేయడం చట్ట విరుద్ధమని, తక్షణమే వీటిని రద్దు చేయమని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి (ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్)ని కోరింది. అయితే వి.ఎస్.ఎస్‌లకు కల్పించబడిన ఈ హక్కులను రద్దుచేసి, చట్ట ప్రకారం వాటిని గిరిజన సముదాయాలకు అప్పగించేందుకు అటు తెలంగాణా ప్రభుత్వంగానీ, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గానీ ఈనాటి వరకూ ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. అటవీ హక్కుల చట్ట నియమాలు మరియు తరచుగా వచ్చే సందేహాలకు సమాధానాలు కూడా ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది.

ఆదివాసుల స్వయం పాలన, సాధికారత సాధించేందుకు రూపొందించిన రాష్ట్రషెడ్యూల్డు ప్రాంత పంచాయతీల విస్తరణ చట్టం(పెసా) కూడా అమలుకు నోచుకోవడం లేదు. పెసా చట్టం రాజ్యాంగంలో అంతర్భాగం. పంచాయతీ సంస్థల అధికారాల కల్పనకు ఉద్దేశించిన 73వరాజ్యాంగ సవరణ అమలులో షెడ్యూల్డు ప్రాంతాలకు మినహాయింపు ఇచ్చారు. షెడ్యూల్డు ప్రాంత పాలనకు సంబంధించిన ప్రత్యేక రాజ్యాంగ నియమాలు అమలులో ఉన్నందున ప్రత్యేక పంచాయతీరాజ్ వ్యవస్థ అవసరమయింది. సవరణ నియయాలను అధికరణ 243(ఎమ్) షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తించకుండా చేస్తోంది. ఆదివాసీ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ సంస్థల మౌలిక స్వరూపం, వాటి అధికారాలు సూచించవలసిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ దిలీప్‌సింగ్ భూరియా అధ్యక్షతన కమిటీని నియమించింది. షెడ్యూల్డు ప్రాంతాల్లో గ్రామసభలకు విస్తృత అధికారాలు సిఫార్సు చేస్తూ భూరియా కమిటీ 1995లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. సహజ వనరుల నిర్వహణ, నియంత్రణాధికారం, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూమి సేకరణ విషయంలో గ్రామసభ అనుమతి ఉండాలని సిఫార్సు చేసింది. జిల్లా

అటానమస్ కౌన్సిళ్ళ నియంత్రణలో పోలీసు, ఎక్సైజ్, రెవిన్యూ వంటి ప్రభుత్వ శాఖలు పనిచేయాలని కోరింది. ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామాల పునర్వ్యవస్థీకరణ-వారి సంప్రదాయక, ఆచార, సాంస్కృతిక, జనాభా ప్రాతిపదికన జరగాలని కమిటీ సిఫార్సు చేసింది. వనరుల ఆధారిత పరిశ్రమలలో గ్రామ ప్రజల భాగస్వామ్యం గుర్తించాలని కమిటీ నివేదికలో పేర్కొంది. అయితే ఆదివాసుల స్వయంపాలనకు భూరియా కమిటీ చేసిన సిఫార్సులను ప్రభుత్వాలు అమలు చేయలేదు. భూరియా కమిటీ సిఫార్సులు యధావిధిగా అమలుచేయకుండా కేంద్ర ప్రభుత్వం 1996లో పంచాయతీల విస్తరణ చట్టం(పెసా) దేశ షెడ్యూల్డు ప్రాంతాలలో అమలులోకి తెచ్చింది. ఈ చట్టం మౌలిక నిర్మాణాన్ని, అధిగమించకుండా షెడ్యూల్డు ప్రాంతాలకు అనువైన రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాలు రూపొందించుకునే అధికారం ఆయా రాష్ట్రా ప్రభుత్వాలకు ఇచ్చింది. కేంద్రచట్టాన్ని ఆధారంచేసుకొని రాష్ట్రప్రభుత్వం 1998లో షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తింపజేస్తూ పంచాయతీరాజ్ (సవరణ) చట్టం చేసింది.

అయితే రాష్ట్ర పెసా చట్టం అమలు కోసం 2011 వరకూ ఎటువంటి నియమాలు రూపొందించకుండా ప్రభుత్వం కాలయాపన చేసింది. నియమాలు రూపొందిన అనంతరంకూడా పెసా చట్టం కింద పేర్కొనబడిన గ్రామసభ, గ్రామ పంచాయతీ, మరియు మండల ప్రజాపరిషత్ అధికారాలు అమలు కావడంలేదు.

ముఖ్యంగా పస్తుత షెడ్యూల్డు ప్రాంత పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రణాళికల అమలుకు గ్రామసభల అనుమతి అవసరం. గ్రామసభ పరిధిలో సామాజిక, ఆర్థిక చేయూతనిచ్చే వివిధ అభివృద్ధి పథకాలు, పేదరిక నిర్మూలన, ఉపాధిహామీ పథకాల పనులు, లబ్ధిదారులను గుర్తించడం, ఎంపిక చేయడం వంటి అధికారాలు గ్రామసభలకు ఇవ్వబడ్డాయి. అలాగే చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కు , చట్ట విరుద్ధంగా అన్యాక్రాంతం అయిన గిరిజనుల భూమిని, తిరిగి అప్పగించే అధికారం, మద్యపాన నిషేధం, అమ్మకాలపై నిర్ణయాధికారం, వివాదాలు పరిష్కరించుకునే అధికారం, చిన్నతరహా నీటి వనరుల నిర్వహణ విషయాలపై గ్రామసభలు చర్చించి తగువిధంగా నిర్ణయాలు తీసుకొని, అమలు చేసుకొనేఅధికారం గ్రామసభలకు ఉంది. లఘు ఖనిజాల తవ్వకాలకు లైసెన్సులు, రాయితీలు మంజూరు చేసే అధికారం, చిన్నతరహా నీటి వనరుల నిర్వహణ, గ్రామసంతల నిర్వహణ, గిరిజన సబ్ ప్లాన్ అమలు వంటి తదితర విషయాలలో గ్రామ పంచాయతీలకు పెసా చట్టం అధికారాలు కల్పించింది. అభివృద్ధి ప్రాజెక్టులకింద చేపట్టే భూమి సేకరణ విషయంలో నిర్వాసితులు పునరావాసం, నష్టపరిహారం వంటి విషయాలలో, విద్యా సంస్థలు, వసతులు, వైద్య ఆరోగ్య సదుపాయాల పర్యవేక్షణ, గిరిజన సబ్ ప్లాన్ అమలు వంటి విషయాలపై మండల ప్రజా పరిషత్‌కు అధికారాలు ఇవ్వబడ్డవి.



అయినప్పటికీ సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో గ్రామసభ, పంచాయితీరాజ్ సంస్థల ప్రమేయం లేకుండానే ప్రభుత్వ పథకాలు, ప్రపంచబ్యాంకు, ఇతర అంతర్జాతీయ సంస్థల అభివృద్ధి పథకాలు ప్రభుత్వాధికారులే అమలు చేస్తున్నారు. ఆయా ప్రభుత్వ శాఖల పథకాల అమలుకు అనుగుణంగా ఆయా శాఖల అధికారుల ప్రోత్సాహం, ప్రేరణతో కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నారు. గ్రామ గిరిజన అభివృద్ధి సంస్థల (వి.టి.డి.ఎ)లు, వన సంరక్షణ సమితులు, నీటి వినియోగ సంఘాలు, తల్లుల కమిటీలు, విద్యా కమిటీలు, వాటర్ షెడ్ కమిటీలు, శ్రమ శక్తి సంఘాలు, తదితర కమిటీలు ఏర్పాటుచేసి పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న గ్రామసభలకు సమాంతరంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఇటువంటి సంస్థలు గ్రామసభ మరియు పంచాయతీరాజ్ సంస్థల ఉనికిని దెబ్బతీస్తున్నవి. ఇటువంటి ప్రభుత్వ చర్యలు రాజ్యాంగ విరుద్ధం. అభివృద్ధి పథకాల అమలు కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘాలు లేదా కమిటీల నిర్వహణ గ్రామసభ, పంచాయతీల అధీనంలో పనిచేస్తూ, పారదర్శకత, జవాబుదారీతనంగా ఉండే విధంగా ఉండాలి. గ్రామసభ, గ్రామపంచాయతీల సమన్వయంతో ప్రభుత్వ కమిటీలు బాధ్యతలను నిర్వర్తించవచ్చు.

చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై గ్రామసభలకు యాజమాన్య హక్కు ఉన్నప్పటికీ గిరిజన సహకార సంస్థ రాష్ట్ర ఏజెన్సీలో గుత్తాధిపత్యం యధావిధిగా చెలాయిస్తున్నది. పంచాయతీరాజ్ చట్టం ఉందనే భావనే ప్రభుత్వ శాఖలలో కొరవడింది.

జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్, డిఆర్‌డిఎ, ఐ.టి.డి.ఎ, గిరిజన సబ్ ప్లాన్, శాసనసభ్యుల, పార్లమెంటు సభ్యుల నిధులు వాటికి సంబంధించిన పథకాలు గ్రామసభ, ఇతర పంచాయతీరాజ్ సంస్థల అనుమతితో అమలు చేయవలసిన అవసరం ఉంటుంది.

షెడ్యూల్డు ప్రాంతాలలో పెసా చట్టం అమలు విషయంలో ఆదివాసీలు అవగాహన చేసుకొని ఉద్యమించాల్సిన పరిస్థితి నేడు నెలకొని ఉంది. ఆదివాసీల స్వయం పాలనకు ఉపకరించే కేంద్ర, రాష్ట్ర పెసా చట్టాలు మరియు నియమాలు వినియోగించుకొని ఆదివాసీలు స్వయం పాలన సాగించుకొనే దిశలో కదలాలి. ముఖ్యంగా గ్రామస్థాయిలో గ్రామసభను నిర్వహించుకొనే విధానంపై, గ్రామసభ మరియు పంచాయతీరాజ్ సంస్థల అధికారాలు ఈ ప్రచురణలో ఇవ్వబడినవి. ఆదివాసీలకు పెసా చట్టం అమలు విషయంలో ఈ ప్రచురణ సమాచారం మరింత అవగాహనకు ఉపకరిస్తుందని ఆశిస్తున్నాను.

**పల్లా త్రినాధరావు**

# 1. షెడ్యుల్డు ప్రాంత పాలన

## బ్రిటీష్ కాలంలో గిరిజనుల పరిస్థితి :

బ్రిటీష్ కాలంలో దేశ ప్రజలకు స్వయం పరిపాలనాధికారం లేదు. చట్టాలన్నీ బ్రిటీష్ వారి ప్రయోజనాల రీత్యా, రూపొందించాల్సినప్పటికీ ఆనాటికే గిరిజనులు దుర్భరమైన దారిద్ర్య పరిస్థితుల్లో నివశిస్తూ ఉన్నారు. ఆనాటి జాతీయ జీవన విధానానికి, సామాజిక పరిస్థితులకు భిన్నంగా, ఒక ప్రత్యేకమైన సామాజిక, సాంస్కృతిక నేపథ్యంలో, అడవితల్లిని నమ్ముకొని జీవిస్తూ ఉండేవారు. బ్రిటీష్ వలస పాలన కాలంలోనే అందరికీ వర్తించే చట్టాలను, న్యాయపాలనను గిరిజన ప్రాంతాలకు యధాతథంగా వర్తింపజేయడం వలన, మైదాన ప్రాంతాల ప్రజలకు గిరిజనులపై ఆధిపత్యం చేసేందుకు అవకాశం ఏర్పడింది. గిరిజనేతరుల చేతిల్లో వారు తీవ్ర దోపిడీకి గురయ్యారు. దాని కారణంగా బ్రిటీష్ కాలంలోనే, గిరిజనేతరుల అణచివేతకు, దోపిడీకి వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేశారు. దీంతో బ్రిటీష్ పాలకులకు ఈ వాస్తవాన్ని గుర్తించకతప్పలేదు. ఈ కారణంగానే గిరిజనుల రక్షణ పేరిట కొన్ని చట్టాలను,రాజ్యాంగ సంస్కరణలను ప్రకటించారు.

షెడ్యుల్డు ప్రాంతాలుగా పిలువబడే పూర్వపు గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు శతాబ్దాల క్రితమే నివాసాలు ఏర్పర్చుకున్నారు. గిరిజనులు అమాయకత్వాన్ని నిరక్షరాస్యత ఆసరాగా చేసుకొని గిరిజనేతరులు ఆయా ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పర్చుకొని భుమిని, ఆస్తులను కూడగట్టుకున్నారు. ఆనాటికే బ్రిటీష్ పాలకుల విధి విధానాలకు, చట్టాలకు వ్యతిరేకమైన పరిస్థితి ఉండేది. అటువంటి ప్రాంతాలను వారు సాధారణ చట్టాలు అమలుకాని ప్రాంతాలుగా పిలిచి ఆయా ప్రాంతాలల్లో తమకనుకూలమైన చట్టాలను అమలు చేసి, గిరిజనుల, గిరిజన ప్రాంత వనరులపై పట్టు సాధించేందుకు, మరియు పెత్తనం చెలాయించడానికి గిరిజనేతరుల్ని తమ ఏజెంట్లుగా నియమించుకున్నారు. వారికి అక్కడ కొన్ని సౌకర్యాలను కల్పించి స్థిర నివాసం ఏర్పాటుచేసుకొనేటట్లు చేయగలిగారు. దాంతో తమ ప్రయోజనాలు నెరవేరతాయని భావించారు. వారి పిలుపునందుకొని శతాబ్దాల క్రితమే కొందరు గిరిజనేతరులు గిరిజన ప్రాంతాలకు చేరుకుని, స్థిరనివాసం ఏర్పర్చుకున్నారు. దాంతో



అమాయక గిరిజనులను దోపిడీ చేయడం మొదలైంది. గిరిజనుల అవసరాలకు ఆదుకుంటునట్లుగా భ్రమింపజేసి డబ్బు అప్పిస్తూ 25 నుండి 100% వడ్డీ లెక్కలు చూపారు. అప్పులు తీర్చలేని పరిస్థితులలో గిరిజనుల భూమిని స్వాధీనం చేసుకుంటూ, ఆస్తులనుపెంచుకుంటూ, పెత్తనం చెలాయించడం ప్రారంభించారు. కాలక్రమంలో అధికార, అనధికారయంత్రాంగపు మద్దతుతో, చట్టాలలో గల లొసుగులతో గిరిజనేతరులు బలపడ్డారు.

గిరిజనుల పోరాటాలకు తలొగ్గిన ప్రభుత్వం గిరిజనులకు అనివార్యంగా వారికంటూ కొన్ని ప్రత్యేక చట్టాలను, నిబంధనలను రూపొందించింది.

# భారత రాజ్యాంగం - షెడ్యూల్డు ప్రాంత నియమాలు

**పరిచయం :**

గత వంద సంవత్సరాలకు పైబడి దేశంలో అమలయ్యే చట్టాలేవి కాకుండా ప్రత్యేకమైన చట్టాలు షెడ్యూల్డు ప్రాంతాల్లో అమలవుతూ ఉన్నాయి. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత లేదా అంతకు మునుపు బ్రిటీష్ కాలంలో కూడా ఇదే పద్ధతి కొనసాగుతూ వస్తుంది. గిరిజనుల సామాజిక పద్ధతులు, ఆచార వ్యవహారాలు జీవన విధానం మిగతా మైదానప్రాంతవాసులకు భిన్నంగా ఉండడం, గిరిజనుల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యత,ఆసరాగా చేసుకొని మైదాన వాసులు గిరిజనులను తీవ్ర దోపిడీకి గురిచేస్తూ ఉండడంతో వారి రక్షణకొరకు ప్రత్యేక చట్టాలు నిబంధనలు రూపొందించబడ్డాయిని చెప్పబడుతోంది.

**ఆలోచించండి ! - అడగండి !**
**బ్రిటీష్ హయాంలోని రాజ్యాంగానికి ప్రస్తుత భారతీయ రాజ్యాంగానికి, గిరిజనుల ప్రయోజనాలకు సంబంధించిన చట్టాలలో ఏమైనా మార్పులున్నాయా? ఉంటే ఏమిటి? ఏరకమైనవి? ఎందుకు?**

భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో, బ్రిటీష్ వారు గతంలో ఏజెన్సీ ప్రాంతాలుగా పిలిచిన ప్రాంతాలను రాజ్యాంగ 5వ షెడ్యూలు లోని 244వ అధికరణ కింద తీసుకువచ్చి వాటిని షెడ్యూల్డు ప్రాంతాలుగా పిలుస్తున్నారు.

భారత రాజ్యాంగం షెడ్యూల్డు జాతుల జీవన విధానాన్ని, పరిరక్షణను, అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించడానికి కొన్ని రక్షణ ఏర్పాట్లు చేసింది. వాటన్నింటిని రాజ్యాంగంలోని కొన్ని అధికరణలు ప్రస్తావిస్తున్నాయి.

**తెలుసుకోండి !**
**రాజ్యాంగ అధికరణలు, సవరణలు, నిబంధనలు, చట్టాలు, ఆదేశిక సూత్రాలు, కార్యనిర్వాహక వర్గం, శాసన సభ, న్యాయ శాఖ వంటి పదాలను గూర్చి మీకేం తెలుసు.**



## కొన్ని ప్రత్యేక రాజ్యాంగ నిబంధనలు :

**15వ అధికరణ :**

విద్యాపరంగా, ఆర్ధికంగా వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల పురోభివృద్ధికి, మిగిలిన రాజ్యాంగ అధికరణలతో ప్రమేయం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు చేయవచ్చు.

**16వ అధికరణ :**

ప్రభుత్వ సర్వీసులలో వెనుకబడిన తరగతుల వారికి తగినంత ప్రాతినిధ్యం లభించడంలేదని ప్రభుత్వం భావించినపుడు వారి నియామకాల లేదా ఉద్యోగాల కేటాయింపులకు కావల్సిన ప్రత్యేక నిబంధనలు చేయడానికి ఆటంకంలేదని ఈ అధికరణ స్పష్టం చేస్తోంది.

**46వ అధికరణ :**

బడుగు వర్గాల ప్రజలు ముఖ్యంగా హరిజన, గిరిజన తెగలకు చెందిన ప్రజల ఆర్ధికాభివృద్ధికి, విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించి, సామాజిక అన్యాయం, అన్ని రకాలు దోపిడీల నుండి ప్రభుత్వం రక్షణ కల్పించాలని భారత రాజ్యాంగం ఈ అధికరణం ద్వారా తెలియజేస్తోంది.

**244వ అధికరణ :**

5వ షెడ్యూలులో పొందుపరచబడిన నిబంధనలన్నీ రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతాల పరిపాలన, నియంత్రణకు సంబంధించినవి. ప్రతీ ఏడాది లేదా రాష్ట్రపతి కోరినపుడు షెడ్యూల్డు ప్రాంత పరిపాలన గురించి గవర్నర్ నివేదిక పంపవలసి ఉంటుంది. రాష్ట్రంలో గిరిజన సంక్షేమం కొరకు, వారి పురోభివృద్ధికి సంబంధించి సలహాలు ఇచ్చేందుకు రాష్ట్ర గిరిజన శాసనసభ్యులతో కూడిన గిరిజన సలహా మండలిని ఏర్పర్చాలి. షెడ్యూల్డు ప్రాంతాల్లో గిరిజన భూముల బదలాయింపును నిషేధించడానికి లేదా నిరోధించడానికి, వడ్డీ వ్యాపారానికి సంబంధించిన నియమాలను, నిబంధనలను గవర్నరు ప్రవేశ పెట్టవచ్చు. షెడ్యూల్డు ప్రాంతంలో మంచి పాలన మరియు శాంతి ఒనగూర్చేందుకు తగిన నిబంధనలను చేసే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. అలాగే షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తింపజేయడానికి

పార్లమెంట్ లేదా శాసన సభలు చేసిన చట్టాలను గవర్నరు సవరించవచ్చు లేదా రద్దు చేయవచ్చు. ఇటువంటి చర్యలకు పూనుకొన్నప్పుడు 'గిరిజన సలహా మండలి' సలహాను పొందాలి. గవర్నరు రూపొందించిన నిబంధనలు రాష్ట్రపతి అనుమతి పొందిన తరువాత షెడ్యూల్డు ప్రాంత చట్టాలుగా అమల్లోనికి వస్తాయి. రాష్ట్రంలో ఏ ప్రాంతాన్నైనా షెడ్యూల్డు ప్రాంతంగా ప్రకటించే అధికారం 244వ అధికరణ క్రింద రాష్ట్రపతికి ఉటుంది.

### 275 అధికరణ :

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో సమానంగా షెడ్యూల్డు ప్రాంతాలలో ఆదిమవాసి తెగల సంక్షేమం మరియు అభివృద్ధికి రాష్ట్ర నికరాదాయాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వ అనుమతితో రాష్ట్రం వివిధ అభివృద్ధి పథకాలను భారత సంచిత నిధి నుండి ఖర్చుపెట్టవచ్చు.

### 330, 322, 334 అధికరణలు :

పార్లమెంటు మరియు శాసనసభానియోజక వర్గ స్థానాలను ప్రత్యేకంగా షెడ్యూల్డు తెగల వారికి కేటాయింపు చేయవచ్చు.

### 335 అధికరణ :

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల ఉద్యోగాలలో షెడ్యూల్డు తెగల వారికి ప్రత్యేక కేటాయింపులు చేయవచ్చు.

### 338వ అధికరణ :

ఒక ప్రత్యేక అధికారిని నియమించి గిరిజనుల కొరకు రూపొందించిన వివిధ రక్షణ నియమాల అమలు తీరును పరిశీలించి నివేదికను సమర్పించవలసినదిగా రాష్ట్రపతి కోరవచ్చు.



## షెడ్యూల్డు కులాల, తెగల జాతీయ కమీషన్ :

రాజ్యాంగ సవరణ ద్వారా జాతీయ కమీషన్ 7-6-1990నుంచి అమలులోనికి వచ్చింది. రాజ్యాంగ అధికరణ 335 కింద పేర్కొనబడే ప్రత్యేక అధికారి బాధ్యతలు జాతీయ కమీషన్‌కు అప్పగించడమైనది.

## జాతీయ కమీషన్ అధికారాలు :

1. షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల హక్కుల రక్షణ విషయంలో గల ఫిర్యాదులపై విచారణ చేసే అధికారం
2. షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక అమలులో తగిన సలహాలు ఇచ్చే అధికారం.
3. షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల సంక్షేమం, అభివృద్ధి కొరకు చేపట్టిన కార్యక్రమాలు సమీక్ష, మూల్యాంఖనం చేసే అధికారం.
4. షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల రక్షణ కోసం తగు చర్యలు సిఫార్సు చేసే అధికారం
5. పార్లమెంటు అప్పగించిన ఇతర బాధ&యతలు చేపట్టడం
6. రాజ్యాంగ అధికారులకు సంబంధిత నివేదికలు అందజేయడం
7. షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల విషయంలో మౌలిక విధానాల నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకొనేటప్పుడు జాతీయ కమీషన్‌కు సంప్రదించాలి.
8. కులాల, తెగల, జాతీయ నిర్ధారణలో జాతీయ కమీషన్‌కు అధికారం ఉంటుంది.

### 339వ అధికరణ :

గిరిజన సంక్షేమం మరియు రాష్ట్ర షెడ్యూల్డు ప్రాంతాల పరిపాలనా తీరుపై నివేదించడానికి రాష్ట్రపతి ఒక సంఘాన్ని నియమించవచ్చు.

### 342వ అధికరణ :

ఏ జాతినైనా షెడ్యూల్డు తెగలు, మరియు వాటి గ్రూపులుగా రాజ్యాంగ ప్రయోజనాల నిమిత్తం ప్రకటించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.

పైన పేర్కొన్న రాజ్యాంగ అధికరణలు, నిబంధనలననుసరించి గిరిజనులకు ఈ క్రింది ప్రయోజనాలు చేకూరుతాయి.

1. రాజకీయ రంగంలో పార్లమెంటులో, రాష్ట్ర శాసనసభలో, జిల్లాపరిషత్‌లలో, పంచాయితీ సమితులలో రిజర్వేషన్‌ల ద్వారా ఎన్నిక కాబడడానికి అవకాశం ఇవ్వబడింది.
2. షెడ్యూల్డు ప్రాంతంలోని గ్రామ పంచాయితీ సర్పంచ్, మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవులన్నింటినీ గిరిజనులే చేపట్టాలి. ఇతరులకు అవకాశం లేదు.
3. విద్యారంగంలో ఉపకార వేతనాలు, భోజన, నివాస వసతిగృహం, రెసిడెన్షియల్ వసతులు, ఆశ్రమ పాఠశాలలు, ఫీజు చెల్లింపులు నుండి మినహాయింపుల వంటి సౌకర్యాలు ఏర్పర్చబడ్డాయి.
4. ఉపాధి రంగంలో విద్యార్హతల సడలింపు, వయోపరిమితి సడలింపుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ల ద్వారా గిరిజనులు ఉపాధి పొందే ఏర్పాట్లు చేయబడ్డాయి.
5. వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి, మైదానవాసుల దోపిడీ నుండి గిరిజనులను కాపాడడానికి, వారి సంరక్షణకు, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గవర్నర్ అనేక రక్షణ నిబంధనలను రూపొందించారు.
6. ఆదివాసుల భూమి పరిరక్షణ కోసం భూమి బదలాయింపు నిబంధనలు 1/70 వంటివి రూపొందించబడ్డాయి.

## ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంత న్యాయ నియమాలు:

గంజాం, విశాఖపట్నం, గోదావరిజిలాల్లో ఏజన్సీ ప్రాంతాలను పునర్వ్యవస్థీకరణ చేసి 13-8-1924 నుండి ఏజన్సీ నియమాలను అమలు చేస్తువచ్చారు. ఈ తేదీకి ముందున్న నియమాల స్థానంలో వీటిని ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఏజంట్లయిన జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకంగా ఉండేందుకు, ఏజన్సీ ప్రాంత పరిపాలనకు, అధికారుల నియంత్రణకు ఇవి ప్రధానంగా ఉద్దేశించబడ్డాయి. ఆనాటి మద్రాసు రాష్ట్ర ఆధీనంలోని గంజాం, విశాఖపట్నం, గోదావరి జిల్లాలకు వర్తింపచేసినప్పటికీ తర్వాత ఏజన్సీ నియమాలను 1963లో నిబంధనల సవరణ పేరిట శ్రీకాకుళం, ఆదిలాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలకు కూడా విస్తరింపజేసారు. ఈ నియమావళి ప్రకారం ఆయా జిలాల్లోని ఏజన్సీ ప్రాంతాలవరకు జిల్లా కలెక్టర్లు, జిల్లా మేజిస్ట్రేట్‌లుగా, జిల్లా జడ్జీలుగా, రాష్ట్ర ప్రభుత్వ ఏజంట్లుగా వ్యవహరిస్తారు.



## ఏజన్సీ నియమావళి - ముఖ్య అంశాలు

1. ఏజన్సీ ప్రాంతాలలో సివిల్ న్యాయం అమలవ్వడానికి న్యాయపరిపాలనా యంత్రాంగం ఏర్పాటయింది.
2. కోర్టు ఫీజులు, దావా విలువ విషయంలో మినహాయింపులు ఉన్నాయి.
3. నష్టపరిహారం, పశువులను కోల్పోవడం, నింద లేక అపవాదు మోపడం, నిందాపూర్వక భాషను వాడడం, దౌర్జన్యం వంటి కేసులలో వాదిగాని, అప్పీలుదారుడు గాని కోర్టు ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్నాడని న్యాయస్థానం నమ్మితే వారికి కోర్టు ఫీజునుండి మినహాయింపు లభిస్తుంది.
4. ఏజన్సీ ప్రాంత స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలలో మైదానప్రాంత కోర్టులు జారీ చేసిన డిక్రీని జిల్లాకలెక్టరు అనుమతితోనే అమలు చేయాలి.
5. ఈ ప్రాంతాలకు నిర్దేశించిన ఏజన్సీనియమాలు మరియు పరిమితంగా సివిల్ ప్రొసిజర్ కోడ్ నియమాలు మినహా ఏ ఇతర నియమాలు ఈ ప్రాంతాలకు వర్తించవు.
6. కోర్టుల, సంస్థల పరిధి, దావాల విచారణ, నిర్ధారణ, దావాల బదిలీ, డిక్రీలు, ఆదేశాలు అమలుచేసే ప్రక్రియ, క్లైముల పరిశీలన - పరిష్కారం, అమలు చేసేటప్పుడు ఎదురయ్యే అభ్యంతరాలు, మధ్యవర్తిత్వానికి చేసే అప్పీళ్ళు, ప్రభుత్వాన్ని తీర్పులపై పున: పరిశీలనకుకోరడం, హైకోర్టుకు నివేదించడం వంటి అంశాలన్నింటినీఈ నియమావళి స్పష్టంగా పేర్కొంది.
7. ఈ నియమావళి ప్రకారం హై కోర్టుకు విస్తృత అధికారం ఇవ్వబడింది. అప్పీలు చేసుకోనేందుకు పునః పరిశీలనకు, పర్యవేక్షణకు అధికారం ఇవ్వబడింది.
8. ఏజన్సీ కోర్టులో ప్లీడరుగా ప్రాక్టిస్ చేసుకొనేందుకు సనద్ ద్వారా అనుమతి ఇచ్చే అధికారం జిల్లాకలెక్టరుకు ఇవ్వబడింది.
9. ఏజన్సీ నియమాలలో లేని అంశాల విషయంలో ఏజెంటు(కలెక్టరు) ప్రభుత్వానికి, అవసరం అనుకుంటే ప్రభుత్వం హైకోర్టుకు విన్నవించుకోవచ్చు.

## ఏజన్సీలో న్యాయపరిపాలనా విభాగం- నిర్మాణం :

ఏజన్సీకి ప్రత్యేక న్యాయ విభాగం లేదు. రెవిన్యూ శాఖాధికారుల పరిధిలోనే న్యాయ విభాగము ఉంది. సివిల్ తగాదాల విషయంలో మూడంచెలుగా, మరియు

క్రిమినల్ కేసుల రెవిన్యూ అధికారులచే కోర్టులు నిర్వహించబడతాయి. సివిల్ / క్రిమినల్ కోర్టులు నిర్వహించు రెవిన్యూ అధికారుల హోదాలు, వారి పరిధిలో గల కోర్టుల వివరములు ఈ క్రింది విధంగా ఉంటాయి. సివిల్ కేసుల విచారణా పద్ధతిని 1924 నాటి ఆంధ్రప్రదేశ్ ఏజన్సీ నియమాలలో పొందుపర్చబడ్డాయి. అలాగే ఎల్.టి.ఆర్. కేసులు విచారణ చేసే అధికారం మరియు సెటిల్‌మెంట్ పట్టాల కొరకు లేదా రద్దు కొరకు దాఖలైన కేసులు విచారణ చేసే అధికారం కూడా రెవెన్యూ, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికార్లకు వుంటాయి.

**ఈ క్రింది పదాలకు అర్థాలను వివరంగా తెలుసుకోండి**

- సివిల్ తగాదాలు
- జిల్లా కోర్టులు
- క్రిమినల్ తగాదాలు
- హైకోర్టు
- అప్పీళ్ళు
- సుప్రీమ్ కోర్టు
- రిసీవర్
- ప్లీడరు
- మేజిస్ట్రేటు
- వాది
- జడ్జి
- ప్రతి వాది
- సెషన్స్ జడ్జి
- తీర్పు
- దావాలు
- నియమాలు
- కోర్టు పరిధి
- నిబంధనలు
- నోటీసు
- చట్టాలు



**ఏజెన్సీ కోర్టులు ఈ క్రింద పేర్కొనబడిన నిర్మాణాన్ని కలిగి ఉంటాయి.**

1

**సివిల్ కేసులు**

ఏజెంట్ టు ది గవర్నమెంట్
(జిల్లా కలెక్టరు)
↑
ఏజెన్సీ డివిజనల్ ఆఫీసర్
(సబ్ కలెక్టర్)
↑
ఏజన్సీ మున్సిఫ్
(మండల రెవిన్యూ అధికారి)

2

**రైత్వారి సెటిల్‌మెంట్ కేసులు**

సెటిల్‌మెంట్ డైరెక్టర్
(ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి
↑
సెటిల్‌మెంట్ అధికారి
సబ్ కలెక్టర్ / ఆర్.డి.ఓ

3

**(గిరిజన, గిరిజనేతరుల మధ్య నెలకొన్న భూమి వివాదాలు పరిష్కరించేందుకు నెలకొల్పిన ప్రత్యేక కోర్టు)**

ఎల్.టి.ఆర్.పి. కేసులు
జిల్లాకలెక్టర్ / ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి
↑
(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)
(గిరిజన సంక్షేమం)

## ఏజెంట్ టు ది గవర్నమెంట్ (జిల్లా కలెక్టరు) :

సివిల్ కేసుల, ఎల్.టి.ఆర్.పి.కేసుల అప్పీళ్ళు విచారణ సమయంలో జిల్లా కలెక్టరు "ఏజెంట్ టు ది గవర్నమెంట్" గా వ్యవహరిస్తారు.

ఐదు వేల రూపాయల విలువకుపైబడిన సివిల్ దావాలపై ఈ కోర్టులో విచారణ జరుగును. సివిల్ తగాదాలలో ఏజన్సీ డివిజనల్ అధికారి వారి కోర్టులో ఇవ్వబడిన తీర్పులు, ఎల్.టి.ఆర్.పి.కేసుల్లో స్పెషల్ డిప్యూటీకలెక్టరు (గిరిజన

సంక్షేమము) వారి కోర్టుల్లో ఇవ్వబడిన తీర్పులపై అప్పీళ్ళు విచారణ చేయు అధికారము కలెక్టరు/ ఏజెంటు కోర్టుకు కలదు.

ఈ కోర్టు పరిధిలో గల దిగువ కోర్టుల్లోని పెండింగులో ఉన్న కేసులను ఒక కోర్టు నుండి మరొక కోర్టుకుబదలాయించే అధికారము కలెక్టరుకు ఉంటుంది. ఆస్తులు పరిరక్షణ విషయంలో తాత్కాలిక ఉత్తర్వులు జారీచేస్తూ రిసీవర్‌ను నియమించి ఆస్తులను స్వాధీనము చేసుకొను అధికారము, అమ్మించు అధికారము కూడా కలదు.

ఈ కోర్టు నుండి వెలువడిన తీర్పులపై మూడు నెలల్లోగా హైకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చును.జిల్లా కలెక్టరు జిల్లా మేజిస్ట్రేట్‌గా వ్యవహరింపబడుదురు. మేజిస్ట్రేట్ హోదాలో శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన ప్రత్యేక అధికారములు కలెక్టర్ కలిగియున్నారు.మెజిస్ట్రేట్ అధికారాలు, ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారికి కూడా ఇవ్వబడ్డాయి.

## ఏజెన్సీ డివిజనల్ ఆఫీసర్

### సివిల్ కేసులు:

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు / సబ్ కలెక్టరును ఏజన్సీ డివిజనల్ ఆఫీసరుగా పేర్కొంటారు.ఈ కోర్టు పరిధిలో రూ. 500/- లు నుండి రూ. 5,000 /-లు విలువలోపుగల సివిల్ దావాలు పరిష్కరింపబడును. ఏజన్సీ డివిజనల్ ఆఫీసర్‌కు, ఈ కోర్టు పరిధిలోని దిగువ కోర్టుల కేసులను ఒక కోర్టునుండి మరో కోర్టుకు బదిలిచేసే అధికారము ఉంది. తాత్కాలిక ఉత్తర్వులు ద్వారా రిసీవర్‌ను నియమించి, ఆస్తుల పరిరక్షణ విషయంలో ఆస్తులను స్వాధీనపరుచుకొనమని లేదా అమ్మివేయమని ఉత్తర్వులు జారీచేయు అధికారములు ఉంటాయి. ఆస్తుల పరిరక్షణ విషయమై ఇంజక్షను ఉత్తర్వులు జారీ చేయు అధికారము కూడా కలదు. ఏజన్సీ మున్సిఫ్ కోర్టు ఇచ్చిన తీర్పుపై దాఖలైన అప్పీళ్ళు విచారణ చేయు అధికారము కలదు.

**గమనిక:** ప్రస్తుత ఏజన్సీ న్యాయ వ్యవస్థను తొలగించి జ్యూడీషియల్ కోర్టులు ఏర్పాటు కావాలని కోరుతూ దాఖలు అయిన కేసు (సివిల్ అప్పీల్ నెం. 5030-5036/2004)ను సుప్రీంకోర్టు కొట్టివేసినది. ఏజన్సీ ప్రాంతాలలో రెవెన్యూ అధికారుల నిర్వహణలో నడుస్తున్న న్యాయ వ్యవస్థను కొనసాగించాలని కోర్టు తీర్పు ఇచ్చింది.



# 2. షెడ్యూల్డ్ ప్రాంత భూమి చట్టాలు - నిబంధనలు

## (ఎల్.టి.ఆర్)

### చారిత్రక నేపధ్యం :

భూమి, అటవీ వనరులను ఆదాయవనరులుగానే బ్రిటిష్ పాలకులు గుర్తించారు. భుమిపై రెవిన్యూ వసూళ్ళు ప్రధాన ఆదాయంగా చూసారు. గిరిజన ప్రాంతాలను పరోక్షంగా పాలన సాగించేందుకు మరియు పరిపాలన సౌలభ్యం కోసం గిరిజనేతరులను వినియోగించారు. దాంతో గిరిజన ప్రాంతాల్లో ప్రవేశించిన గిరిజనేతరుల మరియు తదుపరి వలస వచ్చిన గిరిజనేతరుల కారణంగా ఎన్నోఏండ్లుగా గిరిజనులు దోపిడీకి గురిఅవుతున్నారు.

అన్ని రంగాలలో గిరిజనులకంటే ఎన్నో రెట్లు అధిక స్థానంలో ఉన్న గిరిజనేతరులు, గిరిజనులను తేలికగా లొంగదీసుకోవడం ప్రారంభించారు. నిరక్షరాస్యత, నిజాయితీ, ఆచార సాంప్రదాయలకు, కట్టుబడి ఉండే గిరిజనులు గిరిజనేతరుల మోసాలకు గురయ్యారు.

గిరిజన ప్రాంతాలకు వర్తింపజేసిన న్యాయపాలన, రెవెన్యూ పద్ధతులు, చట్టాలు, నిబంధనలు, భూస్వాధీనానికి, అక్రమమార్గాలకు అడ్డుకట్టవేయలేక పోయాయి. గిరిజనులు రాను రాను దిగజారిపోతూ ఉంటే, గిరిజనేతరులు పైపైకి ఎగబ్రాకుతు తమ ఆధిపత్యాన్ని పెంచి పోషించుకుంటున్నారు.ఇలాంటి సమస్యల్లో ప్రధానమైనది భూసమస్య. గిరిజనుల భూమిపై వారి కున్న సహజ హక్కు నిర్వీర్యం కాకూడదనే పేరుతో, గిరిజనులను దోపిడీ నుండి రక్షించే పేరుతో బ్రిటీష్ హయాం నుండి చట్టాల రూపకల్పన, వాటిని అమలు చేయడం ప్రారంభమైంది. అయితే ఇవన్నీ గిరిజనులకు న్యాయాన్ని అందివ్వగలుగుతునాయా? అవి గిరిజనులను ఏ మేరకు కాపాడగలుగుతున్నాయి?ఇవన్నీ మన ముందున్న ప్రధాన ప్రశ్నలు. ఈ అంశాల పై చర్చించే ముందు స్థూలంగా గిరిజన ప్రాంతాల్లో భూమికి సంబంధించిన ఏఏ చట్టాలు రూపొందించబడ్డాయో తెలుసుకోవాలి.

### 1. ఏజెన్సీ ప్రాంత భూబదలాయింపు చట్టాలు (LTR) - నిబంధనలు

### 1917 ఏజెన్సీ ప్రాంతాల వడ్డీ మరియు భూబదలాయింపుల చట్టం:

ఈ చట్టం ప్రకారం గిరిజనుల నుండి పొందే వడ్డీ సం॥కి 24 శాతం మించరాదు. ఎట్టి పరిస్థితుల్లోను అసలుకు మించకూడదు. చక్రవడ్డీ కట్టకూడదు. అప్పిచ్చేందుకు ఏ రకమైన అదనపు ప్రమోజనాన్ని (భూమి, నగలు, పంట వంటి వాటిని హామీగా) తీసుకోరాదు.

ఏజెంటు లేదా నిర్దేశిత అధికారి రాతపూర్వక అనుమతిలేకుండా గిరిజన జాతుల వారి మధ్యతప్పా ఇతారత్రా జరిగే వారి భూబదలాయింపులేవీ ఈ చట్టం ప్రకారం చెల్లవు. అలాంటి భూబదలాయింపులేమైనా జరిగి, వాటిపై ఫిర్యాదు చేయబడి రుజువు చేయబడితే, ఆ భూముల నుండి, భూమిని స్వాధీనం చేసుకున్నవారిని ఖాళీ చేయించి, భూములను గిరిజన జాతుల వారికి స్వాధీనపర్చే అధికారం అధికారులకు ఉంటుంది. ఇలాంటి భూ సంబంధ కేసులన్ని ఏజెన్సీ కోర్టుల్లోనే జరగాలి. 1959లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూబదలాయింపు నిబంధనలు అమలుల్లోకి రావడంతో,1917 నాటి ఈ చట్టంలోని కొన్ని భాగాలు రద్దు చేశారు. ఈ చట్టం 14-8-1917న అమలులోకి వచ్చింది.

## 2. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూబదలాయింపు నిబంధనలు 1/59

ఈ నిబంధనలు తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖపట్నం షెడ్యూల్డు ప్రాంతాలలో 4-3-1959 సంవత్సరంలో అమలులోనికి వచ్చాయి. శ్రీకాకుళం, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌జిల్లాల్లో 1-12-1963 లో అమలులోనికి వచ్చాయి.

### ముఖ్యాంశాలు

1. గిరిజనులకు మరియు గిరిజనేతరులకు మధ్య భూమిబదలాయింపులు చెల్లవు. ఏజెంటు / ఏజెన్సీ డివిజనల్ అధికారి/లేదా స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకు పిటీషను పెట్టుకొని తన ఆస్తిని తిరిగి తనకు, లేదా తన వారసులకు స్వాధీనపర్చమని గిరిజనులు లేదా అన్యాక్రాంతం కాబడిన గిరిజన భూముల విషయములో ఇష్టమున్న ఇతర వ్యక్తులు కోరవచ్చును.
2. బాకీలు చెల్లింపుకు సంబంధించిన తీర్పుల్లో సైతం షెడ్యూల్డు తెగలవారి స్థిరాస్తిని జప్తుచేయరాదు, అమ్మరాదు.
3. అన్యాక్రాంతం కాబడిన భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటికీ ఆ భూమిని సంబంధిత గిరిజనులు తీసుకోపోయినా లేదా అతడి వారసుల జాడ తెలియకపోయినా అలాంటి భూమిని షెడ్యూల్డు తెగలకు చెందిన మరో వ్యక్తికి లేదా గిరిజనులతోకూడిన సహకార సంఘానికి ఇవ్వవచ్చు. అప్పుడు అది ప్రభుత్వ భూమిగా పరిగణించబడుతుంది. ఈ నిభందనలకు భిన్నంగా ఉన్న 1917 నాటి భూబదలాయింపు నిభందనలు రద్దుపరచబడ్డాయి.



1/59 భూమి బదలాయింపు నిబంధనలు రాజ్యాగబద్ధంగా ఉన్నాయని జస్టిస్ ఓబుల్ రెడ్డి , జస్టిస్ మాధవరెడ్డితో కూడిన రాష్ట్ర హై కోర్టు బెంచి 1969లో తీర్పుఇచ్చింది.

## 3. భూమి బదలాయింపు విచారణ - నియమాలు 1969:

1. షెడ్యూల్డు ప్రాంతంలో భూమి బదలాయింపు నిబంధనలకు విరుద్ధంగా అనుభవిస్తున్న గిరిజనేతరుల సాగును ప్రశ్నిస్తూ గిరిజనులు లేదా ఇతరులు దాఖలుచేసిన పిటీషనుపై లేదా స్వయంగా విచారణ అదికార్లే నోటీసులు జారీచేసి విచారణ చేయవచ్చు.
2. జిల్లా కలెక్టరు/సబ్‌కలెక్టర్/స్పెషల్‌డిప్యూటీ కలెక్టరుకు విచారణ చేసేఅధికారం ఉంటుంది.
3. విచారణకు ముందు 15 రోజులు గడువు గిరిజనేతర సాగుదారునికి ఇవ్వాలి. విచారణలో గిరిజనేతరులు భూమి బదలాయింపు నిబంధనలను అతిక్రమించి సాగు చేస్తున్నారని తేలితే వారిని ఆభూమి నుండి తొలగించి సంబంధిత గిరిజనులకు అప్పగించవచ్చును లేదా సంబందిత గిరిజనులు ఎవ్వరూ లేరని నిర్ధారణ అయినప్పుడు ప్రభుత్వం స్వాధీనంచేసుకొని ఆ భూమిని భూమి లేని గిరిజనులకు ఇవ్వవచ్చును.
4. అధికార్లు ఇచ్చిన ఉత్తర్వులను విభేదించు వారు ఉత్తర్వులు జారీ అయిన తేదీ నుండి రెండు నెలలులోగా అప్పీలు చేసుకోవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జారీ చేసిన ఉత్తర్వులపై జిల్లాకలెక్టరుకు లేదా ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారికి అప్పీలు చేసుకోవచ్చును.
5. జిల్లా కలెక్టర్ లేదా ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి ఇచ్చిన ఉత్తర్వులపై ప్రభుత్వాన్ని పునఃపరిశీలన చేయమనికోరవచ్చు.
6. జిల్లా కలెక్టర్/సబ్‌కలెక్టర్ నుంచి అనుమతి లేనిదే న్యాయవాదులు ఈ కోర్టులలో వాదించడానికి వీలుండదు.

## 4. భూబదలాయింపు (సవరణ) నిబంధనలు 1/70

ఈ నిబంధనలు 1/59 నిబంధనలను నవరించడం ద్వారా రూపొందించబడ్డాయి.ఇవి 3-2-1970 నుంచి అమలులోకివచ్చాయి.

### ముఖ్యాంశాలు :

1. గిరిజన గిరిజనేతరుల మధ్య మరియు గిరిజనేతరుల గిరిజనేతరుల మధ్య జరిగే భూబదలాయింపులు చెల్లవు.

2. భూబదలాయింపు వివాదాల విచారణలో, తాను భూబదలాయింపు నిబంధనలకు విరుద్ధంగా భూమిని పొందలేదని గిరిజనేతరుడే తనంతటతానుగా రుజువు చేసుకోవాల్సి ఉంటుంది.
3. గిరిజనేతరులు తమ ఏజెన్సీ ప్రాంత భూమిని అమ్మాలనుకున్నపుడు, ఆ భూమిని గిరిజనులు కొనడానికి ముందుకు రానప్పుడు, ఆ భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఆం.ప్ర. వ్యవసాయ కమతాల భూపరిమితి చట్టం 1961 ప్రకారం ఆ భూమికి సంబంధిత గిరిజనేతరునకు నష్టపరిహారం రూపంలో సొమ్ము చెల్లించబడుతుంది.
4. ఏజెన్సీ ప్రాంతాల్లో నివశిస్తున్న గిరిజనేతరులు ఆస్తిని కూడగట్టుకునే అవకాశం లేదు.
5. కోర్టు డిక్రీ అమలు వలన జరిగే భూ క్రయ విక్రయాలు, బినామీ పేర్లతో జరిగే గిరిజన భూబదలాయింపులు చెల్లవు.

**సుప్రీం కోర్టు తీర్పు**
**ఈ నిబంధనలు అమలులోకి రాక పూర్వం పూర్వం జరిగిన భూబదలాయింపులకు ఈ నిబంధనలు వర్తించవని కోర్టు తీర్పునిచ్చింది. (ఏ.ఐ.అర్. 1996ఏస్.సి. 224)**

### 5. భూబదలాయింపుల (సవరణ) నిబంధనలు 1/71

**ముఖ్యాంశాలు:**

1. ఏజెన్సీ ప్రాంత స్థిరాస్తులను ప్రభుత్వ గుర్తింపు పొందిన సహకార సంఘాలకు, భూమి తనఖా బ్యాంకులకు లేదా వాణిజ్య బ్యాంకులకు తనఖా పెట్టుకోవచ్చు.
2. అలాంటి తనఖా భూములను అమ్మదలిస్తే వాటిని గిరిజనులతో మాత్రమే ఏర్పడ్డ సహకార సంఘాలకు లేదా గిరిజనులకు మాత్రమే అమ్మాలి.

### 6. భూబదలాయింపుల (సవరణ) నిబంధనలు 1/78

**ముఖ్యాంశాలు:**

1. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థిరాస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌లపై నిషేధం విధించబడింది.
2. భూనిబంధనలు అతిక్రమించినా, కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించినా ఒక ఏడాది పాటు కఠిన కారాగార శిక్ష లేదా రూ.2000 /- జరిమానా లేదా రెండింటిని విధించవచ్చు.



### 7. భూమి సర్వేసెటిల్‌మెంటు నిబంధనలు 2/1969

1. ఈ నిబంధనలు ముఠాదారి ప్రాంతాలకు వర్తిస్తాయి.
2. గిరిజనులు 22.12.1970 కు పూర్వం ఒక ఏడాది నుంచి తమ సాగులో గల భూములకు సెటిల్‌మెంట్ పట్టాలు పొందవచ్చు.
3. 22.12.1970 కు పూర్వం 8 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న భూములుపై గిరిజనేతరులు పట్టాలు పొందవచ్చు.
4. అయితే ఆ స్వాధీనంలో గల భూమి, భూమిబదలాయింపు నిబంధనలు 1/59, లేదా అమలులో గల ఇతర నియమాలను అతిక్రమించరాదు.
5. ఇవే నిబంధనలు 1/89గా రూపొందించి మొఖసా భూముల సర్వేకు వర్తింపజేసారు.

**ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు కూడా పట్టా పొందే అవకాశం ఉంది. అయితే గిరిజనుడి నుండి సంపాదించిన భూమి పై పట్టా పొందే వీలుండదు. భూబదలాయింపు నియమాలకు భిన్నంగా పట్టాలు పొందే అవకాశం లేదు.**

6. అక్రమంగా పొందిన సెటిల్‌మెంట్ పట్టాలను రద్దు చేయమని సెటిల్‌మెంట్ డైరెక్టరు (జిల్లా కలెక్టర్) ను కోరవచ్చు. ఇప్పుడు ఈ అధికారం ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారికి కూడా ఇవ్వబడింది.

### 8. భూమి సర్వేసెటిల్‌మెంట్ నిబంధనలు 2/70 :

1. ఈ నిబంధనలు ఏజెన్సీలో ఎస్టేట్ (జమీందారీ) భూములకు, గతంలో సర్వే పూర్తికాని భూములపై పట్టాలు పొందేందుకు సంబంధించినవి.
2. అర్హత కల్గిన గిరిజనులు తమసాగులో గల భూములపై పట్టాలు పొందవచ్చు.
3. 1.1.1971 ముందుగా 8 సంవత్సరాల నుండి స్వాధీనంలో గల భూములపై గిరిజనేతరులు పట్టాలు పొందవచ్చు.

**1970-75 కాలంలో జరిగిన సర్వేలో, కొందరు గిరిజనేతరులు, గిరిజనులకు చెందవలసిన వేలాది ఎకరాల భూములపై అక్రమంగా సెటిల్‌మెంట్ పట్టాలు పొందారు. గిరిజనులు గతంలో ఆ భూమిని సాగు చేసినట్లుగా ఆధారాలు ఉంటే ఆ పట్టాలను రద్దు చేయించుకోవచ్చు. గిరిజనేతరులు అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయమని సెటిల్‌మెంట్ డైరెక్టరు (హైదరాబాద్) ను కోరవచ్చు.**

4. అయితే ఆ స్వాధీనానుభవం భూనిబంధనలు 1/59 లేదా యితర నియమాలకు విరుద్ధంగా ఉండకూడదు.

5. అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయమని సెటిల్‌మెంట్ డైరెక్టరును కోరవచ్చు.

జిల్లా కలెక్టరు అధికారాలు అదనపు ఏజంటు పేరుతో ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారులకు

**ఈ క్రింది అధికారాలు (జి.ఓ.నెం 274 తేదీ 15-6-2003) ఇవ్వబడ్డాయి.**

- ఏజెన్సీ పాలన మరియు అభివృద్ధి
- భూమి బదలాయింపు నిబంధనలు (1/70) క్రింద స్పెషల్‌డిప్యుటీ కలెక్టరు ఇచ్చిన తీర్పులపై విచారణ చేసే అప్పీలు అధికారం
- భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు కింద కలెక్టరుకు గల అధికారాలు.
- ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత అప్పు మాఫీ నిబంధనలు 2/1960
- ఆంధ్రప్రదేశ్ రైత్వారీ సర్వే సెటిల్‌మెంట్ నిబంధనలు 1970
- క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద కలెక్టరుకు గల అధికారాలు
- ఉపప్రణాళిక ప్రాంతాలలో పోలీసుల హింస సంఘటన పై విచారణాధికారం ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారికి ఇవ్వబడ్డాయి.

# కోర్టు తీర్పులు

## 1. వన్ ఆఫ్ సెవంటీ నిబంధనలు రాజ్యాంగ బద్ధం: (సుప్రీంకోర్టు)

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంతాల గిరిజనుల భూపరిరక్షణకు ఉద్దేశించబడ్డ 1/70 నిబంధనలు రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు 1988లో స్పష్టం చేసింది. ఈ నిబంధనలను బినామీ పేర్లతో, ఇతర అక్రమ లావాదేవీల ద్వారా గిరిజనేతరులు వమ్ముచేసారని కోర్టు అభిప్రాయపడింది. గతంలో గిరిజనులు పోగొట్టుకున్న భూమిని తిరిగి గిరిజనేతరుల నుండి రాబట్టుకోవడానికి 1/70 నియమాలు ఉద్దేశించబడిందని అందువల్ల 1/70 నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమనే గిరిజనేతరుల వాదనను సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది. గిరిజనుల, గిరిజనేతరులకు



మధ్య పోటీ అన్నది. 'వికలాంగుడైన ఒంటికాలి మనిషికీ, రెండు కాళ్ళూ సవ్యంగా ఉన్న వ్యక్తికీ మధ్య సాగే పోటీలాంటిది' అని సుప్రీంకోర్టు అభివర్ణించింది. గిరిజనేతరులు తమ భూమిని అమ్మదలచుకుంటే గిరిజనులకు అమ్ముకోవచ్చు, లేదా ప్రభుత్వానికి అమ్మి నష్టపరిహారం పొందవచ్చని కోర్టు స్పష్టం చేసింది. **(సుప్రీం కోర్టు 1988-22 రిపోర్ట్స్364)**

## 2. ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరుల సాగుకు వీలు కల్పించే జీ.ఓ.లు రద్దు: (రాష్ట్ర హైకోర్టు)

పశ్చిమగోదావరి ఏజెన్సీ భూవివాదాలకు సంబంధించిన కేసుల్లో హైకోర్టు కొన్ని కీలక ఆదేశాలను జారీచేసింది. 1/70 చట్టం అమలుకు సంబంధించి వివాదస్పద భూముల సర్వేలో తీసుకోవలసిన చర్యలను, జమీందారీ గ్రామాల సర్వే సెటిల్‌మెంటుకు వర్తించే 2/70 (రైత్వారీ సర్వే సెటిలుమెంటు నిబంధనలు) కింద గతంలో గిరిజనేతరులకు మంజూరు చేసిన పట్టాలు పునర్విచారణకు సంబంధించి పలుకీలక అంశాలను ఈ కేసులో రాష్ట్ర హైకోర్టు ప్రస్తావించింది.

### ఎ) వన్ ఆఫ్ సెవంటీ అమలు:

1. 1/70 నిబంధనలు అమలు మరియు ప్రభుత్వ భూముల అసైన్‌మెంటు ప్రక్రియ జిల్లా స్థాయి కమిటీ పర్యవేక్షణలో జరగాలి. కమిటీ అధ్యక్షులుగా జిల్లా కలెక్టరు, స్వచ్ఛంద సేవా సంస్థ, రాజకీయ పక్షాల నుంచి ఒక్కొక్కరు ప్రాతినిధ్యం వహించే ఈ జిల్లాస్థాయి కమిటీ భూవివాదాల విషయంలో రాత పూర్వక నిర్ణయాలు తీసుకోవాలి.
2. ప్రభుత్వ గ్రామాల్లో వివాదస్పద భూముల విషయంలో 1919 మరియు 1934లో నిర్వహించిన సర్వే రికార్డులను ప్రామాణికంగా తీసుకోవాలి.
3. జిల్లా స్థాయి కమిటీ రికార్డుల పున:పరిశీలన కోసం గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి.
4. ఈ కమిటీ రెవిన్యూ రికార్డుల ఆధారంగా గ్రామపట్టాలు తయారు చేయాలి. సర్వే నెంబర్లు, పట్టా నెంబర్లు పొందుపరచి గ్రామస్థులకు అర్థమయ్యేరీతిలో గ్రామచావడి వద్ద లేదా ఇతర ముఖ్య స్థానాలలో వివరాలు బహిరంగపర్చాలి. వివాదస్పద భూముల పున:పరిశీలనకు కనీసం రెండు వారాలు ముందుగానే ఈ ప్రక్రియ పూర్తి కావాలి.
5. గిరిజన, గిరిజనేతర రైతాంగ భూమి వివరాలు, ప్రభుత్వ భూమి సాగు

వివరాలు, ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరుల ఆక్రమణలను అనుమతిస్తూ గతంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కోర్టు రద్దు చేసింది. షెడ్యూల్డు ప్రాంతంలో ప్రభుత్వ భూములను గిరిజనేతరులు సాగు చేసుకోవడానికి వీల్లేదని కోర్టు స్పష్టం చేసింది.

6. వివాదాస్పద భూమి తనిఖీ నిమిత్తం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధికి లేదా వివాదగ్రస్తుల ప్రతినిధికి రెవిన్యూ రికార్డులను సంబంధిత మండలరెవిన్యూ అధికారి (ఎమ్.ఆర్.ఓ.) అందుబాటులో ఉంచాలి. రెవిన్యూ రికార్డుల తనిఖీ సమయాన్ని, తేదీని జిల్లాస్థాయి కమిటీ నిర్ణయించాలి.

7. రెవెన్యూ రికార్డుల పరిశీలనానంతరం గ్రామలవారీగా భూముల వాస్తవిక స్థితిని సర్వే బృందాలు పరిశీలించాలి. దీనికి జిల్లాస్థాయి కమిటీ తేదీ నిర్ణయించాలి. గ్రామస్థాయి కమిటీ పర్యవేక్షణలో కనీసం రెండు వారాల ముందుగా గ్రామాలలో దండోరా వేయించాలి. స్థానిక దినపత్రికలలో ఈ విషయాన్ని ప్రకటించాలి.

8. భూముల సర్వేలో గిరిజనులకు చెందవలసిన భూమి 1917 చట్టం దర్మిలా గిరిజనేతరుల సాగులో ఉన్నట్లు రుజువైతే విచారణ జరపాలి.

9. వివాదస్పద భూమి కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, సర్వే బృందాలు ప్రభుత్వ రికార్డుల ఆధారంగా భూమిని సర్వే చేయాలి. భూయాజమాన్యపు హక్కు నిరూపించుకొనేందుకు గిరిజనేతరులకు తగిన అవకాశం ఇవ్వాలి.సర్వే అనంతరం సర్వే ఫలితాలను గ్రామస్థాయి కమిటీ వెల్లడించాలి. వీటిని ముఖ్య అధికార కార్యాలయాల్లో పొందుపర్చాలి.

### బి) ప్రభుత్వ భూములు విషయంలో :

1. భూబదలాయింపు నిబంధనలకు వ్యతిరేకంగా గిరిజనేతరులకు ప్రభుత్వ భూములపై చేసిన అసైన్‌మెంటును రద్దు చేయాలి. భూమిని అనుభవిస్తున్నవారికి ముందుగా నోటీసులు జారీచేసి, అభ్యంతరాలు పరిశీలించి ఆ పిదప రద్దు చేయాలి.

2. అసైన్‌మెంటుకు వీలైన ప్రభుత్వ భూములపై అర్హత కల్గిన గిరిజనులకు ఈ లోగా ఎటువంటి ఆలస్యం లేకుండా రెండు నెలల్లోగా ఆ భూమిని అసైన్ చేయాలి. ఈ ప్రక్రియ జిల్లాస్థాయి కమిటీ చేపట్టాలి. రెవెన్యూ బోర్డు స్థాయి ఉత్తర్వులకు అనుగుణంగా మండల రెవెన్యూ అధికారి లబ్దిదారుల జాబితా తయారు చేయాలి.



3. భూముల సర్వేలో భూములు కోల్పోయే షెడ్యూల్డుకులాలకు, వారు అంగీకరిస్తే మైదాన ప్రాంతాలలో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు ఇవ్వాలి.

4. ఇప్పటికే గిరిజనుల సాగులో ఉన్న అభ్యంతరం లేని భూములపై, వారి సాగు హక్కును ధృవీకరిస్తూ పట్టాలు మంజూరు చేయాలి.

### సి) జమిందారీ గ్రామాలు - సెటిలుమెంటు పట్టాల పునర్విచారణ:

1. ఇప్పటివరకూ గిరిజనేతరులకు మంజూరు చేసిన సెటిల్‌మెంటు పట్టాల విషయంలో సెటిల్‌మెంటు అధికార్లు, పట్టాదార్లకు తగిన అవకాశం ఇచ్చి 2/70 (రైత్వారీ సర్వే సెటిల్‌మెంటు) నిబంధనల క్రింద పునర్విచారణ జరపాలి.

2. జి.ఒ.ఎమ్.ఎస్. నెంబరు 661 తేది 9-9-1996 క్రింద నియమించబడిన సెటిల్‌మెంటు అధికారి, సరైన విచారణ లేకుండా ఉత్వర్వులు ఇచ్చారనే నేపధ్యంలో, అటువంటి కేసులు తిరిగి పున:పరిశీలించవలసిందిగా జిల్లాస్థాయి కమిటీని కోర్టు ఆదేశించింది.

3. ఒక ఏడాదికౌలు (ఏక్‌సాల్ కౌలు) ఒప్పందంపై ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన భూములకు పట్టాలు మంజూరుచేయాలి.

### డి) సత్వరమే కేసులు పరిష్కరించాలి.

1. గిరిజన సంక్షేమ కలెక్టర్ మౌఖిక, రాతపూర్వక ఆధారలు పరిశీలించి పెండింగులో ఉన్న కేసులు నాలుగు నెలలోగా సత్వరమే పరిష్కరించాలి. 1919 , 1933 ఆర్.ఎస్.ఆర్. ఆధారంగా గిరిజన, గిరిజనేతర భూవివాదాలు పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయాలి.

2. సంబంధిత చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఏజెంటు (జిల్లా కలెక్టరు) తన కోర్టులో పెండింగువున్న అప్పీళ్లను 31 జూలై 1998లోగా పరిష్కరించాలి. పెండింగు కేసులు పరిష్కారం అయ్యే వరకు కలెక్టరు స్వయంగా రికార్డులను పరిశీలించి వీలున్నంతవరకు బహిరంగ కోర్టులో తీర్పులు చెప్పాలి.

3. ప్రభుత్వం ముందు పెండింగులో ఉన్న రివిజన్ పిటీషన్లను కూడా 31 జూలై 1998 లోగా పరిష్కరించాలి. **(1998(2) ఎ.ఎల్.డి 35).**

3) **వన్ ఆఫ్ సెవెంటీ నిబంధనలు అతిక్రమించిన భూమి అమ్మకాలు చెల్లవు: (రాష్ట్ర హైకోర్టు):**

- 1/70 నిబంధనలు గిరిజనులు గిరిజనేతరుల మధ్య, అలాగే గిరిజనేతరులు గిరిజనేతరుల మధ్య కూడా షెడ్యూల్డు ప్రాంతాల్లో భూబదలాయింపులను నిషేధిస్తున్నాయి. ఈ నిబంధనలు అతిక్రమించి గిరిజనేతరుడు తన భూమిని మరొక గిరిజనేతరునకు 1970 తర్వాత అమ్మితే, ఆ భూమిపై కొనుగోలుదారుడు మరియు అమ్మకందారుడు ఇద్దరూ హక్కు కోల్పోతారని రాష్ట్ర హైకోర్టు ఫుల్ బెంచ్ 1993లో తీర్పు చెప్పింది.
- వేమన సోమాలమ్మ మరియు రంపచోడవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకు మధ్య జరిగిన కేసులో 1970 తర్వాత గిరిజనేతరుల మధ్య జరిగిన భూబదలాయింపులు చెల్లవని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది. అమ్మకందారునకు కొనుగోలుదారునకు కూడా ఆ అమ్మకపు భూమిపై హక్కు ఉండదని, ఆ భూమి ప్రభుత్వానికి చెందుతుందని కోర్టు స్పష్టం చేసింది. **(1993(1)ఎ.ఎల్.టి.409).**

4. **ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతరునిగానే భావించాలి – సుప్రీంకోర్టు**

1/70 నిబంధనల క్రింద ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతరునిగానే భావించాలనీ, ప్రభుత్వం కూడా షెడ్యూల్డు ప్రాంతంలో గల ప్రభుత్వ భూమిని గిరిజనేతరులకు బదలాయించడం చెల్లదని సుప్రీంకోర్టు 1995లో సమత మరియు మైనింగ్ కంపెనీకి మధ్య నడిచిన మైనింగు కేసులో స్పష్టం చేసింది. షెడ్యూల్డు ప్రాంతంలో, గిరిజనేతరులు ఖనిజాలను వెలికితీసేందుకు ప్రభుత్వం భూమిని బదలాయించకూడదని, గిరిజన సహకారసంఘాలకే అప్పగించాలని కూడా కోర్టు స్పష్టం చేసింది.**(ఎ.ఐ.అర్. సుప్రీంకోర్టు 1997 పేజి.3297).**

5. **భూమి బదలాయింపు అర్థ పరిధిలోకి ఏమేమి వస్తాయి ?**

- 1/70 రెగ్యులేషన్ సెక్షన్ 2 (జి) మరియు సెక్షన్ 3 (1) (బి) బదలాయింపు పదాన్ని నిర్వచించింది. అయితే రాష్ట్ర హైకోర్టు నిర్వచనానికి విస్తృత లేదా అతని భూమిని గిరిజనేతరులు ఆక్రమించినా 1/70 రెగ్యులేషన్ అతిక్రమించినట్లుగా భావించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది **(1989 (2) ఏఎల్‌టి 516)**



- ఆర్‌టిసి బస్ స్టేషన్లలో గిరిజనేతులకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం గిరిజనేతులకు లైసెన్స్‌లు ఇవ్వడం, 1/70 రెగ్యులేషన్ అతిక్రమించినటుప్లగా భావించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది **(2003 (5) ఏఎల్‌డి 284)**
- గిరిజనేతరుల కుటుంబ ఆస్థి పంపకాలలో వచ్చిన ఆస్తులు తిరిగి ఒకిరి వాటాలో ఆస్తి మరొకరికి మార్పు చేసుకోవడం కూడా 1/70 రెగ్యులేషన్ అతిక్రమించినట్లుగా భావించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది **(2002 (6) ఏఎల్‌టి 296)**
- ప్రభుత్వ పోరంబోక్ స్థలాలు, గయాలు భూములలో గిరిజనేతరుల ఆక్రమణలు చెల్లవు **(2007 (6) ఏఎల్‌డి 292)**

6. **1/70 రెగ్యులేషన్ నియమాలకు విరుద్ధముగా వున్న ఇతర చట్టాలను 1/70 అధిగమిస్తుంది.**

- 1/70 రెగ్యులేషన్ అతిక్రమించిన గిరిజనేతరులకు ప్రభుత్వం సెటిల్‌మెంట్ పట్టాలు ఇస్తే అవి చెల్లవు **(1999 (5) ఏఎల్‌డి 430)**
- 1/70 రెగ్యులేషన్ అతిక్రమించి ఆర్‌ఓ ఆర్ చట్టము కింద ప్రభుత్వం గిరిజనేతరులకు పట్టా దారి పాస్ పుస్తకాలు, హక్కు పత్రాలు మంజూరు చేస్తే అవి చెల్లవు **(2910 (4) ఏఎల్‌డి 769).**

7. **"రెస్ జుడికేటా" న్యాయ సూత్రము 1/70 రెగ్యులేషన్ కింద విచారణకు వర్తించవు**

- గతములో విచారణ జరిగిన కేసులో వ్యక్తులు, రెండోసారి కేసు వేసిన వ్యక్తులు వేరైనప్పుడు లేదా మొదటి కేసులో వ్యక్తులే కొత్త సాక్ష్యాన్ని సేకరించినప్పుడు రెస్ జుడికేటా న్యాయ సూత్రము వర్తించదు. ("రెస్ జూడికేటా" న్యాయ సూత్రము అంటే ఏదైనా ఒక కేసులో లేవనెత్తిన వివాదము కోర్టు పరిష్కరించినప్పుడు, అదే కేసును మరొక సారి విచారణ చేయడానికి వీలుండదు. కానీ ఈ సాధారణ సూత్రము 1/70 రెగ్యులేషన్ కింద దాఖలైన కేసులకు వర్తించదు **(2003 (6) ఏఎల్‌డి (ఎన్‌ఓసి) 68)**

- అలాగే మొదటి కేసులో లేవనెత్తిన అంశాలు రెండోసారి వేసిన కేసులో విచారణ అంశాలు వేరుగా వున్నప్పుడు కూడా “రెస్ జుడికేటా” న్యాయ సూత్రము 1/70 రెగ్యులేషన్ కింద దాఖలైన కేసులకు వర్తించదు **(2003 (1) ఏఎల్‌డి) 386)**
- గిరిజన హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన 1/70 రెగ్యులేషన్ కింద దాఖలైన కేసుల విచారణలో “రెస్ జుడికేటా” న్యాయ సూత్రములు అమలు చేసే విషయములో కోర్టులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. **(1994 (2) ఆన్ డబ్ల్యు ఆర్ 216).**

## 8. భూమి అగ్రిమెంట్స్ మరియు రిజిష్టర్డ్ దస్తావేజులు

- 3-2-1970 తర్వాత గిరిజనేతులు మరియు గిరిజనేతరులు మధ్య భూమి బదలాయింపులు కూడా చెల్లవు. 3-2-1970 తర్వాత రిజిష్టర్డ్ దస్తావేజు వుండి అంతకముసుపే భూమి అగ్రిమెంటు ఉన్నట్లయితే అది రుజువు చేయలేకపోతే అటువంటి గిరిజనేతరులు మధ్య జరిగిన భూమి బదలాయింపులు కూడా చెల్లవు. 3-2-1970 కు ముందే భూమి స్వాధీనము జరిగినట్లుగా రుజువు చేయాలి **(1995 (3) ఏఎల్‌టి 164)**
- గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన1/70 రెగ్యులేషన్ అమలు కాకుండా వుండేందుకు వీలుగా అక్రమ అగ్రిమెంటు సృష్టిస్తే అటువంటి అగ్రిమెంటు ఆధారముగా 3-2-1970 తర్వాత జరిగిన రిజిష్టర్డ్ దస్తావేజు చట్టబద్దత గురించి వాదించినప్పటికీ వీలుండదు **(రిట్ అప్పీల్ 899 / 97)**

## 9. 1/70 రెగ్యులేషన్ కింద పిటీషన్ లేదా అప్పీల్ :

1/70 రెగ్యులేషన్ కింద పిటీషన్ లేదా అప్పీల్ ఎవరైనా దాఖలు చేయవచ్చును. 1/70 రెగ్యులేషన్ కింద పిటీషన్ వేసే అర్హత భూములు పోగొటుకొన్న గిరిజనులకు, వారి తరపున ప్రభుత్వము నియమించిన అధికారులకు లేదా మూడవ వ్యక్తికి వుంటుంది. మూడవ వ్యక్తి పిటీషన్ వేయాలంటే కేసు దాఖలా చేయదానికి తనకు గల కోరికను ముందుగా తెలియజేసి కేసు దాఖలు చేయవచ్చును. 1/70 రెగ్యులేషన్ కింద మూడవ వ్యక్తి దాఖలు చేసిన అప్పీల్ విచారణను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్



తిరస్కరించినప్పుడు రాష్ట్ర హైకోర్టు ఈ తీర్పు ఇచ్చింది **(2004 (1) ఏఎల్‌డి 778)**

**అమలుకాని చట్టాలు:**

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ హయాం నుండి నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలన వరకు గిరిజనుల సంక్షేమం పేరిట అనేక చట్టాలు, సవరణలు, నిబంధనలు వచ్చాయి. అయితే వీటిని అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు బుద్ధి పూర్వకంగా నిర్లక్ష్యం వహించడం, చితశుద్ధి లేకుండా ప్రవర్తించడం, గిరిజన భూమి రక్షణ నిబంధనలను భుస్వాములకు, విదేశీ బహుళ జాతి కంపెనీలకు ఆటంకంగా ఉన్నాయని ప్రభుత్యం నిబంధనలను సవరించడానికి ప్రయత్నించడం వంటి చర్యలకు పూనుకొని గిరిజనుల రక్షణ చట్టాలను, నిబంధనలను నిర్వీర్యం చేస్తున్నారు. తూట్లుపొడుస్తున్నారు. దీనికి అనేక దుష్టాంతాలు ఉన్నాయి. చట్టంలో గల లోసుగుల ఆధారంగా గిరిజన భూముల స్వాహా కొనసాగింది. 1917 చట్టం ప్రకారం ఏజెంట్ అనుమతితో భూమిని ‘బదిలీ’ చేసుకోవచ్చు అనే లొసుగుతో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. నిబంధనలు ఉన్నప్పటికి కోర్టులు ఏర్పాటుచేసి అక్రమ భూమి బదలాయింపులపై విచారణలు సాగించడంలో ప్రభుత్వం విఫలమయింది.

భూమి బదలాయింపు నిబంధనలు అమలు విషయంలో ప్రభుత్వాలు సరైన శ్రద్ధ వహించని కారణంగా ఆ నిబంధనలు రాక పూర్వం జరిగిన భూమి అన్యక్రాంతాలకు చట్టబద్దత ఏర్పడినట్లుఅయినది. లోపాలు సరిచేయడానికి ప్రభుత్వాలు ఇష్టపడటం లేదు. గిరిజనేతరులు కొత్త కొత్త మోసాలు కనిపెట్టారు. అమాయక గిరిజన మహిళలను రెండో భార్యగా, ఉంపుడుగత్తెగా స్వీకరించారు. భూములు ఆమె పేర కొనుగోలు చేసి బినామీ ఆస్తులను అనుభవిస్తున్నారు. గిరిజనులు వారి భూములలో కూలీలుగా మారవలసిన పరిస్థితి ఏర్పడింది. దొంగ గిరిజన కులధృవీకరణ సర్టిఫికెట్లు సంపాదించి గిరిజనులకు చెందవలసిన లబ్ధిని పొందారు. ప్రభుత్వాలు షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూముల సర్వేను సమగ్రంగా నిర్వహించలేకపోయాయి. ఏ భూములు ఎవరివో చెప్పాల్సిన రెవెన్యూ అధికారులు, గ్రామాధికారులు, భూముల హద్దులు నిర్ణయించడంలో ఎన్నో గొడవలు సృష్టించారు.

సర్వేకాని భూముల్లో కరణాలు, పటేళ్ళు, పట్వారీలు మోసాలకు పాల్పడ్డారు. రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాలలో 7 లక్షల 51 హెక్టార్ల గిరిజనుల భూములు దురాక్రమణలో ఉన్నట్లు నివేదికలు తేలియచేస్తున్నాయి. గిరిజన భూరక్షణ చట్టాలు ఏ మాత్రం అమలవుతున్నాయో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ.

గిరిజనేతరులు గిరిజన ప్రాంతాల్లో ఉన్న 'భూ హక్కు పరిరక్షణ చట్టం' అమలులో ప్రభుత్వం వివక్షతకు పాల్పడినందువల్లే పశ్చిమగోదావరి జిల్లా పోలవరం ప్రాంతంలో గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య పలుమార్లు ఘర్షణలు జరుగుతున్నాయి. గిరిజనుల నిరక్షరాస్యత ఆసరాగా చేసుకుని వారి పట్టా భూములను ఫారెస్టు అధికారులు సైతం రిజర్వ్ భూములు పేరిట తొలగిస్తున్నారు.

> **1/70 నిబంధనలు సవరించాలనే డిమాండు అనేకసార్లు ముందుకొచ్చింది. కులపరమైన కట్టడితో భూస్వాముల నీడనున్న కొందరి పెత్తందార్ల విషయంలో,అదీ కొన్ని సందర్భలో తప్ప, చిన్న రైతుల భూకమతాల జోలికి ఆదివాసులు వెళ్ళిన సందర్భాలు తక్కువ. అంటే, ఏజన్సీ భూకేంద్రీకరణను గిరిజనులు ప్రశ్నించారు. సరైన సాక్ష్యాధారాలను కలిగివున్న ఏ గిరిజనేతర రైతూ తన భూములను కోల్పోలేదు. అయినా ఈ చట్టాన్ని సవరించాలనే డిమాండు కొనసాగుతూనే ఉంది. గిరిజనేతర పేదలకు అనుకూలంగా రాష్ట్రవ్యాప్తంగా తీర్పులనిచ్చిన కేసులు అనేకం ఉన్నాయి. సరైన సాక్ష్యాధారాలను కలిగివున్న ఏ గిరిజనేతర రైతూ తన భూములను కోల్పోలేదు.**

1917 నుండి నివాసంఉండి స్థిరాస్తులను చట్టబద్దంగా కలిగి వున్న వారిని ఏ గిరిజన చట్టాలు ఎన్నడూ వేధించలేదు. ఆదివాసులే అధికంగా వేధింపులకు గురయ్యారు. చట్టాలు అమలుకు పూర్వం నుండి ఆస్థులు కలిగిన గిరిజనేతర రైతాంగాన్ని ప్రభుత్వాలు, న్యాయబద్ధంగా రక్షించాయి.చట్ట సవరణ గురించి మాట్లాడుతున్నది వీరు కాదు. ఏ ఆధారాలు లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారు, ఏజన్సీ పెత్తందార్ల నుండి 1970 తర్వాత కొనుగోలు చేసిన వారుచట్ట సవరణ గురించి మాట్లాడుతున్నారు.



> **1/70 నిబంధనలు కేవలం ఆదివాసుల భూమి రక్షణ కోసమే కాదు. 1/70 వంటి భూమి బదలాయింపు నిబంధనలు మైదాన ప్రాంతవాసుల ఏజెన్సీ వలసను అరికట్టేందుకు ఉద్దేశించబడినవి. ఆదివాసుల ఉనికి కాపాడటానికి ఉపకరిస్తుంది.**

## భూసంబంధ రెవెన్యూ రిజిష్టర్లు

### 1. గ్రామలెక్క నెం.1 :

ఈ రిజిష్టరులో ప్రభుత్వ భూములు, కౌలుకు ఇవ్వబడిన భూములు, దరఖాస్తు భూములు, అన్యా క్రాంతములు మరియు దరఖాస్తు క్రింద పట్టాలు ఇవ్వదగు విస్తీర్ణం తెలియ చేస్తారు. ఈ రిజిష్టర్‌లో సెటిల్‌మెంటు సర్వే నెంబరు, విస్తీర్ణం ఉంటుంది. భూమి స్వభావానికి సంబంధించిన మాగాణి, మెట్ట, తరం కట్టని బంజరు లేదా పోరంబోకు అనే వివరాలు ఉంటాయి. ఈ రిజిష్టరు శాశ్వత "ఎ" రిజిష్టరు ఆధారముగా తయారు చేస్తారు.

### 2. గ్రామ లెక్క నెం 2 :

ప్రతి గ్రామంలో పట్టా భూములలో ఏర్పడే మార్పులను ఈ రిజిష్టరు తెలియ చేస్తుంది. క్రయ – విక్రయాలు లేదా ప్రజాప్రయోజానాల కోసం ప్రభుత్వం సేకరించడం వలన ఏర్పడిన మార్పులు నమోదు చేస్తారు. పట్టాదారు ఉమ్మడి భూమిని విభజించమని కోరినప్పుడు వచ్చే మార్పులను కూడా ఈ రిజిష్టరులో నమోదు చేస్తారు.

### 3. గ్రామ లెక్క నెం 3 :

( అడంగలు / పహాణి ) ఫసలీ కాలములో ఒక రెవెన్యూ గ్రామంలో మొత్తం సర్వే నెంబర్లలో సాగుచేసిన పైర్ల వివరములు, సాగుదార్ల వివరములు, అనుభవ స్వభావము, సాగుబడికి ఆధారమైన జలాధారముల పేర్లు వాటి కింద సాగైన విస్తీర్ణము, మాసవారి సాగుబడి, కోత జరిగిన వివరములు, దిగుబడి అంచనాలు తెలియ చేయు లెక్కను అడంగలు లేదా పహాణి అంటారు. ఈ రిజిష్టరు ఆధారముతో అనుభవదారుని లేదా ఆక్రమణదారుని మరియు కౌలుదార్లు హక్కులను పరిశీలించడానికి వీలుంటుంది. భూమి వివాదాలు కోర్టులో పరిష్కరించు కొనేందుకు ఈ సాగుబడి లెక్కలు ఉపకరిస్తాయి.

### 4. గ్రామ లెక్క నెం – ఎ :

( నెలసరి సాగు లెక్క ) ప్రతి నెల ఏయే సర్వే నెంబర్లలో ఎంతెంత విస్తీర్ణములలో సాగుబడి కాబడిన పైర్ల వివరములు ఈ రిజిష్టరులో నమోదు చేస్తారు. కోయబడిన పంట విస్తీర్ణము, దాని దిగుబడి అంచనాలు కూడా నమోదు చేస్తారు.

**5. గ్రామ లెక్క నెం 4 :**

( భూమి శిస్తు డిమాండు రిజిష్టరు) రైతు వారీగా భూమిపై గల హక్కులు, ఆక్రమణలు, సంబంధిత పట్టా నెంబర్లు, సర్వే నెంబర్ల వివరాలను ఒక పద్దు క్రింద పొందు పరుస్తారు. దీని కారణంగా రైతుకు ఎంత భూమి ఉన్నది తెలుసుకోవడం సులభమవుతుంది. భూములకు గల జలాధారములు, శిస్తు వివరాలు కూడా ఈ రిజిష్టరులో నమోదు చేస్తారు.

**6. గ్రామ లెక్క నెం 4 సి :**

( ప్రభుత్వ భూ ఆక్రమణల రిజిష్టరు ) ఈ లెక్క ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విధింపబడిన శిస్తు అపరాధమును, నీటి తీరువాపై విధించబడిన సెస్సులను గురించి తెలియజేస్తుంది.

**7. గ్రామ లెక్క నెం 9 :**

(భూమి శిస్తు రసీదు రిజిష్టరు ) ప్రతి ఫసలీ కాలంలో రైతు నుండి వసూలు చేసిన శిస్తుకు గ్రామ పరిపాలనాధికారి రసీదు ఇస్తాడు. దీనిని భూమి శిస్తు రసీదు అంటారు.

**వివరణలు**

**జమా బంధీ :**

రెవెన్యూ అధికార్లచే ఫసలీకి ఒక్కసారి గ్రామ భూములపై రావలసిన మొత్తం ఆదాయాలను తనిఖీ చేసి భూమి మొత్తం రికార్డును నిర్ధారణ చేయుటను " జమా బంధీ " అంటారు.

**'డి' ఫారం పట్టా :**

ప్రభుత్వ భూములను సాగు చేసుకొనే వీలు కల్పిస్తూ షరతులతో ఇచ్చే పట్టాలను "డి" ఫారం పట్టా అంటారు.

**బి. మెమో :**

ప్రభుత్వ భూములను రైతులు ఆక్రమించినపుడు, ఆ ఆక్రమణ భూమి వివరములను, నమోదు చేసే లెక్కను 'బి' మెమో అంటారు.

**బంజరు లేదా తరం కట్టని గయాళ్ళు:**

ప్రభుత్వము వారిచే తరం శిస్తును ( ప్లాటు వారీగా రేటు) నిర్ణయించక మినహాయింపబడిన ప్రభుత్వ భూములను ఇలా పిలుస్తారు.

**శిస్తు కట్టిన బంజరు:**



రైతువారీ భూములు ఏ కారణంతో నైన ప్రభుత్వానికి సంక్రమించి, ఆ భూమిపై శిస్తును రద్దు పరచకుండా ఉన్న భూములు ప్రభుత్వం వారిచే పోరంబోకు బంజరుగా మార్చబడి, తరం శిస్తు నిర్ణయింపబడిన భూమిని శిస్తు కట్టిన బంజరు భూములు అంటారు.

**పోరంబోకు :**

గ్రామ ప్రజలకు కొన్ని అవసరముల నిమిత్తం నిర్దేశించబడిన భూములపై తరము శిస్తు నిర్ణయము చేయునటువంటి ప్రభుత్వ భూములను పోరంబోకు అంటారు.

**నంధ్య భూమి :**

ప్రభుత్వంచే నీటి వసతులు కల్పించబడి పల్లపు భూములుగా గుర్తింపబడిన భూములు.

**పుంజ భూమి :**

మెరక భూమిని పుంజ భూమి అంటారు.

**గ్రామ సెటిల్‌మెంట్ :**

గ్రామములో గల అన్నిరకముల భూములపై సర్వే జరిపి విస్తీర్ణం,పల్లం, మెరక, శిస్తును, మున్నగు వివరములను నిర్ణయించి రైతువారీగా ఆ భూముల పట్టాదార్లను నిర్దేశించడాన్ని గ్రామ సెటిల్‌మెంట్ అంటారు.

**పట్టాబదిలీ :**

దాన, విక్రయ లావాదేవీలు జరిపినపుడు లేదా పట్టాదారు మృతి చెందినప్పుడు హక్కుదారు స్వాధీనములో కాకుండా మరొకరి స్వాధీనంలో 12 సం॥ లకు పై బడి ఉన్నపుడు పట్టాదారుని పేరు తొలగించి సరైన హక్కుదారుని పేరు నమోదు చేయడాన్ని పట్టాబదిలీ అంటారు.

**జాయింటు పట్టాలు విడదీసుకునే విధానం :**

భూములపై ఎక్కువ మంది హక్కులు కలిగి సంయుక్త పట్టాలు పొందినపుడు ఆ పట్టా భూములను హక్కుల వారీగా విభజించుకొనేందుకు మండల రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకొన్నవచ్చును. అ ఎమ్.ఆర్.ఓ పట్టాదార్లు అందరికి నోటీసులు జారీ చేసి వారి ఆధీనంలో ఉన్న భూములపై విచారణ జరిపి విభజిస్తారు. పట్టా విభజన కోరేవారు ప్రభుత్వ ఖజానాకు నిర్ధేశిత సోమ్మును చెలానా రూపంలో చెల్లించి మండల కరెవెన్యూ అధికారికి అందజేయాలి.

### తెలుసుకోండి

- భూ ఆక్రమణ అంటే?
- భూ స్వాధీనం అంటే?
- స్థిరాస్తులు అంటే?
- పట్టాదారు కల్టివేటర్ అంటే?
- ప్రభుత్వ భూములు అంటే?
- అసైన్‌మెంట్ భూమి అంటే?
- ముఠాదారీ ప్రాంతాలు అంటే?
- ఎస్టేటు భూమి అంటే?
- పొస్సెషన్ సర్టిఫికెట్ అంటే?
- సెటిల్‌మెంట్ పట్టా అంటే?
- సెటిల్‌మెంట్ అధికారి అంటే?
- ఏజెన్సీ ల్యాండ్ కమీషన్ అంటే?
- ఆక్రమణ పన్ను అంటే?
- భూబదలాయింపులు అంటే?
- యాజమాన్యపు హక్కు అంటే?
- లిమిటేషన్ చట్టం అంటే?
- నిర్వాసితులు అంటే?
- అప్పుకు గ్యారంటీ అంటే?

### ఈ పదాలకు అర్థాలు తెలుసుకోండి

- కోర్టు ఫీజు
- తనఖా
- కౌలు
- అమ్మకం
- దానం
- మార్పిడి
- శిస్తు
- రిజిస్ట్రేషను
- ట్రిబ్యునల్
- ముఠా



# 3. అటవీ చట్టాలు - ఆదివాసుల హక్కులు

అడవులు ఆదివాసుల మనుగడకు మూలాధారం. మనుగడ ప్రజల ప్రాథమిక హక్కు. అడవులపై ఆదివాసుల హక్కులకు సంబంధించి అనేక సమస్యలున్నాయి. వీటికి చట్టాలే ప్రధాన కారణం. శతాబ్దాల నుండి అడవులను ప్రభుత్వాలకు ఆదాయాన్నిచ్చే వనరులుగానే గుర్తిస్తున్నారు. దీంతో అడవులను, ఆదివాసులను వేరు చేస్తూ ప్రభుత్వాలు అనేక చట్టాలను, నియమాలను రూపొందించాయి. సాంప్రదాయకంగా తమ అడవులపై గిరిజనులకు ఏర్పడిన సహజ హక్కుల స్థానే ప్రభుత్వాలు, అటవీ సంరక్షణ, క్రమబద్ధీకరణ పేరుతో రాయితీలు కల్పిస్తున్నామంటూ వారి హక్కులను నియంత్రిస్తున్నాయి. దీన్ని తెలుసుకునేందుకు చట్టాలను పరిశీలించాలి.

**భారత అటవీ చట్టం, 1878 :**

గతంలోని భారత అటవీ చట్టం 1865ను రద్దు చేస్తూ 1878లో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం అడవులు మూడు రకాలుగా వర్గీకరించింది. అవి

1) రిజర్వ్ అడవులు

2) రక్షిత అడవులు

3) గ్రామ అడవులు.

రిజర్వ్ అడవుల, రక్షిత అడవులలోని భూమి, దానిలోని అటవీ ఉత్పత్తులపై గిరిజనులకు గల హక్కులపై అనేక ఆంక్షలు విధించబడ్డాయి. ముఖ్యంగా కలపపై పన్ను విధించేందుకు ఈ చట్టం అవకాశమిచ్చింది. దీంతో ఈ కలప పన్ను ప్రభుత్వానికి ఆ తర్వాత కాలంలో ప్రధాన ఆదాయ వనరుగా మారింది.

**భారత అటవీ విధానం 1884 :**

1884 అక్టోబర్ 19న బ్రిటీష్ ప్రభుత్వం ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వ అటవీ విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం, అడవులపై రాజ్యానికి ఉండే అధికారం గురించి నొక్కి చెబుతూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు అడవుల్ని ఉపయోగించుకోవాలని స్పష్టం చేసింది. అటవీ భూమి, అటవీ ఉత్పత్తుల వినియోగంలో ఆదివాసుల హక్కులను నియంత్రించేందుకే ఈ చట్టాన్ని రూపొందించారు.

**భారత అటవీ చట్టం, 1927 :**

గతంలోని చట్టానికి కొన్ని సవరణలతో 1927లో ఈ చట్టం చేసారు. కలపపై డ్యూటీ వసూళ్ళ విషయంలో సవరణ చేర్చారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కొన్ని సవరణలతో కూడిన ఇదే చట్టం నేటికీ అమల్లో ఉంది.

**రాజ్యాంగపరమైన మార్పులు :**

1935 వరకూ భారత ప్రభుత్వమే అటవీ చట్టాలు చేసింది. అయితే 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ప్రొవిన్షియల్ లెజిస్లేచర్లు ఏర్పడటం వల్ల రెండంచెల ప్రభుత్వ పాలనా విధానం అమలుల్లోనికి వచ్చింది. అడవులు ప్రొవిన్షియల్ లెజిస్లేటివ్ పరిధిలోనికి వచ్చాయి. ఆ తరువాత అనేక ప్రొవిన్స్‌లు (ప్రాంతీయ ప్రభుత్వాలు) అడవులను నియంత్రించేందుకు తమ స్వంత చట్టాలను చేసుకున్నాయి. ఇందులో అనేకం 1927 చట్ట పరిధిలోనే ఉన్నాయి.

స్వాతంత్ర్యానంతరం అడవులను 7వ షెడ్యూల్‌లో రాష్ట్ర జాబితాలో పొందుపరిచారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అడవులను రాష్ట్ర జాబితా నుండి ఉమ్మడి జాబితాలోనికి మార్చారు. దీనివల్ల అడవులపై రాష్ట్రానికి ప్రాబల్యం తగ్గి, కేంద్రానికి ప్రాబల్యం పెరిగింది.

**జాతీయ అటవీ విధానం 1952 :**

స్వాతంత్ర్యానంతరం 1952లో భారత ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానాన్ని రూపొందించింది. 1952 విధానతీర్మానం అడవులకు సంబంధించిన పర్యావరణ, సామాజిక అంశాలకు, అంటే అడవుల్లోని ఆదివాసులకు ప్రాధాన్యతనిచ్చి ఆ తరువాతనే వ్యాపారం, పరిశ్రమ, రెవిన్యూలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. కాని పర్యావరణంగా అతి సున్నితమైన హిమాలయ పర్వత ప్రాంతాలతో పాటు అనేక చోట్ల జాతీయ ప్రయోజనం పేరిట అడవులను నాశనం చేసి రోడ్లనిర్మాణం, నీటి పారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, పెద్ద పెద్ద కర్మాగారాల నిర్మాణం చేపట్టారు. ఇదే సమయంలో అడవుల్ని తమ మనుగడకు ఉపయోగించుకోవడంలో మాత్రం ఆదివాసులు అన్ని రకాలుగా నిరోధించబడ్డారు.

సవరించిన భారత జాతీయ అటవీ విధానం దేశ ప్రధాన అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ఒక కమిషన్ సిఫార్సు చేసింది. ఇంకా సౌలభ్యం కోసం అటవీ భూములన్నిటినీ మూడు రకాలుగా వర్గీకరించాలని కూడా సిఫార్సు చేసింది. అవి



(1) రక్షిత అడవులు

(2) ఉత్పాదక అడవులు

(3) సామాజిక అడవులు

**అటవీ సంరక్షణ చట్టం 1980 :**

వేగంగా తరిగిపోతున్న అటవీ సంపదను కాపాడటమే ఈ చట్టం ప్రధాన లక్ష్యంగా చెప్పబడింది. అడవులు తరిగిపోవడం వలన వాతావరణ సమతుల్యత దెబ్బతిని అనేక అనర్థాలు తలెత్తుతాయి. అటవీ సంరక్షణ ప్రాధాన్యత గుర్తించి, అనర్థాలను నిరోధించడానికి అక్టోబరు, 1980లో ఈ అటవీ సంరక్షణ చట్టాన్ని రూపొందించారు. అటవీ సంరక్షణ నిమిత్తం జారీ చేసిన ఆర్డినెన్సు పార్లమెంటు ఆమోదంతో "అటవీ సంరక్షణ చట్టం 1980" గా వెలువడింది.

దీన్ని అటవీ యాజమాన్య విధానాల చరిత్రలో ప్రముఖమైన సంఘటనగా పేర్కొనాలి. ఎందుకంటే ఏ రిజర్వు ఫారెస్టును, లేదా అందులోని ప్రాంతాలను రిజర్వు ఫారెస్టు పరిధిలోంచి తొలగించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని, అలాగే అటవీ భూములను ఇతర ప్రయోజనాలకు వినియోగించకూడదని ఈ చట్టం స్పష్టం చేసింది. ఇక మీదట రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎవరికి పట్టాలు ఇవ్వడానికి వీల్లేదని, రిజర్వ్ ఫారెస్ట్ భూములపై ఎవరికీ హక్కులు కల్పించడానికి వీల్లేదని కూడా ఈ చట్టం చెబుతోంది. ఈ చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వ అనుమతి లేనిదే ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అటవీ భూములను ఇతర ప్రయోజనాలకు అనుమతించరాదు.

అంటే అడవులను పునరిద్ధరించడానికి, వాటిని అభివృద్ధి చేయడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి వీలుంటుంది. అటవీ భూములను ఇతరత్ర వినియోగించడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. క్లుప్తంగా చెప్పాలంటే గిరిజనులకు అడవులకపై రాయితీలు మినహా ఎటువంటి హక్కులు లేవు.

**ఈ చట్ట పరిధిలోని అంశాలు**

1. రక్షిత అడవులను పట్టా భూములుగా కేటాయించరాదు.
2. అటవీ భూమిలేదా అందులో భాగం అటవీ ప్రయోజనాలకు విరుద్ధంగా వినియోగించరాదు లేదా అనుమతించరాదు.
3. అటవీ భూమిలేదా అందులో భాగం ఏదైనా కౌలు ద్వారా ప్రైవేటు వ్యక్తులకు లేదా, ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలకు కేటాయించరాదు.

4. అటవీ భూమి లేదా అందులోని సహజంగా పెరిగిన చెట్లను తొలగించి తిరిగి వాటిని నాటేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలి.
5. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేనిదే అటవీ ప్రాంతాల్లో మైనింగ్ కార్యకలాపాలను రాష్ట్ర ప్రభుత్వం అనుమతించరాదు.
6. ఈ చట్టాన్ని అతిక్రమించిన వారు, అతిక్రమణను ప్రోత్సహించిన వారు 15 రోజుల జైలు శిక్షకు శిక్షార్హులు.
7. ప్రభుత్వ ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తే లేదా వారి సమ్మతితోనే ఈ చట్టం క్రింద నేరం జరిగినట్లు రుజువుకాబడితే కూడా వారు శిక్షకు భాధ్యులవుతారు.
8. ఈ చట్టం అంశాన్ని అధిగమిస్తూ గిరిజనుల అటవీ భూమి హక్కు గుర్తింపుకు వీలుగా అటవి హక్కుల గుర్తింపు చట్టం 2006 తీసుకురాబడినది.

**జాతీయ అటవీ విధానం 1988 :**

డిసెంబర్ 1988లో పార్లమెంటు నూతన అటవీ విధాన తీర్మానాన్ని ఆమోదించింది. దాంతో 1952లో రూపొందిన అటవీ విధానం రద్దయింది. ఈ విధానం, క్రింది లక్ష్యాలను పేర్కొంది.

1. జీవావరణ, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యత నిచ్చిన తర్వాతనే ఆర్థిక అంశాలతో సహా, ఏ ఇతర అంశాలకైనా ప్రాధాన్యత నివ్వాలి.
2. అడవులను, అటవీ భూభాగాన్ని పూర్తిగా రక్షించాలి.
3. వాటి ఉత్పత్తి సామర్ధ్యాన్నిపెంచి, చిన్న అడవులను వాటి ఉత్పత్తులను రక్షించి, వాటిని పెంచడం ద్వారా ఆదివాసుల ఉనికిని కాపాడాలి.
4. ఆదివాసులకూ, అడవులకూ గల అవినాభావ సంబంధాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆదివాసులను అటవీ అభివృద్ధి, నిర్వహణకు సంబంధించిన ఏజెన్సీలలో, వాటి నిర్వహణలో భాగస్థులు అయ్యేలా చూడాలి.
5. అడవుల సత్వర అభివృద్ధి ద్వారా వారికి లాభసాటి ఉపాధి కలిగేలా చూడాలి.
6. 'పోడు' వ్యవసాయాన్ని నియంత్రించాలి.
7. పరిశ్రమలకు సబ్సీడీపై అటవీ ఉత్పత్తుల సరఫరాను ప్రోత్సాహించరాదు.



**1980 అటవీ సంరక్షణ చట్టంపై చర్చ - పరిశీలన**

వేగంగా తరిగిపోతున్న అటవీ సంపదను కాపాడాలనే ప్రధాన లక్ష్యంతో పార్లమెంటు ఈ అటవీ సంరక్షణ చట్టన్ని 1980లో చేసింది. ఇక మీదట రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎవరికి పట్టాలు ఇవ్వడానికి వీలు లేదని రిజర్వ్ ఫారెస్ట్ భూములపైన ఎవరికి హక్కులు కల్పించడానికి వీలు లేదని ఈ చట్టం చెబుతోంది. ఇంకా ఈ చట్ట ప్రకారం 1980 అక్టోబరు 25 కు ముందు నుండి ఎవరైన నివసిస్తూ లేక సాగుచేసుకుంటూ ఉన్నట్లయితే, ఆ తేదీకి ముందు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి అటవీ భూములపై హక్కుల క్రమబద్ధీకరణ విధానం ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం వారి హక్కును క్రమబద్ధీకరించవచ్చు. అంటే పట్టాలు ఇవ్వవచ్చు. 1980 తర్వాత అడవులలో వ్యవసాయం చేస్తూ ఉన్నా, 1980 అక్టోబరుకు ముందు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అటవీ భూముల హక్కుల క్రమబద్ధీకరణ విధానం లేకపోయినా ఈ చట్ట ప్రకారం ఆయా భూములపై ఆదివాసులకు యాజమాన్య హక్కు ఉండదు. వీరినే చట్టం 'చొరబాటుదారులు' అంటుంది. ఇది అనేక ప్రశ్నలకు దారితీస్తోంది. దీనిపై మరింత అవగాహనకు ఈ క్రింద పేర్కొన్న ప్రశ్నలకు ఇంకొన్ని జోడించి ఆయా అంశాలపై సవివరంగా చర్చించండి.

1. అటవీ సంరక్షణకు, పర్యావరణ సమతుల్యానికి నిజంగా ఏంకావాలి?
2. వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్న ఆదివాసులను తొలగించడమే దీనికి పరిష్కరమా?
3. అటవీ సంరక్షణకు, పర్యావరణ పరిరక్షణకు ఆదివాసులే ఎందుకు త్యాగాలు చేయాలి?
4. ప్రభుత్వ పోరంబోకులలో, బంజర్లలో అడవులను ఎందుకు పెంచకూడదు?
5. ప్రభుత్వం పట్టా ఇవ్వకపోవటం వల్ల పట్టా పొందని ఆదివాసుల పరిస్థితి ఏమిటి?
6. పోడు వ్యవసాయం చేస్తూ పొట్ట పోషించుకునే ఆదివాసుల గతి ఏమిటి?
7. 1980 అక్టోబరు 25కు ముందు వ్యవసాయం చేసుకుంటూ అధికారులకు కేసులకు భయపడి బయటకు వలసపోయినవారి పరిస్థితి ఏమిటి?
8. ప్రభుత్వ విధాన నిర్ణయాల వలన అంటే నీటి పారుదల ప్రాజెక్టుల వల్ల, గనుల త్రవ్వకం వల్ల నిర్వాసితులై కొత్త ప్రాంతాలకు వలసపోయినవారి మాటేమిటి?

## బి.డి.శర్మ నివేదిక:

1987 – 89 కాలంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమిషనర్ బి.డి.శర్మ గారు రిజర్వ్ ఫారెస్టులో ఆదివాసుల భూమి హక్కుపై కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించారు. ఆయన 'చొరబాటు' స్థానంలో 'వివాదం' అన్న మాటను ప్రవేశపెట్టి చట్టబద్ధ పరిష్కార స్థానంలో న్యాయబద్ధమైన పరిష్కారాలు సూచించే ప్రయత్నం చేసారు. ఆ నివేదికను అనుసరించి 1990లో కేంద్ర అటవీ శాఖ ఆరు సర్క్యులర్‌లు జారీ చేసింది. అవి పూర్తి న్యాయం చేయవుగానీ ఆదివాసుల హక్కుల పరిరక్షణ ప్రయత్నం ముందుకు పోవడానికి ఒక ప్రాథమిక భూమికను కల్పిస్తాయి. ఈ నివేదిక అప్పటి పరిస్థితులన్నింటిని పరిశీలించి వ్యాఖ్యానాలు, సూచనలు చేసింది. అడవులపై ఆదివాసుల హక్కులు ఎంత సంక్లిష్టంగా మారాయో అవి తెలియజేస్తున్నాయి.

## నివేదిక స్పష్టపరిచిన అంశాలు

1. 1980కి పూర్వం చాలా రాష్ట్రాలకు అటవీ భూముల ఆక్రమణలను క్రమబద్ధీకరించే విధానం ఒకటి ఉండేది. ఐతే అది పూర్తి అయ్యేలోపలే 1980 చట్టం రావడంతో ఆ విధానం ఆగిపోయింది.
2. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే ఈ విధానం ఉండేది.
3. ఈ విధానం ఉన్న రాష్ట్రాలలో క్రమబద్ధీకరణకు అర్హులుగా గుర్తించడానికి న్యాయబద్ధమైన ప్రమాణాన్ని ఎంచుకున్నాయో లేదో తెలీదు.
4. సాంకేతిక కారణాల వల్ల పట్టా ఇవ్వడానికి వీలులేని భూములు అంటే కొండవాలులోని పోడు వ్యవసాయ భూములు సాగుచేసుకుంటున్నవారి పరిస్థితి ఈ చట్టం వల్ల అగమ్యగోచరమైంది.
5. రిజర్వేషన్ ప్రకటించే నాటికే వ్యవసాయం చేసుకుంటూ, అక్కడే నివసిస్తున్న ప్రజలను చొరబాటుదారులు అనకూడదు. వారిని అడవుల నుంచి తరిమివేయడానికి వీలులేదు.



6. రిజర్వేషన్ ప్రక్రియ సరిగా జరగలేదని రుజువు అయితే దానిని మరలా జరపాలి. కోర్టు జోక్యం అనే పేరుతో ఆపకూడదు.
7. ప్రభుత్వం లీజుకు ఇచ్చిన భూములపై హక్కులను ఆ ప్రజలకే ఇవ్వాలి .
8. ఏ అధికారము హక్కులు లేకుండా అడవిలో భూమిని ఆక్రమించుకొని బతుకు తెరువు పొందుతున్నవారికి న్యాయం చేకూర్చాలి.
9. ఆదివాసుల భూమి హక్కు వివాదం పరిష్కరం అయ్యేంతవరకు వారిని ప్రశాంతంగా అక్కడే బ్రతకనివ్వాలి, సాగుచేసుకోనివ్వాలి, క్రిమినల్ కేసులు పెట్టకూడదు, పెండింగ్ కేసులను వెనక్కి తీసుకోవాలి.
10. ప్రజల హక్కులను పరిగణలోనికి తీసుకోకుండా అటవీ చట్టం క్రింద రిజర్వేషన్ ప్రకటించిన అన్ని కేసులలోని ఆదివాసులను ఎట్టిపరిస్థితిలోను అడవుల నుండి తరిమివేయడానికి వీల్లేదు.

పై అంశాలను స్పష్టం చేస్తూ శర్మగారి నివేదిక అనేక వ్యాఖ్యానాలు చేసింది. అడవులు ప్రజల మనుగడకు భూమిక అనే విషయాన్ని స్పష్టం చేస్తూ ప్రభుత్వాన్ని ఎన్నో కోణాలలో చైతన్యపరిచారు.

ఈ సమస్య చాలా క్లిష్టమైందని, దానికి అనేక కోణాలు ఉన్నాయని కనుక సమస్యను దశల వారిగా పరిష్కరించాలని ఈ నివేదిక తెలియజేసింది. అడవుల పరిరక్షణకు తగు జాగ్రత్తల తీసుకుంటూ ఆదివాసులను అర్థం చేసుకుని వారికి సమాన బాగస్వామ్యము కల్పించాలని ప్రభుత్వ అణచివేత చర్యలను మానుకోవాలని హితవు పలికింది.

ఆదివాసుల భూమి హక్కుల వివాదం పరిష్కారం అయ్యే వరకు వారిని ప్రశాంతంగా అక్కడే బ్రతకనివ్వాలని, భూమిని సాగుచేసుకోనివ్వాలని క్రిమినల్ కేసులు పెట్టకూడదని పెండింగ్ కేసులను వెనక్కి తీసుకోవాలని ఈ నివేదిక కోరింది.

# సర్క్యులర్లు

## శ్రీ బి.డి.శర్మ నివేదికననుసరించి 1990లో కేంద్ర అటవీ శాఖ జారీచేసిన ఆరు సర్క్యులర్‌లు-ముఖ్యాంశాలు

**13-1/90 FP (1)**

1980 అక్టోబర్ 25 కంటె ముందు నుండి రిజర్వ్ ఫారెస్టులో భూమిని అనుభవిస్తూ ఉన్నవారికి ఇది వర్తిస్తుంది. ఆ తేదీ కంటె ముందు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వ్ ఫారెస్ట్‌లోని ఆక్రమణలను క్రమబద్ధం చేసే విధానం ఉండి ఉంటే, ఆ విధానం ప్రకారం వారి ఆక్రమణ క్రమబద్ధం చేయవచ్చు. ఈ కేసులను సమీక్షించడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, అటవీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికార్లతో ఒక కమిటీని వేయాలి.

దీంట్లో రెండు సమస్యలున్నాయి. క్రమబద్ధీకరణ కోరుకుంటున్న అర్జీదారు 25 అక్టోబర్ 1980 కంటె ముందు నుంచీ ఆ భూమిని అనుభవిస్తున్నట్టు రుజువు చేయడానికి ఆ తేదీకి ముందు ఆ అర్జీదారు పైన అటవీ చట్టం కింద కనీసం ఒక్క కేసయినా నమోదయి ఉండాలి! వేరే ఏ ఆధారాలు చెల్లవు. అంతేకాక అప్పటి నుండి ఇప్పటిదాకా వారు ఆ భూమిని అనుభవిస్తూ ఉండాలి. దానిని వారు బీడు పెట్టినట్టయితే వారికి ఈ హక్కు లభించదు.

1980 అక్టోబర్ 25 తరువాత రిజర్వ్ ఫారెస్టు భూమిని ఆక్రమించుకున్న వారికి ఎట్టి పరిస్థితిలోనూ హక్కు కల్పించకూడదు.

ఈ సర్క్యులర్ ప్రకారం మూడు రకాల వివాదాలను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం పునస్సమీక్షించాలి.

(i) రాష్ట్ర అటవీ చట్టం నిర్దేశించిన పద్ధతిని పాటించకుండా ఒక భూభాగాన్ని 'రిజర్వ్ ఫారెస్టుగా భావించబడేది' అని ప్రకటించిన భూమికి సంబంధించిన కేసులు. అయితే ఈ భూమి ఆదివాసీ ప్రాంతానికి చెందినది గానీ మొత్తంగా గిరిజనేతర పేదలు నివసించేది గానీ అయినప్పుడు మాత్రమే ఈ పునస్సమీక్ష చేపట్టాలి. పైగా ఆ ఆదివాసులుగాని, గిరిజనేతర పేదలుగాని ప్రస్తుతం ఆ భూమిని అనుభవిస్తూ ఉండాలి. తమ భూభాగాన్ని రిజర్వ్ ఫారెస్టులో కలిపేసారని నిరాశ చెంది దానిని



వదులుకొని వెళ్లిపోయిన వారి భూములపై ఈ పునస్సమీక్ష జరపనక్కరలేదు. ఏళ్ళ తరబడి 'రిజర్వ్ ఫారెస్టు' అని తప్పుడుగా ప్రకటించిన భూమిని అంటిపెట్టుకొని, కేసులు భరిస్తూ ఉన్న వారికి మాత్రమే ఈ పునస్సమీక్ష జరుగుతుంది.

(ii) తప్పుడు రికార్డులు లేక పట్టాల మీద ఆధారపడి లేదా బాధితులకు తెలియకుండా ఒక భూభాగాన్ని రిజర్వ్ ఫారెస్టుగా ప్రకటించినట్లు రుజువు చేసే ప్రాథమిక ఆధారాలున్నట్టయితే ఆ ప్రకటనను పునస్సమీక్షించాలి. ఇది కూడా ఆ బాధితులు ఆ భూమిని విడిచిపెట్టి పోకుండా ఉంటేనే. ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకుందని దానిని విడిచిపెట్టి వెళ్లిపోయి ఉంటే పునస్సమీక్ష జరపనక్కరలేదు.

(iii) ఒక భూభాగాన్ని రిజర్వ్ ఫారెస్టుగా ప్రకటించడానికి జరగవలసిన ప్రక్రియ పూర్తయిపోయి చాలా కాలమైనా ఇంకా తుది ప్రకటన వెలువడని సందర్భాలలో కూడ పునస్సమీక్ష చేయాలి. అయితే ఆ బాధితులు ఇంకా ఆ భూమిమీద ఉన్నట్టయితేనే ఈ పునస్సమీక్ష చేపట్టాలి.

ఈ మూడు సందర్భాలలోనూ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం పునస్సమీక్ష జరపవచ్చు. పునస్సమీక్ష ఫలితంగా రిజర్వ్ ఫారెస్టుగా ప్రకటించిన భూమిని ప్రజలకు అప్పగించేటట్టయితే ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వేరొకచోట భూమిని అటవీ శాఖకు అప్పగించవలసి ఉంటుంది.

**13-1/90 FP (3)**

అడవి భూములలో ప్రభుత్వమే రైతులకు లీజు, అసైన్‌మెంట్, వంటి రూపాల్లో పట్టాలు ఇచ్చినప్పటికీ, అటవీ శాఖ వీటిపై వివాదం లేవదీయడం వల్ల రైతులకు సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఈ రకమైన పట్టాలన్నిటి గురించీ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష జరపాలనీ, ఆ పట్టాలు ఇచ్చిన అధికారికి తగిన అధికారం ఉందా లేదా అని పరిశీలించాలనీ చెబుతోంది. ఆ పట్టాలు పొందినవారు ఆదివాసులు లేక గ్రామీణ పేదలు అయిన పక్షంలో, అవి వ్యక్తులకిచ్చిన పట్టాలయినా, సమిష్టిగా ఇచ్చినవయినా వాటిని గౌరవించాలనీ ప్రభుత్వశాఖలు మధ్య కొట్లాటలకు ఆ ప్రజలను బలిపెట్టకూడదనీ చెప్పింది. అయితే ఆ ప్రజలు ఇంకా ఆ భూమిని అనుభవిస్తూ

ఉన్నట్టయితేనే ఇది వర్తిస్తుంది. అది లీజుకిచ్చిన భూమి అయినట్టయితే, ఆ లీజు గడువు తీరిపోయినట్టయితే ఇది వర్తించదు.

1980కి పూర్వం రాష్ట్ర ప్రభుత్వం లీజుకు ఇచ్చి లీజు పొడిగించని భూమి కేసుల్లో లీజును పొడిగించే ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ఉన్నట్టయితే తగు ప్రతిపాదన రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపించాలి. దానితోబాటు వేరే ఎక్కడయినా అంతే భూమిని రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖకు అప్పగించవలసి ఉంటుంది.

**13-1/90 FP (4)**

అడవుల్లో అటవీశాఖ కల్పించే పని అదివాసులకు ఒక ముఖ్య జీవనాధారం. అందులో మధ్యవర్తులను తొలగించాలన్నది ఈ సర్క్యులర్ ప్రధాన లక్ష్యం. కాంట్రాక్టర్ల స్థానంలో ఆదివాసీ సహకార సంఘాలను, కార్మిక సహకార సంఘాలను, ప్రభుత్వ సంస్థలను నియమించాలని అంటూ ఈ సర్క్యులర్ ఈ క్రింది ఆదేశాలు జారీచేసింది.

1. స్థానిక ఆదివాసీ కార్మికులు అందుబాట్లో ఉన్నట్టయితే బయటి కార్మికులను తీసుకురాకూడదు.
2. బయటి నుంచి తీసుకొచ్చే కార్మికులను కాంట్రాక్టర్ల ద్వారా నియమించకూడదు.
3. కార్మికులు తక్కువగా ఉన్నట్టయితే ఆదివాసీ సహకార సంఘాల ద్వారా పనిచేయించాలి.
4. దిన వేతనం నిర్ణయించడానికి అటవీశాఖ నియమించే వేతన బోర్డులో గిరిజన సంక్షేమశాఖ ప్రతినిధి ఒకరు ఉండాలి.
5. పీస్ రేట్ వేతనం ఇచ్చేటట్టయితే దాని ప్రమాణాలు నిర్ధారించడానికి వివరమైన విశ్లేషణ చేపట్టాలి.
6. పని ఎవరి ద్వారా చేసినా అందరూ ఒకేరకమైన పనికి ఒకే వేతనం ఇచ్చేటట్టు చూడాలి.
7. అడవిలో చేసే పనికి అటవీ శాఖ, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ కనీస వేతనాల చట్టాన్ని అనుసరించాలి.

**13-1/90 FP (5)**

25 ఏళ్లకు పైబడి అడవిలో ఉంటూ అటవీ గ్రామంగా గానీ, రెవెన్యూ గ్రామంగా గానీ గుర్తింపు పొందని ఆవాసాల విషయంలో వాటిలో నివసిస్తున్న ప్రజలతో ఏదో ఒక సామరస్య పూర్వకమైన ఒడంబడిక చేసుకోవాలి.



కొత్తగా అడవిలో వ్యవసాయం కోసం చొరబడి గుడిసెలు వేసుకున్న వారయినట్టయితే, ఒకవేళ వారి వ్యవసాయ భూములకు పట్టాలు ఇచ్చేటట్టయితే వారి గుడిసెలకు కూడ పట్టాలు ఇవ్వవచ్చు.

పై రెండు కోవలకూ చెందని వారిని అడవుల నుంచి తొలగించి వేయాలి. అయితే వారు ఆదివాసులయినట్టయితే వారికి అడవి బయట ప్రభుత్వ భూమిలో పునరావాసం కల్పించాలి.

అయితే అడవులలో నివాస హక్కులు ఎప్పుడు కల్పించినా ఆ మేరకు వేరేచోట ఆ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖకు భూమిని కేటాయించాలి.

**13-1/90 FP (6)**

ఇది అడవి జంతువుల దాడివల్ల జరిగిన ప్రాణనష్టానికీ ఆస్తి నష్టానికీ నష్టపరిహారం కల్పించే ఆదేశం.

అడవులలోనూ అడవుల పరిసరాలలోనూ నివసించే ప్రజలు, వారి ఆస్తులు వన్యమృగాల దాడికి గురయిన సందర్భాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నష్టపరిహారం ఒకే రకంగా లేదని ఈ సర్క్యులర్ గుర్తించింది. ఇలాంటి ఒక్కో మరణానికి ఒరిస్సాలో 2000, బీహార్‌లో 20,000 ఇస్తున్నారని గుర్తించింది. మృతుల కుటుంబాల జీవనానికి కలిగిన నష్టాన్ని పూరించే విధంగా నష్టపరిహారం ఉండాలని అంటూ ఈ సర్క్యులర్ ఈ క్రింది సూత్రాలను ఆదేశించింది.

1. వన్యమృగాల దాడిలో చనిపోయినా, శాశ్వతంగా అశక్తులయినా 20,000 రూపాయిలు నష్టపరిహారం ఇవ్వాలి.
2. తీవ్రంగా గాయపడినట్టయితే అందులో మూడవ వంతు ఇవ్వాలి.
3. స్వల్ప గాయమయితే చికిత్సకు అయిన ఖర్చు ఇవ్వాలి.
4. పశువులు చనిపోయినట్టయితే వాటి మార్కెట్ ధర కట్టి చెల్లించాలి.
5. ఇళ్లు, పంటలు నాశనమయితే నష్టాన్ని అంచనా వేసి చెల్లించాలి. ఈ నష్టపరిహార మొత్తన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలని కూడ సర్క్యులర్ చెబుతోంది.

**లోపాలు:-**

29వ యస్.సి., యస్.టి., కమీషనర్ రిపోర్టు నుంచి పుట్టిన ఈ సర్క్యులర్లలో కొన్ని లోపాలున్నాయి. వీలయినంత వరకు అడవులలోని ఆదివాసులకు హక్కులను కల్పించాలని లేనిపక్షంలో పునరావాసం కల్పించిన తర్వాతే వారిని అడవినుండి తొలగించాలని రిపోర్టు సూచించగా ఈ విషయంలో ఈ సర్క్యులర్‌లు కఠినమైన షరతులు పెట్టాయి. పునరావాసం ఆగిపోకుండా అర్హత లేని కేసుల్లోని ఆదివాసులను అడవులనుండి వెంటనే తొలగించాలని సూచిస్తున్నాయి.

ఇన్ని లోపాలు ఉన్నప్పటికి 'ఇక మీదట ఎవరికి రిజర్వ్ ఫారెస్టులలో భూమిమీద హక్కులు కల్పించడానికి వీలు లేదు' అన్న 1980 నాటి అటవీ సంరక్షణ చట్టానికి బదులుగా ఆదివాసులు మళ్లీ అడవులలో పట్టా పొందే హక్కుకు అవకాశం ఇవ్వడమే వీటి ప్రాధాన్యతకు కారణం.

**బహుగుణ సర్క్యులర్:-**

రిజర్వ్ ఫారెస్టుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం పై వేసిన ఒక దావాను పురస్కరించుకుని కేంద్ర అటవీ శాఖ తరుపున బహుగుణ జారీ చేసిన సర్క్యులర్ ఆదివాసుల హక్కుల విషయంలో కఠినమైన మార్పులను ప్రతిపాదించింది. దీని ప్రకారం ప్రధానంగా క్రమబద్ధీకరణకు అర్హులుకాని 'చొరబాటు' దారులందరిని 2002 సెప్టెంబర్ 30లోగా తొలగించాలి. ఈ సర్క్యులర్ ఫలితంగా మహరాష్ట్ర లాంటి ప్రాంతాలలో ఆదివాసులు బలవంతంగా బయటకు నెట్టబడ్డారు.

**ఎంపవర్‌మెంట్ కమిటీ:-**

దీని పిదప సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్‌మెంట్ కమిటీ కేంద్ర సర్క్యులర్‌కు బలం చేకూర్చుతూ మరికొన్ని సూచనలు చేసింది. అయితే ఈ నివేదికను సుప్రీంకోర్టు ఇంకా ఆమోదించలేదు. అలాగే 2002 సెప్టెంబర్ 30లోపల అడవులన్నీ ఖాళీచేయడం సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పడంవల్ల ప్రస్తుతానికి ఈ సమస్య తొలగిపోయినట్టే.



# ఆంధ్రప్రదేశ్‌లోని అటవీ చట్టాలు

దేశ స్వాతంత్ర్యానంతరం ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967లో ప్రవేశపెట్టబడింది. ప్రస్తుతమున్న ఈ చట్టం 15-4-1967న అమలుల్లోనికి వచ్చింది. కాగా రాష్ట్ర షెడ్యూల్డు ప్రాంతాలకు ఈ చట్టాన్ని వర్తింపచేస్తూ 17-11-1977లో ప్రభుత్వం నోటిఫికేషను జారీ చేసింది. రక్షిత అటవీ ప్రాంతాలలో కూడా ప్రజలు అటవీ వినియోగాన్ని నియంత్రిస్తూ ఎన్నో నియమాలు రూపొందించారు. రక్షిత అటవీ వినియోగాన్ని క్రమబద్ధీకరిస్తూ 1970లో ఆంధ్రప్రదేశ్ రక్షిత అటవీనియమాలను ప్రభుత్వం రూపొందించింది. గిరిజనులకు హక్కులు మినహా కొన్ని రాయితీలు మాత్రం కల్పిస్తూ ఈ నియమాలు రూపొందించారు. అవి

1. గిరిజనులు తగిన సీనరేజిచార్జి చెల్లించి తమ గృహ, వ్యవసాయ అవసరాలు కొరకు కలప, వెదురు ఇంకా
   అటవీ ఉత్పతులను రక్షిత అటవీ ప్రాంతాలనుండి సేకరించుకోవచ్చు.
2. ఎటువంటి రుసుము చెల్లించకుండా గిరిజనులు వారి పశువులను రక్షిత అటవీ ప్రాంతాలలో మేపుకోవచ్చు.
3. రేంజరు నుండి సీనరేజి పర్మిట్లు పొందాలి. రేంజరు ఏకారణంతోనైనా నిరాకరిస్తే డివిజనల్ అటవీ శాఖాధికారికి విన్నవించుకోవచ్చు.

గిరిజనులు అటవీ ప్రాంతాలలో సేకరించిన చిన్న తరహా అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు గిరిజన సహకార సంస్థకు గుత్తాధిపత్యపు హక్కు కల్పిస్తూ ప్రభుత్వం 1979లో మరికొన్ని నిబంధనలు రూపొందించింది. 1980 నుండి ఈ నిబంధనలు అమలుల్లోనికి వచ్చాయి. ఈ నిబంధనలు షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీ రాజ్ చట్టంలో పేర్కొన్న గ్రామసభ అధికారాలకు భిన్నంగా ఉన్నాయి.

# అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006

### 1. చట్టం ఎప్పడు అమలులోకి వచ్చింది?

షెడ్యూల్డు తెగల, ఇతర సంప్రదాయ అటవీ నివాసితుల (అటవీ హక్కు గుర్తింపు) చట్టం 2006 చట్టం 31-12-2007న అమలులోకి వచ్చింది. చట్టం కింద పేర్కొనబడిన నియమాలు జనవరి 1, 2008న అమలులోకి వచ్చాయి.

### 2. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఉద్దేశ్యంఏమిటి?

ఏన్నో ఏండ్లుగా అటవీ ప్రాంతాలలో ఆదివాసీలు, ఇతర సంప్రదాయక అటవీ నివాసితులు జీవిస్తున్నారు. అటవీ ప్రాంతాలలో ఆవాసాలు ఏర్పర్చుకొని అటవీ భూమి సాగుచేసుకుంటూ, అటవీ ఫలసాయ సేకరణతో జీవనోపాధి సాగిస్తున్నారు. అడవులలో ఉండే జలాశయాలలో చేపలు పట్టుకొని జీవనోపాధి పొందుతున్నారు. సాంప్రదాయకంగా మరికొందరు సంచార జీవనం గడుపుతూ, పచ్చికబయళ్ళు వినియోగించుకొని పశువులు పెంపకం చేపట్టి జీవిస్తున్నారు. అలా జీవించే వారి అటవీ వాసుల హక్కుల గుర్తింపు, రికార్డులలో నమోదు, హక్కుపత్రాలు పొందడానికి చట్టం వీలు కల్పిస్తుంది. ఆదివాసీల అటవీ హక్కు గుర్తించడంలో ప్రభుత్వాలు చారిత్రిక అన్యాయానికి గురిచేసాయి. ప్రజల ఆందోళనలు ఫలితంగా అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రభుత్వం తీసుకువచ్చింది.

### 3. ఎవరి అటవీ హక్కులు గుర్తిస్తారు?

అటవీ ప్రాంతాలలో నివశిస్తూ అటవీ భూములు, వనరులపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న ఆదివాసులు మరియు సంప్రదాయక అటవీ నివాసితుల హక్కులు గుర్తించబడతాయి.

### 4. షెడ్యూల్డు ప్రాంతాల్లో సంప్రదాయక అటవీ నివాసితులు (ఆదివాసేతరులు) అటవీ భూమిపై హక్కుపొందగలరా?

షెడ్యూల్డు ప్రాంతాల్లో గిరిజన భూమి హక్కుల పరిరక్షణ చట్టం 1/70 కింద ఆదివాసులు భూమి హక్కులు మాత్రమే గుర్తించబడతాయి. 1/70 రెగ్యులేషన్ రాజ్యాంగం ఐదవ షెడ్యూలు కింద తీసుకురాబడినది. అందుకారణంగా అటవీ



హక్కుల గుర్తింపు చట్టం కల్పిస్తున్న సంప్రదాయక అటవీ నివాసితుల (గిరిజనేతరుల) హక్కును 1/70 రెగ్యులేషన్ కింద పేర్కొన్న ఆదివాసుల భూమి హక్కును అధిగమించలేదు. అటవీ హక్కు గుర్తింపు చట్టం కూడా ప్రస్తుతం అమలులో ఉన్న ఇతర చట్టాల నియమాలకు అదనంగానే తీసుకురాబడిందని పేర్కొన్నది. ఇతర చట్టాలలో పేర్కొన్న ఆదివాసీల హక్కులకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం విరుద్ధం కాదని విస్పష్టంగా పేర్కొనబడింది. షెడ్యూలు ప్రాంతాల్లో మినహాయించి ఇతర ప్రాంతాలలో ఇతర సంప్రదాయక అటవీ నివాసితుల (గిరిజనేతరులు) అటవీ హక్కులు పొందవచ్చు.

## చట్టం గుర్తిస్తున్న అటవీ హక్కులు

### 5. చట్టం గుర్తిస్తున్న అటవీ హక్కులు ఏమిటి?

❖ అడవులలో నివశిస్తున్న ఆదివాసులు, ఇతర సంప్రదాయక అటవీ వాసుల వ్యక్తిగత లేదా ఉమ్మడి ఆధీనంలో ఉన్న అటవీ భూములపై సాగుహక్కు.

❖ గతంలో రాచరిక, సంస్థానాధీశుల, జమిందారీ పాలనలో ఉన్న ప్రజల సమిష్టి అటవీ వనరుల వినియోగపు 'నిస్తార్' వంటి హక్కులు.

❖ గ్రామ పరిధిలోపల, బయట లభించే సంప్రదాయక చిన్నతరహా అటవీ ఉత్పత్తుల సేకరణ, వినియోగం, అమ్ముకొనే యాజమాన్యపు హక్కు. చిన్న తరహా అటవీ ఉత్పత్తులు అంటే వెదురు, చిన్న చిన్న పొదలు, కట్టెలు, పిలకలు, టస్సర్, పట్టుపురుగు, తేనె, మైనం, లక్క, బీడీ ఆకు, ఔషద మొక్కలు, వేర్లు, దుంపలు, మరియు అటవీ మొక్కలు. చిన్న తరహా అటవీ ఉత్పత్తులను జీవనోపాధి కోసం సైకిళ్ళు, లాగుడు బండ్లు, తలమోపుతో తరలించుకోవచ్చు.

❖ అటవీ ప్రాంతంలో ఉండే జలాశయాలలో చేపలు పట్టుకునే హక్కు, సంచార జాతులు, అలాగే అడవుల్లో సంప్రదాయకంగా పశువులు మేపుకొని జీవించే ఇతర జాతులు అటవీ వనరుల ఫలసాయం పొందే హక్కు

- సమస్యాత్మక ఆదివాసీ జాతులు (పి.వి.టి.జి) మరియు పురాతన వ్యవసాయం చేసుకొని జీవించే ఆదివాసుల ఆవాసాల హక్కు
- ఏ పేరుతో పేర్కొన్నప్పటికీ వివాదాస్పదంగా పేర్కొనబడుతున్న అన్ని అటవీ వివాదాస్పద భూములపై అటవీ హక్కుల గుర్తింపు పొందే హక్కు.
- గతంలో ప్రభుత్వం అటవీ భూములపై మంజూరు చేసిన డి.పట్టాలు, కౌలు, ఇతర గ్రాంటులు రూపంలో ఉన్న ఉత్తర్వులను హక్కు పత్రాలు(టైటిల్ డీడ్స్)గా మార్చుకొనే హక్కు
- అటవీ ప్రాంతాలలో స్థిర నివాసం ఏర్పర్చుకొని జీవిస్తున్న, సర్వేకాబడని మరియు ఇతర అటవీ గ్రామాల్లో ఉన్న ఆవాసాలను రెవిన్యూ గ్రామాలుగా మార్చుకొనే హక్కు
- సుస్థిర అటవీ వనరుల వినియోగం కోసం సంప్రదాయికంగా ప్రజల సమిష్ఠి అటవీ వనరుల సంరక్షణ హక్కు.
- రాష్ట్ర చట్టాలు లేదా జిల్లా, ప్రాంత స్వయం పాలిత సంఘాలు గుర్తించిన గిరిజనుల హక్కులు లేదా ఆయా రాష్ట్రాల గిరిజన సంప్రదాయక నియమాల కింద సమ్మతించబడిన అటవీ హక్కులు.
- జీవ వైవిధ్యం, సాంస్కృతిక వైవిధ్యంకు సంబంధించిన ప్రజల సంప్రదాయక విజ్ఞానం, మేధోసంపత్తి హక్కు
- పైన పేర్కొన్న హక్కులేకాకుండా సంప్రదాయక ఆచారంగా అనుభవిస్తున్న ఆదివాసీలు లేదా ఇతర సంప్రదాయిక అటవీ నివాసితుల అటవీ వినియోగపు హక్కు. అయితే వన్యప్రాణుల సంప్రదాయక వేట, వాటికి సంబంధించిన శరీర ఆవయవాల వేరుచేయడానికి అనుమతించబడవు.
- డిసెంబరు 13, 2005 ముందు అటవీ భూమి నుంచి నిర్వాసిత్వానికి గురిచేయబడిన లేదా చట్టవ్యతిరేకంగా తొలగించబడి ఎటువంటి న్యాయ పర హక్కులు లేదా పునరావాసం ప్యాకేజి పొందని ఆదివాసుల, ఇతర సంప్రదాయ అటవీ నివాసితుల ప్రత్యామ్నాయ భూమితో పాటు పునరావాసం పొందే హక్కు



### 6. అటవీ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు చేపట్టే వీలుందా?

అటవీ సంరక్షణ చట్టం 1980 కింద అటవీ భూములను అటవేతర ప్రయోజనాలకు వినియోగించరాదు. ఈ నియామాలను అధిగమిస్తు ఈచట్టం ఒక హెక్టారు అటవీ భూమిలో 75 చెట్లకుమించి తొలగించకుండా ఆ అటవీ భూమిలో అభివృద్ధి కోసం మౌలికసదుపాయాల కల్పనకు అనుమతిస్తుంది.

### 7. మౌలిక సదుపాయాలు (బడి, ఆసుపత్రి, ఇతరములు) ఏర్పాటులో ఎవరి నిర్ణయం కీలకం?

అటవీ భూములలో మౌలిక సదుపాయ నిర్మాణాలు కల్పించే విషయంలో ఆ ప్రాంత గ్రామసభల సిఫార్సులు అవసరం.

### 8. ఆదివాసులు అంటే ఎవరు?

ఆయా రాష్ట్రాలలో నోటిఫైచేయబడ్డ షెడ్యూల్డు జాతులవారు.

### 9. సంప్రదాయ అటవీ నివాసితులు అంటే ఎవరు?

డిసెంబరు 13, 2005 నాటికి అడవులలో 75 సంవత్సరాలుగా నివశిస్తూ అడవులపై ఆదారపడి జీవనోపాధి పొందుతున్నవారు. అంటే డిసెంబర్ 13, 1930కి పూర్వం నుంచి అటవీ ప్రాంతాల్లో నివసించి ఉండాలి.

### 10. ఈ చట్టం అటవీ హక్కుల గుర్తించాలంటే ఏ తేదీకి అడవుల వినియోగం ఉందని సాక్ష్యంచూపాలి?

డిసెంబరు 13, 2005 నాటికి అటవీ భూముల వినియోగం ఉందని చెప్పడానికి తగిన సాక్ష్యం చూపాలి.

### 11. ఏయే భూములు అటవీ భూములుగా చెప్పవచ్చు?

ఇప్పటివరకు వర్గీకరించని, సరిహద్దులు గుర్తించని అడవులు, రక్షిత, రిజర్వుడు అడవులు, అడవులుగా పేర్కొనబడుతున్న అటవీ భూములు, అభయారణ్యాలు, మరియు జాతీయ పార్కులు అన్నీ అటవీ భూములుగా ఈ చట్టం కింద భావించబడతాయి.

**12. అభయారణ్యాలు, జాతీయ పార్కులు అటవీ నివాసితుల అటవీ హక్కుల గుర్తింపుకు వీలుంటుందా?**

అభయారణ్యాలు, జాతీయ పార్కులలో అటవీ నివాసుల హక్కు గుర్తింపు విషయంలో ప్రత్యేక విధానం ఉంది. అటవీ నివాసితుల ఆవాసం, వారి అటవీ వినియోగం వన్యప్రాణుల మనుగడకు దెబ్బతీసే ప్రమాదం లేదని ప్రభుత్వం భావించినప్పుడు వారి హక్కులు గుర్తించబడతాయి. వన్యప్రాణి అభయారణ్యవాసుల సహజీవనం వీలుండని పరిస్థితులలో గ్రామ సభ సమ్మతితో అటవీ వాసులకు పునరావాసం ప్రభుత్వం కల్పించాలి. పునరావాసం, భూమి వంటి సదుపాయాలు కల్పించనంత వరకు పునస్థీకరణ జరపడానికి వీలులేదు.

**13. అటవీ భూములపై ప్రభుత్వం ఇచ్చే హక్కు ఏరూపంలో ఉంటుంది?**

భూమి అన్యాక్రాంతానికి వీలుండని విధంగా హక్కు పత్రాలు మంజూరు చేయబడతాయి. అటవీ భూమి హక్కు పత్రాలు భార్య, భర్తలు ఇరువురిపేర ఇవ్వబడతాయి. కుటుంబంలో ఒకే సభ్యులు ఉంటే వారిపేరు ఇవ్వబడతాయి. భూమిపై వారసత్వపు ఆస్థిహక్కు వస్తుంది. హక్కుదార్లకు వారసులు లేనప్పుడు సమీప బంధువులకు ఆ భూమిపై హక్కు లభిస్తుంది.

**14. అటవీ భూముల హక్కు గుర్తింపు ప్రక్రియ చాలా కాలం పట్టవచ్చు. ఈలోగా అటవీ శాఖ ప్రజలను తొలగిస్తే?**

అడవులలో నివశిస్తున్న ఆదివాసులు, ఇతర సంప్రదాయక అటవీ వాసుల హక్కుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అటవీ భూములు అధీనంనుంచి తొలగించడానికి వీలులేదు. వారి అటవీ హక్కు వినియోగంలో అటవీ శాఖ జోక్యం చేసుకోకూడదు.

**15. ఎన్ని హెక్టార్ల అటవీ భూమి హక్కు గుర్తింపు పొందవచ్చు?**

వ్యక్తులు లేదా కుటుంబం లేదా ప్రజల ఆధీనంలో ఉన్న భూమి హక్కు గుర్తింపు నాలుగు హెక్టార్ల వరకు గరిష్ఠ పరిమితం చేయబడింది. నాలుగు హెక్టార్లు అంటే సుమారు 10 ఎకరాలు.



**16. గతంలో ప్రభుత్వ ప్రాజెక్టులవల్ల నిర్వాసిత్వానికి, భూమి కోల్పోయినవారి హక్కులు ఏమిటి?**

ఎటువంటి భూమి పరిహారం చెల్లించకుండా, ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమి, ఆ సేకరణ నాటినుండి ఐదేండ్లవరకు ఎటువంటి ప్రయోజనానికి వినియోగించలేదని, ఆ భూమి తమదని ఆవాసాలు, మరియు సాగు నుంచి తొలగించి ఎటువంటి భూమి పరిహారం ప్రభుత్వం చెల్లించలేదని నిరూపించే భూమి హక్కు ఆదివాసులు, ఇతర సంప్రదాయక అటవీ నివాసితులకు ఉంటుంది.

**17. అటవీ హక్కుదార్ల బాధ్యతలు ఏమిటి?**

- వణ్యప్రాణి, అడవులు మరియు జీవవైవిధ్యం కాపాడటం.
- అటవీ నివాస పరివాహక ప్రాంతాలు, నీటి వనరులు, మరియు ఇతర సున్నిత జీవావరణ ప్రాంతాల పరిరక్షణ.
- ఆదివాసుల ఇతర సంప్రదాయ అటవీ నివాసితుల ఆవాసాలను వారి సాంస్కృతిక, సహజ వారసత్వం విచ్ఛిన్నంకాకుండా చూసుకునే బాధ్యత.
- ప్రజల అటవీ వనరుల వినియోగం క్రమబద్ధీకరణ మరియు వణ్యప్రాణి, అడవులు, జీవవైవిధ్యం దెబ్బతినకుండా ఉండేలా గ్రామసభ నిర్ణయం తీసుకునేలా చూడడం.

## అటవీ హక్కుల నిర్ధారణలో కమిటీల పాత్ర

**18. అటవీ హక్కుల గుర్తింపు విషయంలో కమిటీల పాత్ర ఏమిటి?**

అటవీ హక్కుల గుర్తింపు ప్రక్రియలో ప్రధానంగా గ్రామసభ నిర్ణయం కీలకం, అటవీ హక్కుల కమిటీ, సబ్ డివిజనల్ కమిటీ, జిల్లాస్థాయి కమిటీ, రాష్ట్ర పర్యవేక్షక కమిటీ అని పిలువబడే కమిటీలు ఉంటాయి. అటవీ హక్కుల కమిటీ గ్రామసభకు సహాయపడే కమిటీ. కమిటీకి నిర్ణయాధికారం ఉండదు. సబ్ డివిజనల్ కమిటీ. ఆపైన జిల్లాస్థాయి కమిటీలు అటవీ హక్కుల గుర్తింపు విషయంలో నిర్ణయాధికారం కలిగి ఉంటాయి. రాష్ట్ర పర్యవేక్షక కమిటీ చట్టం అమలు విషయంలో పర్యవేక్షణ

బాధ్యతే ఉంటుంది. హక్కుల గుర్తింపు ప్రక్రియపూర్తయిన తర్వాత జిల్లాస్థాయి కమిటీలు అటవీ హక్కుదార్లకు పత్రాలు మంజూరు చేస్తాయి.

### 19. గ్రామసభ అంటే ఏమిటి?

షెడ్యూల్డు ప్రాంతాల్లో అమలులో ఉన్న పెసాచట్టం (షెడ్యూల్డు ప్రాంత పంచాయితీరాజ్ చట్టం 1996) కింద పేర్కొనబడిన గ్రామసభ. అదే ఇతర ప్రాంతాల్లో అయితే రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టం కింద పేర్కొనబడిన గ్రామానికి చెందిన గ్రామసభ. షెడ్యూల్డు ప్రాంత పంచాయితీరాజ్ చట్టం ప్రకారం గ్రామం అంటే ఆవాసాలు, ఆవాసాలగుంపు, శివారు గ్రామాలు, కూడా గ్రామాలుగా పరిగణించబడతాయి. అయితే మన రాష్ట్రంలో పెసా చట్టం 1998లో తీసుకురాబడింది. చట్టం కింద ఇంకా గ్రామసభలు ప్రకటించలేదు.

### 20. గ్రామసభను ఎవరు నిర్వహిస్తారు?

'గ్రామపంచాయితీ' గ్రామసభను నిర్వహించాలి. షెడ్యూల్డ్ ప్రాంతాంగ పెసా చట్టం కింద ఏర్పర్చిన గ్రామ సభ్యులు, గ్రామ సభ నిర్వహిస్తాయి.

### 21. గ్రామసభ అటవీ హక్కుల గుర్తింపుకు ఎవరిని వినియోగిస్తుంది?

గ్రామసభ సభ్యులనుంచి అటవీ హక్కుల కమిటీ సభ్యులను గ్రామసభ ఎంపిక చేస్తుంది. 'అటవీ హక్కుల కమిటీ' కనీసం 10 మంది నుంచి గరిష్ఠంగా 15 వరకు సభ్యులు ఉండవచ్చు. కమిటీ సభ్యులతో 1/3 వంతు గిరిజనులు ఉండాలి. ఆసభ్యులలో 1/3 వంతు గిరిజన మహిళలకు అవకాశం కల్పించాలి. ఎస్.టిలు లేని పక్షంలో కనీసం 1/3 వంతు మహిళలకు అవకాశం కల్పించాలి. అటవీ హక్కుల కమిటీకి ఒక అధ్యక్షులు, మరియు సెక్రటరీ ఉండాలి. అటవీ హక్కుల కమిటీసభ్యుల అటవీ హక్కు గుర్తింపు ప్రక్రియజరుగుతున్నపుడు ఆ కమిటీ సభ్యులు పాల్గొనరాదు.

### 22. గ్రామసభ విధులు నిర్వర్తించడంలో బాధ్యత ఎవరిది?

గ్రామసభ విధులు నిర్వర్తించడంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి 'గ్రామసభ'కు కూడా కార్యదర్శిగా వ్యవహరిస్తారు.



### 23. గ్రామసభ విధులు ఏమిటి?

- అటవీ హక్కుల స్వభావం, విస్తీర్ణ నిర్ధారణ ప్రక్రియలో క్లయిమ్(అర్జీ)లు స్వీకరణ, విచారణ చేయడం.
- హక్కుల కోరే వారి జాబితా తయారు చేసి రిజిస్టర్ నిర్వహించడం.
- అటవీ హక్కుల కోరే వ్యక్తులకు, సంబందిత అధికార్లకు తగిన అవకాశం ఇచ్చి అటవీ హక్కుల గుర్తింపు క్లయిమ్స్ తీర్మానం ఆమోదించి సబ్‌డివిజనల్ కమిటీకి పంపడం.
- నిర్వాసితుల పునరావాసం ప్యాకేజీను పరిశీలించి తగు తీర్మాణాలు ఆమోదించడం
- వన్యప్రాణి, అడవులు, మరియు జీవవైవిధ్యం కాపాడటానికి తగు పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం.

### 24. గ్రామసభ నిర్వహణకు కోరం ఎంత ఉండాలి?

గ్రామసభ సమావేశానికి 2/3 వంతు సభ్యులు హాజరు తక్కువకాకుండా ఉండాలి.

### 25. గిరిజ, గిరిజనేతర ప్రజలు ఉండే గ్రామాలలో గిరిజనుల ప్రాధాన్యత ఏమిటి?

ఏదైనా గ్రామంలో గిరిజన, గిరిజనేతరులు నివశిస్తున్నపుడు ఎస్.టి.లకు, సమస్యాత్మక ఆదిమవాస జాతులకు (పి.వి.టి.జి) మరియు పురాతన వ్యవసాయాధారిత వర్గ ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి.

### 26. సబ్ డివిజనల్ కమిటీలు ఎవరు సభ్యులుగా ఉంటారు?

సబ్‌డివిజనల్ కమిటీలో మండల ప్రజా పరిషత్ సభ్యుల నుంచి జిల్లా పరిషత్ నియమించిన ముగ్గురు సభ్యులు ఉంటారు. వారిలో ఇద్దరు అటవీ ప్రాంతాలలో నివసించే ఎస్.టిలు ఉండాలి. ఎస్.టిలు లేని పక్షంలో ఇద్దరు ఇతర సంప్రదాయక

అటవీ నివాసితులు, ఒక మహిళా సభ్యురాలు ఉండాలి. వీరితో పాటు సబ్ డివిజనల్ అటవీ శాఖాధికారి సభ్యులుగా ఉంటారు. సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి ఆర్.డి.ఒ./సబ్‌కలెక్టర్ అధ్యక్షులుగా ఉంటారు. ఐ.టి.డి.ఏలు ఉన్న ప్రాంతాలకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి (డి.టి.డబ్ల్యు.ఒ), ఐ.టి.డి.ఎలు లేని జిల్లాలలో అసిస్టెంట్ గిరిజన సంక్షేమశాఖాధికారి మెంబర్ సెక్రటరీగా ఉంటారు.

## 27. సబ్ డివిజనల్ కమిటీ ముఖ్య విధులు ఏమిటి?

- గ్రామసభ, అటవీ హక్కుదార్లకు, వన్యప్రాణి, అడవుల, జీవవైవిధ్య బాధ్యతలకు సంబంధించిన సమాచారం ఇవ్వడం.
- అడవుల, రెవిన్యూ శాఖల చిత్రపటాలు/మ్యాపులు, ఓటర్ల జాబితాలు గ్రామసభలకు, అటవీ హక్కుల కమిటీకి అందజేయడం.
- సంబంధిత గ్రామసభల తీర్మాణాలు సంకలనం చేయడం.
- గ్రామసభలు రూపొందించిన మ్యాపులు, వివరాలు ఏకీకృతం చేయడం.
- గ్రామసభ తీర్మాణాలు, మ్యాపులు వాస్తవికత పరిశీలన చేయడం.
- అటవీ హక్కుల స్వభావం, విస్తీర్ణానికి సంబంధించిన గ్రామసభల వివాదాల విచారణ, తీర్పులు ఇవ్వడం.
- గ్రామసభల తీర్మాణాలు విభేదించే వారి పిటీషన్లపై విచారణ.
- అంతర సబ్‌డివిసల్ స్థాయి క్లయిమ్ విషయంలో ఇతర సబ్‌డివిజల్ స్థాయి కమిటీలతో సమన్వయపర్చడం.
- ప్రభుత్వ రికార్డులతో సరిచూసి మండల స్థాయిలో ప్రతిపాదిత అటవీ హక్కుల గుర్తింపు ముసాయిదా రికార్డును రూపొందించడం.
- ప్రతిపాదిత అటవీ హక్కుల క్లయిమ్స్ ముసాయిదా రికార్డును తదుపరి నిర్ణయం కోసం జిల్లా స్థాయి కమిటీకి పంపడం.



- చట్టం లక్ష్యాలపై ప్రజలకు అవగాహన కల్పించడం.
- క్లయిమ్ ఫామ్స్ అటవీ హక్కుదార్లకు అందేలా చూడటం.
- గ్రామసభ సమావేశాలు బహిరంగంగా స్వేచ్ఛాయిత వాతావరణంలో తగిన కోరంతో జరిగేలా చూడటం.

## 28. జిల్లాస్థాయి కమిటీలలో ఎవరు సభ్యులుగా ఉంటారు?

జిల్లా స్థాయి కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ఉంటారు.జిల్లా పరిషత్ నియమించిన ముగ్గురు జెడ్.పి.టి.సి సభ్యులు ఉంటారు. వారిలో కనీసం ఇద్దరు ఎస్.టిలు ఉండాలి. అటవీ ప్రాంతాలలో నివశిస్తున్న ఆదివాస జాతులకు చెందిన సభ్యులకు ప్రాదాన్యత ఇవ్వాలి. ఎస్.టిలు లేని పక్షంలో ఇతర సంప్రదాయక అటవీ నివాసితులు ఇద్దరు, మరొక మహిళా సభ్యురాలుగా ఉంటారు. వీరితోపాటు, జిల్లా అటవీ శాఖాధికారి సభ్యులుగా ఉంటారు. జిల్లాస్థాయి కమిటీకి ఐ.టి.డి.ఎ ప్రాంతాలలో ప్రాజెక్టు అధికారి (ఐ.టి.డి.ఎ), ఐ.టి.డి.ఎలు లేని జిల్లాలలోజిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి కమిటీకి మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు.

## 29. జిల్లా స్థాయి కమిటీ విధులు ఏమిటి?

- గ్రామసభలకు, అటవీ హక్కుల కమిటీలకు అటవీ హక్కుల గుర్తింపు విషయంలో సమాచారం అందించడం
- చట్టాల లక్ష్యానికి అనుగుణంగా క్లయిమ్స్ పరిశీలన, ముఖ్యంగా ఆదిమవాస జాతుల, సంచార జాతుల, పశుపెంపకందార్ల క్లయిమ్స్ పరిశీలన.
- సబ్ డివిజినల్ కమీటీ రూపొందించిన అటవీ హక్కుల రికార్డు ముసాయిదా పరిగణలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకోవడం.
- సబ్‌డివిజనల్ స్థాయి కమిటీ నిర్ణయాలు విభేధించే వారిపిటీషన్లు విచారణ.
- అంతర జిల్లా స్థాయి క్లయిమ్స్ విషయంలో ఇతర జిల్లా కమిటీలతో సమన్వయపరచడం.

- సంబంధిత ప్రభుత్వ రికార్డులలో అటవీ హక్కుదార్లు అటవీ హక్కుల నమోదుకోసం తగు ఆదేశాలు జారీ చేయడం.
- నిర్ధారించిన అటవీ హక్కులను ప్రచురించడం
- గ్రామసభ, సంబంధిత క్లయిమెంట్స్ అర్జీలపై అటవీ హక్కు రికార్డుల నఖలును జారీ చేయడం.

## 30. అటవీ హక్కుల నిర్ధారణలో గ్రామసభ అనుసరించాల్సిన పద్ధతి ఏమిటి?

- అటవీ హక్కుల కోరే క్లయిమెంట్స్ నుంచి క్లయిమ్ ఫారంలు స్వీకరించడానికి అటవీ హక్కుల కమిటీకి అధికారం ఇస్తుంది.
- క్లయిమెంట్స్ గ్రామసభ క్లయిమ్స్ ఆహ్వానించిన తేదీనుంచి మూడు నెలలులోగా క్లయిమ్స్ దాఖలు చేసి నమోదు చేయించుకోవడం.
- గ్రామసభ అవసరమయిన పక్షంలో తగు కారణాలు చూపి క్లయిమ్స్ నమోదు కాలాన్ని పొడిగించడం.
- ప్రజల ఉమ్మడి అటవీ వనరుల ఇతర గ్రామసభల ప్రాంతాలలో కలిసి ఉన్నట్లయితే అటవీ వనరులపై హక్కుల నిర్ధారణకు ఒక తేదీ నిర్ణయించి సంబంధిత గ్రామసభలకు, మరియు సబ్ డివిజినల్ కమిటీకి తెలియజేయడం.

## 31. అటవీ హక్కుల కమిటీ పనులు ఏమిటి?

- క్లయిమ్ ఫారంలు వాటికి జతపరిచిన సాక్ష్యాలు స్వీకరించడం, రశీదు ఇవ్వడం.
- క్లయివ్స్‌కు సంబంధించిన సాక్ష్యాలు, మ్యాపులు, రికార్డును తయారుచేయడం.
- అటవీ హక్కులు కోరే క్లయిమెంట్స్ జాబితా తయారుచేయడం



- క్లయిమ్స్‌ను నియమాలప్రకారం పరిశీలించడం.
- క్లయిమెంట్స్‌కు, అటవీశాఖకు ముందస్తు సమాచారం అందించిన తర్వాత క్లయిమ్స్ పరిశీలన చేయడం.
- క్లయిమ్స్ స్వభావం, విస్తీర్ణం వాటికి సంబంధించి సాక్ష్యాలు క్షేత్రస్థాయిలో తనిఖీచేయడం.
- క్లయిమెంట్స్, ఇతర సాక్షులనుంచి వాంగ్మూలం, రికార్డుల స్వీకరించడం.
- క్లయిమెంట్స్, వారి ప్రతినిధుల సమక్షంలో క్లయిమ్స్ పరిశీలన, నిర్ధారణజరపాలి.
- ఆదిమ గిరిజన జాతుల లేదా పురాతన వ్యవసాయ వర్గ ప్రజల ఆవాసాలకు సంబంధించిన హక్కుల పరిశీలన నిర్ణయం, ఆ సంబంధిత క్లయిమెంట్స్ లేదా ప్రతినిధుల సమక్షంలో జరపడం.
- క్లయిమ్ సంబంధించిన ప్రాంతాన్ని గుర్తించేవీలుగా హద్దులు సూచిస్తూ మ్యాపు తయారుచేయడం.
- అటవీ హక్కుల క్లయిమ్స్ సంబంధించిన స్వభావం, విస్తీర్ణం, నివేధిక రూపంలో గ్రామసభ తీర్మానం కోసం సమర్పించడం.
- విభిన్న గ్రామాల సంప్రదాయ సరిహద్దు విషయంలో వచ్చే విరుద్ధ క్లయిమ్స్ ఉంటే వాటిని సంబందిత అటవీ హక్కుల కమిటీలతో సంయుక్తంగా పరిశీలించడం, సంబంధిత గ్రామసభలకు నివేదించడం.
- వివాదాస్పద క్లయిమ్స్ గ్రామసభల పరిష్కరించలేకపోతే సబ్ డివిజినల్ కమిటీల తీర్మాణానికి పంపడం.
- అటవీ హక్కుల కమిటీ/గ్రామస్థులకు కావలసిన సమాచారాన్ని, రికార్డులు లేదా దస్తావేజులను వాటి వ్రాత పూర్వక కోరికపై సంబందిత అదికార్లు అందజేయాలి. అవసరమైనపక్షంలో సంబంధిత అధికారి వాటిపై వివరణ కూడా ఇవ్వాలి.

## అటవీ హక్కుల గుర్తింపుకు సాక్ష్యాలు?

**32. అటవీ హక్కుల నిర్ధారణకు క్లయిమెంట్స్ చూపవలసిన సాక్ష్యాలు ఏమిటి?**

❖ పబ్లిక్ డాక్యుమెంట్స్, ప్రభుత్వం రికార్డులు, రాజ పత్రాలు, (గెజటీర్స్), జనాభా లెక్కలు, సర్వే సెటిల్‌మెంట్ రికార్డులు, మ్యాప్‌లు, ఉపగ్రహ చిత్రాలు, ఫారెస్టు వర్కింగ్ ప్లాన్స్, నిర్వాహక ప్రణాళికలు, సూక్ష్మ ప్రణాళికలు, అటవీ విచారణ నివేదికలు, అటవీ శాఖ రికార్డులు, పట్టాలు, లీజులు, ప్రభుత్వం ఏర్పర్చిన కమిటీల, కమీషన్ల నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రకటనలు, సర్క్యులర్స్, తీర్మానాలు, ప్రభుత్వ ఆమోదిత ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్టు, ఇంటి పన్ను చెల్లింపు రశీదు, నివాసధృవీకరణ పత్రాలు, ఇతరములు.

❖ బౌతికంగా కనిపించే ఇల్లు, గుడిసె, మరియు చదును చేసినటువంటివి, కట్టలు కట్టినవి, చెక్‌డాం, శాశ్వాత భూ సంబంధిత అభివృద్ధి పనులు.

❖ న్యాయ సంబంధిత, ఇతర రికార్డులు, కోర్టు తీర్పులు.

❖ ఆచార, సంప్రదాయిక అటవీ హక్కుల అనుభవాన్ని వివరించే భారత దేశ ఆంత్రపాలాజికల్ సర్వే వంటి సంస్థలు రూపొందించిన పరిశోధనాత్మక అధ్యాయనాలు, డాక్యుమెంటేషన్స్.

❖ పూర్వపు రాచరికల, ఇతర మధ్యవర్తిత్వాల పాలన (ముఠాదార్లు, మొఖాసా, మహల్స్, జమిందారీ)లో రూపొందించబడిన మ్యాపులు, హక్కుల రికార్డులు, రాయితీలు, మినహాయింపులు, మొదలగునవి.

❖ సంప్రదాయక పురాతన నిర్మాణాలు, తెలియజేసే బావులు, శ్మశానవాటికలు, పవిత్ర స్థలాలు.

❖ గతంలో భూమి రికార్డులలో నమోదుకాబడిన వ్యక్తుల వంశవృక్ష వివరాలు, లేదా పూర్వకాలంలో ఆ గ్రామనివాసిగా గుర్తింపు ఉన్న ఆధారాలు.



❖ క్లయిమెంట్స్ కాకుండా ఇతర పెద్దల వ్రాతపూర్వక స్టేట్‌మెంట్స్.

**33. ప్రజల సమిష్టి అటవీ హక్కుల విషయంలో సాక్ష్యాలు ఏమిటి?**

❖ ప్రజల నిసార్‌గా పిలవబడే ప్రజల సమిష్టి అటవీ వనరుల వినియోగ హక్కు

❖ సంప్రదాయ పశువుల మేత ప్రదేశాలు, వేర్లు, దుంపలు, పశుగ్రాసం, తినే ఫలాలు, ఇతర చిన్న తరహా అటవీ ఉత్పత్తులు, చేపలు పట్టే స్థలాలు, నీటి పారుదల వ్యవస్థలు, మనుషుల, పశుపక్ష్యాదుల నీటి వనరులు, వన మూలిక వైద్యులు సేకరించుకొనే వనమూలికా మొక్కలు లభించే ప్రదేశాలు.

❖ గతంలో నిర్మించబడిన పురాతన, శిధిలమైన నిర్మాణాలు, పవిత్ర వృక్షాలు, తోపులు, మరియు చెరువులు, లేదా నదీ ప్రాంతాలు, స్మశానాటికలు.

**34. అటవీ హక్కుల నిర్ధారణకు ఎన్ని సాక్ష్యాలు పరిగణలోకి తీసుకుంటారు?**

అటవీ హక్కుల నిర్ధారణకు పైన పేర్కొన్న వాటిలో ఒకటి కంటి ఎక్కువ సాక్ష్యాలను సంబందిత గ్రామసభ, సబ్‌డివిజనల్ కమిటీ, జిల్లాస్థాయి కమిటీలు పరిగణలోకి తీసుకుంటాయి. అంటే ఒకటి కంటే ఎక్కువ సాక్ష్యాలు క్లయిమెంట్స్ చూపాలి.

## అటవీ హక్కుదార్ల అర్జీలపై కమిటీల విచారణ

**35. అటవీ హక్కుల నిర్ధారణలో గ్రామసభ నిర్ణయాన్ని విభేదించే వారు అర్జీ ఎక్కడ దాఖలు చేసుకోవాలి? ఎన్ని రోజులలో దాఖలుచేయవచ్చు?**

గ్రామసభ తీర్మానం వెలువడిన నాటి నుంచి 60 రోజులలోగా సబ్ డివిజినల్ కమిటీకి అర్జీ చేసుకోవచ్చు.

### 36. సబ్ డివిజినల్ కమిటీ ఎలా విచారణ చేస్తుంది?

అర్జీల విచారణకు 15 రోజుల ముందుగా స్థలాన్ని, ఒక తేదీని నిర్ణయించి సంబందిత, క్లయిమెంట్స్‌కు,గ్రామసభకు వ్రాతపూర్వకంగా తెలియజేయడంతో పాటు అర్జీదార్ల గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో 'నోటీసు' ఉంచడం ద్వారా సమాచారం తెలియచేస్తుంది.

### 37. సబ్ డివిజనల్ కమిటీ విచారణ అనంతరం తీర్పు ఎలా ఇవ్వవచ్చు?

క్లయిమెంట్ అర్జీనే ఆమోదించవచ్చు, లేదా తిరస్కరించవచ్చు లేదా పునః పరిశీలనకు సంబంధిత గ్రామసభకు పంపించవచ్చు.

గ్రామసభకు పునఃపరిశీలనకు పంపితే సూచనలు అందిన 30 రోజులలోగా గ్రామసభ సమావేశం ఏర్పాటు చేసి క్లయిమెంట్స్ విన్నపాన్ని పరిశీలించి, తీర్మానం చేసి సబ్‌డివిజనల్ కమిటీకి పంపించాలి. తర్వాత అలా పంపిన తీర్మానాన్ని సబ్ డివిజనల్ కమిటీ ఆమోదించవచ్చు, లేక తిరస్కరిస్తూ సముచిత ఉత్తర్వులు ఇవ్వవచ్చు.

### 38. గ్రామసభల మధ్య నెలకొన్న వివాదాలలో సబ్ డివిజనల్ కమిటీ పాత్ర ఏమిటి?

గ్రామసభల మధ్య వివాదాలు ఉన్నట్లయితే సంయుక్త సమావేశాలు ఏర్పాటు చేసి వివాదాలు పరిష్కరించవచ్చు. గ్రామస్థులు స్వచ్ఛందంగా ఒకే అంగీకారానికి రాలేకపోతే 30 రోజులలోగా గ్రామసభల వాదనలు విని ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

### 39. సబ్ డివిజనల్ కమిటీ నిర్ణయం విభేదించే వారు ఎక్కడ అర్జీలు దాఖలు చేయాలి?

జిల్లాస్థాయి కమిటీకి అర్జీలు చేయాలి. సబ్ డివిజనల్ కమిటీ తీర్పు విబేధించే వారు తీర్పు వెలువడిన 60 రోజులలోగా జిల్లా స్థాయి కమిటీకి అర్జీలు చేసుకోవాలి.

### 40. జిల్లాస్థాయి కమిటీ అర్జీలు ఎలా విచారిస్తుంది?

అర్జీను విచారించడానికి ఒక తేది నిర్ణయించి, ఆ తేదీకి 15 రోజుల



ముందుగానే సంబంధిత క్లయిమెంట్స్, సబ్ డివిజనల్ కమిటీకి వ్రాతపూర్వకంగా తెలియజేయడంతోపాటుగా అర్జీదార్ల గ్రామంలో బహిరంగ ప్రదేశంలో 'నోటీసు' ఉంచడం ద్వారా సమాచారం తెలియజేస్తుంది.

### 41. జిల్లా స్థాయి కమిటీ అర్జీను విచారణ చేసి ఏమి చేయవచ్చు?

అర్జీను ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు, లేదా సబ్ డివిజనల్ కమిటీకే పునఃపరిశీలనకు పంపవచ్చు. పునఃపరిశీలనకు పంపిన అర్జీని సబ్ డివిజనల్ కమిటీ తిరిగి విచారణ చేసి నిర్ణయాన్ని జిల్లాస్థాయి కమిటీకి తెలియజేస్తుంది. జిల్లాస్థాయి కమిటీ సబ్ డివిజనల్ కమిటీ నిర్ణయాన్ని ఆమోదించవచ్చు లేదా సముచిత ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

### 42. జిల్లాస్థాయి కమిటీ తుది నిర్ణయం ఎవరికి పంపుతుంది?

క్లయిమెంట్‌కు, అటవీ హక్కుల కమిటీకి, అవసరమగు ప్రభుత్వ రికార్డులలో అటవీ హక్కుల నమోదు కోసం జిల్లా కలెక్టరుకు పంపించాలి.

### 43. సబ్ డివిజనల్ కమిటీల జారీచేసిన ఉత్తర్వుల విషయంలో జిల్లాస్థాయి కమిటీ ఏంచేయవచ్చు?

సబ్‌డివిజనల్ కమిటీలు విరుద్ధ ఉత్తర్వులు జారీచేసినట్లయితే ఆ కమిటీలతో సమావేశం ఏర్పరచి వాటి మధ్యగల విబేధాలు తొలగించవచ్చు. కమిటీలు ఒక నిర్ణయానికి రానిపక్షంలో సంబంధిత సబ్‌డివిజనల్ కమిటీ వాదనలు విన్న తర్వాత తదుపరి నిర్ణయం జిల్లాస్థాయి కమిటీ ఉత్తర్వులు జారీచేయవచ్చు.

## మరికొన్ని ప్రశ్నలు

### 1. అటవీ హక్కుల దరఖాస్తు పెట్టుకోవడానికి ఏమైనా కాలపరిమితి వుందా ?

అటవీ హక్కుల నియమాలు (1) (1) (ఎ) కింద అటవీ హక్కుల కమిటీలను దరఖాస్తులు స్వీకరించమని గ్రామసభ చేపట్టవచ్చును. దరఖాస్తులు స్వీకరణకు ప్రకటన ఇచ్చిన తేదీ నుండి 3 నెలలులోగా అటవీ హక్కుల కోరే దరఖాస్తులదారులు దరఖాస్తులు ఇవ్వాలి. అవసరమనుకుంటే దరఖాస్తులు స్వీకరించే కాలాన్ని గ్రామసభ పొడిగించవచ్చు. అందువల్ల అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద దాఖలు చేసుకునే క్లైమ్స్‌కు ఎటువంటి కాలపరిమితిని చట్టం నిర్ధేవించలేదు.

### 2. అటవీ హక్కుల జిల్లా స్థాయి కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కలెక్టర్ తన బాధ్యతలు ఆర్‌డిఓ/సబ్ కలెక్టర్‌కు బదిలీ చేయవచ్చు.

అటవీ హక్కుల పత్రాలపై జిల్లా కలెక్టర్ మాత్రమే సంతకం చేయాలి. జిల్లా స్థాయి కమిటీకి అటవీ హక్కుల నియమం (8 హెచ్) కింద ప్రత్యేక చట్టపరమైన బాధ్యతలు ఇవ్వబడ్డాయి. అందువల్ల జిల్లా కలెక్టర్ అధికారాన్ని ఆర్‌డిఓ వినియోగించకూడదు.

### 3. అటవీ హక్కుల కమిటీ స్థానంలో మరొక ఏర్పర్చి చట్టం అమలు చేయవచ్చునా ?

అటవీ హక్కుల చట్టం కింద గ్రామ సభ సభ్యులతో ఏర్పర్చిన అటవీ హక్కుల కమిటీ మాత్రమే గ్రామ సభకు అనుసంధానంగా బాధ్యతలు నిర్వర్తించాలి (రూల్ 4(1) (ఇ).

### 4. పురపాలక పట్టణ ప్రాంతాల్లో సబ్ డివిజన్ కమిటీ సభ్యులను నియమిస్తారు

సబ్‌డివిజన్ కమిటీ సభ్యుల నియామకం అటవీ హక్కుల చట్ట నియమాలు తెలియజేస్తున్నాయి. అయితే పురపాలక పట్టణ ప్రాంతాల్లో సబ్ డివిజన్ కమిటీ సభ్యుల ప్రాతినిధ్యంపై  గిరిజన సంక్షేమ శాఖ కొన్ని మార్గదర్శకాలు 2012లో తీసుకువచ్చింది. అరవ షెడ్యూలు ప్రాంతాలు మినహాయించి ఇతర పట్టణ, నగర ప్రాంతాల్లో పురపాలక, నగర పాలక సంస్థలు నామినేట్' చేయబడిన సభ్యుల సబ్ డివిజన్ జిల్లా స్థాయి అటవీ హక్కుల గుర్తింపు కమిటీలలో సభ్యులుగా వ్యవహరిస్తారుజ నామినేట్ కాబడిన సభ్యులలో కనీసం ఇద్దరు గిరిజనులు అయి వుండాలి. వారు



అటవీ ప్రాంతాలలో నివశిస్తు లేదా ప్రత్యేక సమస్యాత్మక ఆదివాసీ జాతి తెగలకు చెందినవారై వుండాలి. ఒకవేళ గిరిజనులు లేని సమయంలో సంప్రదాయక అటవీ నివాసితులు ఇద్దరి సభ్యులను నామినేట్ చేయవచ్చును. అందులో ఒకరు మహిళా సభ్యులు అయి వుండాలి.

### 5. గ్రామసభ తిరస్కరించిన దరఖాస్తులు పునఃవిచారణ చేయవచ్చునా

అటవీ హక్కుల గుర్తింపు విచారణలో గ్రామసభ మరియు సబ్ డివిజనల్ స్థాయి కమిటీల నిర్ణయంపై అప్పీలు చేసుకునే అవకాశం చట్టం కల్పించింది. ఒకవేళ గ్రామసభ తీసుకున్న నిర్ణయాలు అసంపూర్ణ విచారణ ఆధారంగా తీసుకొన్నాయని భావిస్తే సబ్ డివిజనల్ లేదా జిల్లా స్థాయి కమిటీ దరఖాస్తులను తిరిగి పునఃవిచారణకు గ్రామ సభకు పంపించవచ్చు. ఒకవేళ గ్రామసభ నిర్ణయాలు సవరించడం లేదా తిరస్కరించే సందర్భాలలో ఉన్నతస్థాయి కమిటీకు సహేతుక కారణాలు తెలియజేయాలి (రూల్ 12 (ఎ) (10), దరఖాస్తులను విచారణలో ఏర్పడిన సాంకేతిక కారణాలు జూపి తిరస్కరించడానికి వీలులేదు. (రూల్ 12 (ఎ) (10). అసంపూర్ణ సాక్ష్యాలు ఆధారంగా తిరస్కరించిన దరఖాస్తులను సబ్ డివిజనల్ మరియు జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీలు కూడా తిరిగి పునఃవిచారణ చేపట్టే అవకాశం వుందని గిరిజన సంక్షేమ శాఖ 2015లో ఉత్తర్వులు జారీ చేసింది.

### 6. జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటీ తీసుకున్న నిర్ణయంపై అప్పీళ్ళు దాఖలు చేయవచ్చునా ?

జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ తీసుకున్న నిర్ణయంపై ఎటువంటి అప్పీళ్ళు దాఖలు చేసుకునేందుకు వీలులేదు. జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటీ నిర్ణయం అంతిమంగా చట్టం భావిస్తుంది. అయితే చట్ట వ్యతిరేఖంగా తీసుకున్న జిల్లాస్థాయి కమిటీ నిర్ణయాలను సవాళ్ళుచేస్తూ రాష్ట్ర హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేసుకోవచ్చును. అలాగే జిల్లా స్థాయి కమిటీ తీసుకున్న నిర్ణయం అటవీ హక్కుల చట్టం లేదా నియమాలకు విరుద్ధంగా వున్నట్లయితే రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీకి ముందుగా నోటీసు ఇచ్చి గ్రామసభ విచారణను సెక్షన్ 8 కింద చేపట్టవచ్చు.

### 7. గ్రామసభ నిర్వహణలో షెడ్యూల్డ్ ప్రాంతాలకు మైదాన ప్రాంతాలకు ఏమైనా తేడా వుందా ?

షెడ్యూల్డు ప్రాంతాల్లో లేదా మైదాన ప్రాంతాల్లో గ్రామసభలను గ్రామస్థాయి లేదా ఆవాస స్థాయిలోనే నిర్వహించాలి.

**8. గ్రామ పంచాయితీ స్థాయిలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలు కోసం గ్రామసభను ఏర్పర్చి మరియు సమావేశాలు నిర్వహించవచ్చునా?**

అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద గ్రామసభ మరియు గ్రామాన్ని సెక్షన్ 2 (జి) 2 (పి) కింద నిర్వచించబడ్డాయి. అందువల్ల గ్రామ పంచాయితీ స్థాయిలో గ్రామ సభ ఏర్పర్చడానికి వీలులేదు. గ్రామసభలను గ్రామ / అవాస స్థాయిలోనే ఏర్పర్చి నిర్వహించాలి.

**9. గ్రామ సభకు ఎవరు అధ్యక్షత వహిస్తారు ? గ్రామసభ సమావేశాలకు పంచాయితీ సెక్రటరీ హాజరు అవసమరా ?**

తొలిసారిగా అటవీ హక్కుల కమిటీ ఏర్పాటు సందర్భంలో మాత్రమే గ్రామపంచాయితీ గ్రామసభను ఏర్పాటు చేసి అటవీ హక్కుల గుర్తింపు కమిటీ ఏర్పరుస్తుంది. తర్వాత జరిగే గ్రామసభలకు, అటవీ హక్కుల కమిటీ బాధ్యత తీసుకుంటుంది. అటవీ హక్కుల కమిటీ సెక్రటరీ గ్రామసభ సెక్రటరీగా వ్యవహరిస్తారు. పంచాయితీకి లేదా వాటి సిబ్బందికి ఎటువంటి సంబంధం ఉండదు

**10. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఏఏ ప్రాంతాలకు వర్తిస్తుంది ?**

అటవీ భుములపై వ్యక్తిగత, లేదా ప్రజల సామూహిక హక్కు గుర్తింపు కోసం అటవీ హక్కుల చట్టం తీసుకురాబడింది. సెక్షన్ 2(డి) కింద అటవీ భూమి నిర్ణయించబడింది. సుప్రీంకోర్టు గోదావర్మన్ కేసెలో "అడవి" నిర్వచనం విషయంలో నిఘంటువు నిర్వచనం పరిగణలోనికి తీసుకోవాలని అభిప్రాయపడింది. అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద అటవీ భూమి పరిధిలోకి వర్గీకరించని అడవులు, సరిహద్దులు నిర్ధారణలేని అటవీ భూములు అటవీ భూములుగా ప్రకటించబడిన లేదా ప్రకటన ఇచ్చినట్లుగా భావించబడే భూములు రక్షిత, రిజర్వు, అభయారణ్య మరియు జాతీయ పార్కులు వస్తాయి. భారతీయ అటవీ చట్టం 1927 కింద అటవీ భూములుగా గుర్తించబడే బంజరు భూములు కూడా పరిగణలోనికి వస్తాయి.

**11. ఇప్పటికేప్రకటింపబడిన అభయారణ్యాలు, జాతీయ పార్కులు అటవీ హక్కుల గుర్తింపులను దరఖాస్తుదార్లు ఇప్పడు కోరవచ్చునా?**

అభయారణ్యాలు, జాతీయ పార్కులను గతంలో ప్రకటించిన సమయంలో ప్రజల హక్కులు సరిగ్గా గుర్తించలేదు. చారిత్రకంగా అన్యాయానికి గురైన అదివాసీలు, ఇతర సంప్రదాయక అటవీ నివాసితులు అటవీ హక్కులు గుర్తింపు కోవకే అటవీ హక్కుల గుర్తింపు చట్టం తీసుకురాబడింది. అందువల్ల జాతీయ పార్కులు



అభయరణ్యాలు అటవీ హక్కుల గుర్తింపు కొరకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద దరఖాస్తు చేయవచ్చును. ఆదివాసీల ఆహార భద్రత, జీవనోపాధి పొందే విధంగా కోల్పోయిన అటవీ హక్కుల గుర్తింపు కోరి తగిన నష్టపరిహారం పొందవచ్చు.

**12. పట్టణ, నగర ప్రాంతాల్లో గల అటవీ భూములపై అటవీ హక్కుల గుర్తింపు కోరవచ్చునా ?**

పట్టణ, నగర పాలిత ప్రాంతాల్లో గల అటవీ భూములపై కూడా అటవీ హక్కుల గుర్తింపు కోరవచ్చును. గిరిజన సంక్షేమ మంత్రిత్వశాఖ స్పష్టమైన వివరణ ఇస్తూ 2013 మరియు 2015లో ఆదేశాలు జారీ చేసింది. (ఫైల్‌నెం. 19020/ 02/2012).

**13. రాష్ట్ర మైదాన ప్రాంతాలకు వలస వెళ్ళిన గిరిజనులు అటవీ నివాసిత గిరిజనులుగా అటవీ హక్కుల గుర్తింపు కోరవచ్చునా ?**

గిరిజనులు నివాసం మారినంత మాత్రాన గిరిజనులు పొందే హక్కులు హరించబడవు.

**14. సంప్రదాయక అటవీ నివాసితుల విషయంలో అటవీ ప్రాంతాల్లో నివశించడం లేదా అటవీ భూమిని చట్టం కింద ఎలా అర్థం చేసుకోవాలి ?**

అటవీ ప్రాంతంలో నివశించడం లేదా అటవీ భూమి అంటే సాంప్రదాయ అటవీ నివాసితుల ఆదీనంలో వున్న భూమిగా భావించనవసరం లేదు. దరఖాస్తు చేసే కుటుంబం గ్రామంలో 75 ఏండ్లు నుండి నివాశించి వుంటే సరిపోతుందని 2008లో గిరిజన సంక్షేమ మంత్రిత్వశాఖ వివరణ ఇచ్చింది. అటవీ భూములలోనే నివశించి వుండవలసిన అవసరం లేదు. 75 ఏండ్లు నిరాటంకంగా అటవీ భూమి హక్కు అనుభవించడం చూపించాల్సిన అవసరం లేదు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఉద్దేశం అదికాదు.

**15. ఒక గ్రామంలో 50 ఏండ్లు మరోక గ్రామంలో 25 ఏండ్లు నివసించిన సంప్రదాయక అటవీ నివాసితులు అటవీ హక్కుల గుర్తింపు కోరవచ్చునా ?**

అటవీ హక్కుల గుర్తింపు చట్టంలో ఒకే గ్రామంలో 75 ఏండ్లు నివశించాలనే నియమం పేర్కొనలేదు. అందువల్ల దరఖాస్తుదార్లు 75 ఏండ్ల అటవీ నివాసితులయితే సరిపోతుంది.

### 16. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర సంప్రదాయక అటవీ నివాసితులుగా చట్టం అమలుకోసం భావించవచ్చునా ?

అటవీ నివాసితుల జీవనోపాధి కోసం పూర్తిగా అడవులపై ఆధారపడి జీవించి వుండాలనే నియమం చట్టంలో లేదు. చాలా కుటుంబంలో ఒకరు లేదా అంతకంటే ఎక్కుమంది ఉద్యోగాలు చేస్తూ వుండవచ్చును. అదే కుటుంబాలు గ్రామంలో వుంటూ అటవీ భూములపై ఆధారపడి జీవించవచ్చును. అందువల్ల ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు కూడా అటవీ హక్కుల గుర్తింపు కోరవచ్చును.

### 17. రెవెన్యూ భూమిలో నివశిస్తూ అటవీ ప్రాంతంలో నివశించిన సంచార జాతులకు సంబంధించిన మేపు హక్కులు ఎలా గుర్తించబడతాయి ?

అటవీ హక్కుల గుర్తింపు విషయంలో మేత హక్కులు కోరే ధరఖాస్తుదార్లు, అటవీ ప్రాంతాల్లో నివశించి ఉండాల్సిన అవసరం లేదు. అయితే మేత హక్కు కోరే భూములు అటవీ భూమి అయి వుండాలి.

### 18 సంచార జాతుల ఏ గ్రామసభ ముందు అటవీ హక్కులు కోరుతూ దరఖాస్తు చేయాలి ?

సాంప్రదాయక అటవీ మేపు హక్కులు ఉన్న ప్రాంతాల్లో వుండే ఆయా గ్రామసభలు ముందు దరఖాస్తు చేసుకొనవచ్చును. వారి సొంత గ్రామ సభలు ముందు అటవీ హక్కులు కోరుతూ దరఖాస్తు చేసుకొనవచ్చును. వ్యక్తిగతం లేదా సామూహిక దరఖాస్తులు లేదా వారి ప్రతినిధులు చేసుకొన్న దరఖాస్తులు సమక్షంలో విచారణ చేయాలి. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతాలకు సంచరిస్తూ జీవనం సాగించే సంచార జాతులకు అటవీ హక్కుల విషయంలో అవగాహన లేకపోవచ్చు. దరఖాస్తులను కాల పరిధిలో లేదనే నెపంతో అటవీ హక్కుల కమిటీ దరఖాస్తును తిరస్కరించరాదు.

### 19. సమస్యాత్మక ఆదిమవాస జాతుల ఆవాస హక్కుల పరిధి ఏమిటి?

సంప్రదాయక సరిహద్దులలో గల ఆవాసం అలాగే సామాజిక, ఆర్థిక పవిత్ర స్పిరిట్యూల్ మరియు ఇతర అవసరాలతో ముడిపడివున్నజీవనం హక్కులు ఆవాస హక్కుల పరిధిలోకి వస్తాయని గిరిజన సంక్షేమ మంత్రిత్యశాఖ వివరణ ఇచ్చింది. (ఫైల్ 23011/16/2015)



### 20. సమన్యత్మాక ఆదిమవాస జాతుల ఆవాస హక్కులు రెవెన్యూ భూములు కూడా వస్తాయా ?

అటవీ భూమి నిర్వచన పరిధిలోగల అటవీ భూములు అన్నింటికీ అటవీ హక్కుల గుర్తింపు చట్టం వర్తిస్తుంది. అదిమవాసీ జాతుల ఆవాసాలు అటువంటిఅటవీ భూమి నిర్వహణ పరిధిలోగల ఎటువంటి భూములలోనూనా హక్కులు కొరవచ్చును. అటవీ భూమి నిర్వచనం అటవీ హక్కుల గుర్తింపు చట్టం అలాగే గోదావర్మన్ కేసులో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి అటవీ హక్కుల గుర్తింపు కోరవచ్చును.

### 21. ఆవాస హక్కులు ఒకటి కంటే ఎక్కువ గ్రామ సభల పరిధిలో వుండే ఆదిమవాస జాతుల ఆవాస హక్కులు ఎలా గుర్తించాలి ?

అటవీ హక్కుల గుర్తింపు చట్టం లక్ష్యం దృష్టిలో ఉంచుకొని జిల్లాస్థాయి అటవీ కమిటీ ఆదిమవాసీ జాతుల హక్కుల గుర్తింపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఆదిమవాసి జాతుల సంప్రదాయక సంస్థలతో సంప్రదింపులు జరిపి వారి ఆవాస హక్కుల నిర్ధారణకు సహకరిస్తూ వారి దరఖాస్తులు గ్రామ సభల ముందు వచ్చేలా చర్యలు తీసుకోవాలి (రూల్ 8) ఒకవేళ దరఖాస్తులు ఇచ్చినట్లయితే వారి ఆవాస హక్కుల గుర్తింపు ప్రాంతాలకు పట్టాలు తయారుచేయడం, వారి హక్కుల గుర్తింపుకోసం తోడ్పడాలి.

### 22. చిన్న తరహా అటవీ ఫలసాయం హక్కులు వ్యక్తిగతంగా లేదా కొంతమంది సమూహాలు లేదా గ్రామ సభల పేర ఇవ్వాలా ?

అటవీ హక్కులు వ్యక్తిగతంగా లేదా ప్రజల కమతాలు లేదా రెండింటి పేర నిర్ధారించి గుర్తించవచ్చు.

### 23. చిన్నతరహా అటవీ ఫలసాయం రవాణా పర్మిట్ గ్రామ సభ జారీ చేయవచ్చునా ?

గుర్తించబడిన అటవీ హక్కుల విషయంలో చిన్న తరహా అటవీ ఫలసాయం రవాణా కొరకు గ్రామసభ రవాణా పర్మిట్ జారీ చేయవచ్చును. (రూల్ 411(ఇ) లేదా గ్రామసభ నిర్దేశించిన కమిటీ లేదా వ్యక్తి జారీచేవయచ్చును. అయితే అటువంటి సందర్భములో అటువంటి రవాణా పర్మిట్ జారీకి గ్రామసభ అనుమతి పొందాలి. ప్రస్తుతం అమలులో వున్న అటవీ ఫలసాయం రవాణా పర్మిట్ నియమాలు అటవీ హక్కుల గుర్తింపు చట్ట నియమాలకు అనుగుణంగా మార్చుకోవాలి.

## 24. చిన్నతరహా అటవీ ఫలసాయ హక్కులు ఎవరు వేలం లేదా రవాణా చేసే హక్కు వుంటుంది?

అటవీ హక్కుల గుర్తింపుచట్టం సెక్షన్ 5 కింద గ్రామసభకు ఉన్న అధికారాలకు లోబడి రూల్ 2 (1) (డి) ప్రకారం పేర్కొనబడిన అట్టి కార్యకలాపాల విషయంలో మాత్రమే గ్రామసభకు వేలం వేసే హక్కువుంటుంది. లేదా గ్రామసభ అనుమతించిన కమిటీకి వుంటుంది.

## 25. రెవెన్యూ లేదా అటవీ రికార్డులలో లేని నివాసాలను గ్రామాలుగా ఎలా మారుస్తారు ?

అటవీ హక్కుల నియమాలు 2(ఎ) అనుసరించి జిల్లా పాలనా యంత్రాంగ కమిటీ ఆధ్వర్యములో పంచాయితీరాజ్ సంస్థల సమన్వయంలో అన్ని అటవీ గ్రామాలను గుర్తించి రెవెన్యూ గ్రామాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలి. ఇటువంటి అటవీ ప్రాంత ఆవాసాలు అటవీ రికార్డులు లేదా ఇతర రికార్డులు నమోదు కానప్పటికీ వాటిని సర్వే చేసి గుర్తించాల్సి వుంటుంది. అలాగే జాతీయ స్థాయి, అభయారణ్యాలు గల అటవీ గ్రామాలను కూడా రెవెన్యూ గ్రామాలుగా సెక్షన్ 3(1) (హెచ్) కింద మార్చవచ్చును.

## 26. అటవీ హక్కుల గుర్తింపు రికార్డులు ఎలా నిర్వహిస్తారు ?

అటవీ హక్కుల గుర్తింపు దర్మిలా అటవీ హక్కుల పత్రాలు జారీ చేస్తారు. రెవెన్యూ అటవీ శాఖలు అటవీ భూములు పట్టాలు తయారుచేసి వాటిని రెవెన్యూ అటవీ శాఖ రికార్డుల్లో మూడు నెలలులోగా పొందుపర్చాలి. గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ విషయంలో 2014లో వివరణ ఇస్తూ సర్క్యులర్' కూడా జారీ చేసింది. (ఫైల్ నెం. 23011/06/2014). గుర్తించిన అటవీ భూములు రెవెన్యూ నియంత్రణలో వుంటే రెవెన్యూ శాఖ రికార్డు నిర్వహించాలి. అటవీ శాఖ నియంత్రణలో వుంటేఅటవీ శాఖ రికార్డులు నిర్వహించాలి.

## 27. ప్రజల అటవీ వనరుల హక్కు విషయంలో ఎవరు దరఖాస్తు చేయవచ్చు?

కమ్యూనిటీ అటవీ వనరుల హక్కుల నిర్ధారణ విషయంలో (రూల్ 11(ఎ) మరియు 4 దరఖాస్తు నమూనా సి) కొన్ని నియమాలు 2012లో జారీ కాబడ్డాయి. దరఖాస్తు నమూనా సి పూర్తి చేసి గ్రామసభ సభ్యుల జాబితా జతచేసి, వారి సామాజిక అర్హత తెలియజేయాలి. అందరి గ్రామ సభ్యుల సంతకాలు అవసరం లేదు. హక్కుల పత్రాలు గ్రామసభ పేర మంజూరుచేయబడతాయి.



## 28. అటవీ వనరుల హక్కు కోరే విషయంలో ఏయే సాక్ష్యాలు అవసరం?

అటవీ వనరుల హక్కుల ఫలసాయానికి సంబందించిన అటవీ శాఖ పత్రాలు గెరాజు పత్రాలు, అటవీ శాఖ వర్కింగ్ ప్రణాళికలు, ఇతరత్రా పత్రాలు మౌఖిక సాక్ష్యానికి ఆధారంగాచూపించవచ్చు. ఉమ్మడి అటవీ యాజమాన్య పథకాలు, సాంప్రదాయ అటవీ వినియోగం, ప్రజల అటవీ సంరక్షణకు సంబంధించిన పత్రాలు కూడా సాక్ష్యాలుగా పరిగణించబడతాయి.

## 29. ఉమ్మడి అటవీ యాజమాన్య కమిటీలు, కమ్యూనిటీలను అటవీ వనరుల కమిటీగా మార్చవచ్చునా ?

అటవీ హక్కుల చట్టం, మరియు నియమాల లక్ష్యాల దృష్ట్యా ఉమ్మడి అటవీ యాజమానయ ప్రాంతాలు (వి.ఎస్.ఎస్.) కమ్యూనిటీ అటవీ వనరుల ప్రాంతాలుగా మార్చడం మంచిదికాదు. వి.ఎస్.ఎస్. ఏర్పాటు నిర్వహణ అటవీ హక్కుల చట్టం కింద గల అటవీ హక్కులకు విరుద్ధం. జీవవైవిధ్య చట్టం కింద నియమించిన కమిటీలు కూడా అటవీ హక్కుల చట్టం కింద ఏర్పాటు కావలసిన కమ్యూనిటీ అటవీ వనరుల స్థానంలో కార్యక్రమాలు నిర్వహించడానికి వీలులేదు.

## 30. అటవీ హక్కుల గుర్తింపు దర్మిలా కమ్యూనిటీ అటవీ వనరులు, అటవీ భూమి అభివృద్ధికి ప్రభుత్వం నుండి సహాయం పొందవచ్చునా?

అటవీ హక్కుల గుర్తింపు పొందిన అటవీ భూములు, కమ్యూనిటీ అటవీ వనరులు అభివృద్ధి కోసం గిరిజన సంక్షేమ పర్యావరణ, రెవెన్యూ అటవీ, గ్రామ అభివృద్ధి, పంచాయితీరాజ్ సంస్థ120లు కార్యక్రమాలు అమలుచేయాలి. అటవీ నివాసిన కమ్యూనిటీలు అటవీ హక్కుల గుర్తింపు ప్రక్రియ జరుగుతున్నప్పుడు కూడా అభివృద్ధి హక్కులు పొందే అవకాశం వుంది.

## 31. అటవీ హక్కుల చట్టం అమలు మరియు కమ్యూనిటీ అటవీ వనరుల ప్రాంతాలు గుర్తించడానికి ప్రత్యేక రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు పొందగలవా?

అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టికల్ 275(1) కింద ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోరవచ్చు. గిరిజన ఉప ప్రణాళిక

కింద జమకాబడుతున్న కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయం నుండి కూడా చట్టం. అమలుకు ప్రభుత్వాలు ఖర్చు చేయవచ్చును.

### 32. అటవీ హక్కుల గుర్తింపు చట్టంలో పేర్కొన్న అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం అటవీ భూమి మళ్ళింపు విషయంలో అటవీ సంరక్షణ చట్టం 1980 కింద అనుమతులు అవసరమా ?

అటవీ హక్కుల గుర్తింపు చట్టం నియమాలు అనుసరించి అభివృద్ధికోసం నిర్ధేశించిన నియమాలు ప్రకారం అటవీ భూమి మళ్ళించవచ్చును. అటవీ సంరక్షణ చట్టం నియమాలు అటవీ హక్కుల గుర్తింపు చట్టం అధిగమిస్తుంది.

### 33. అటవీ సంరక్షణ చట్టం 1980 కింద అటవీ భూములను అభివృద్ధి ప్రాజెక్టుల కోసం మళ్ళించాలంటే అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద ఏయే నియమాలుపాటించాలి ?

1. ప్రతిపాదిస్తున్న ప్రాజెక్టు ప్రాంతంలోగల అటవీ భూములపై అటవీ హక్కుల గుర్తింపు ప్రక్రియ పూర్తయినట్లుగా సంబంధిత గ్రామసభలు ధృవీకరించాలి

2. గ్రామసభ అటవీ భూములు మళ్ళింపు కోసం ఒక తీర్మానం చేయాలి. ప్రత్యేకంగా అటవీ భూమి మళ్ళింపు విషయంపై చర్చించి తీర్మానం చేయాలి. గ్రామసభకు 50శాతం కోరం వుండాలి. ఇటీవల ఒరిస్సా మైనింగ్ కార్పొరేషన్ కేసులో (2013) గ్రామసభ అనుమతి అవసరం అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### 34. అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద సొంత సాగు అంటే అర్థం ఏమిటి ?

వ్యవసాయం అంటే కేవలం భూమి సాగు ఒక్కటే కాదు. వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు ఎన్నో వుంటాయి. పశువుల శాల నిర్మాణం, పంట నూర్పుడు, వ్యవసాయ సాగుకి సాగుకు మధ్య కొనేండ్లు భూమిని ఎటువంటి సాగు లేకుండా వదిలివేయడం చెట్ల పెంపకం, వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ వుంచుకోవడం వంటివి. అందువల్ల సొంత సాగులో భాగంగా పైన పేర్కొన అన్ని కార్యక్రమాలు ఉన్నట్లుగా భావించాలి.



## కోర్టు తీర్పులు

❖ అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద అభయారణ్యములలో కూడా చిన్నతరహా అటవీ ఉత్పత్తుల సేకరణ హక్కు గిరిజనులు కలిగియున్నారు. అందువలన ఉమ్మడివనరుల హక్కు కోరేవారు సంబంధిత అటవీ హక్కుల కమిటీల ముందు దరఖాస్తులు ఇవ్వవచ్చు. ఇబ్బందులు వుంటే ఆయా రాష్ట్ర న్యాయ సేవా సహకార సంస్థలను సంప్రదించవచ్చు **(సుప్రీంకోర్టు – ఐ.ఎ. నెం. 2637/2009)**

❖ అదిమవాస జాతి డోంగ్రియా కోంద్‌లు నివసిస్తున్న నియామగిరి కొండలు బాక్సైట్ త్రవ్వకాల కోసం ఒడిషా మైనింగ్ కార్పొరేషన్ చేస్తున్న ప్రయత్నాలు అటవీ హక్కుల గుర్తింపు చట్టం, షెడ్యూల్డ్ ప్రాంత పంచాయితీ విస్తరణ (పెసా) చట్టాలకు విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఆదిమవాసుల సాంప్రదాయక, అటవీ వనరుల హక్కులు అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద గుర్తించకుండా, గ్రామ సభల అనుమతి లేకుండా బాక్సైట్ త్రవ్వకాలు సరికాదని, త్రవ్వకాలు నిలుపుదల చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద అటవీ హక్కులు గుర్తించకుండా ప్రభుత్వాలు ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టడానికి వీలు లేదు. పెసా చట్టం కింద ఆదిమవాసులు సాంప్రదాయాలు, సంస్కృతిక ఉనికి, సహజ వనరుల పరిరక్షణ, అధికారం గ్రామ సభలకు వుందని కోర్టు విస్పష్టంగా పేర్కొన్నది. **(సుప్రీంకోర్టు – 2013 (6) సుప్రీంకోర్టు కేసులు, పేజీ 476)**

❖ అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలు నిలుపుదల చేయాలనే ఉద్దేశ్యముతో మాజీ అటవీ అధికారులు రాష్ట్ర హైకోర్టులో కేసు వేసినారు. అయితే అటవీ హక్కులో గుర్తింపు చట్టం కింద దరఖాస్తుదారులు హక్కు పత్రాలు మంజూరుచేయవచ్చని, అయితే కోర్టు అంతిమంగా ఇచ్చే తీర్పుకు లోబడి వుంటాయని ఉత్తర్వులు ఇచ్చింది. కేసు తేలేంతవరకు సాగులో వున్న భూమిలో నుండి ఆదిమవాసులను తొలగించడానికి వీలులేదని కోర్టు ఆదేశించింది. **(రిట్ పిటీషన్ నెం. 21479/2007 మధ్యంతర ఉత్తర్వులు రిట్ పిటీషన్ మిస్‌లేనియన్ పిటీషన్ 2566/2009 తేది 1-05-2009).**

❖ అటవీ హక్కులు దరఖాస్తులపై విచారణ పెండింగ్‌లో వున్న అటవీ భూముల నుండి తొలగించడానికి ప్రభుత్వం చూస్తుందని పోడియం దేవయ్య అనే గిరిజనుడు రాష్ట్ర హైకోర్టులో కేసు వేసాడు. అటవీ హక్కుల చట్టం మరియు నియమాల కింద తన అటవీ హక్కులు గుర్తించాలని, విచారణ జరిపే ముందు నోటీసులు, తమ వాదన వినిపించుకోవడానికి తగిన అవకాశం ఇవ్వాలని హైకోర్టు అధికారులను

ఆదేశించింది. విచారణ పూర్తయ్యేంతవరకు అటవీ భూముల నుండి పిటీషనర్‌ను తొలగించరాదని కోర్టు ఆదేశించింది. **(రిట్ పిటీషన్ నెం. 2133/2009)**

❖ తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయితీ గ్రామ గిరిజనులు తాము సాగుచేసుకొనుచున్న చీపుర్లు అలాగే అడవులలో సేకరించుకుంటున్న చీపుర్లను బయట మార్కెట్‌కు పట్టుకొని వెళ్ళి అధిక ధరలకు అమ్ముకోవాలని చూస్తూన్నారు. అయితే అటవీ, జిసిసి అధికారులు రవాణాను నిలుపుదల చేస్తూ చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణదారులను వేధిస్తున్నారు. ఈ నేపధ్యంలో గిరిజనులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణలో అలాగే గిరిజనులు రవాణాలో అటవీ శాఖ, జిసిసి అధికారులు జోక్యం చేసుకోరాదని రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. **(రిట్ పిటీషన్ నెం. 12493/2012)**

❖ చత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతాల నుండి ఆంధ్ర, తెలంగాణా అటవీ ప్రాంతాలకు గొత్తికోయలు వలసలు వచ్చి అటవీ భూములు సాగు చేసుకుంటూ కొన్నేళ్ళుగా జీవనం సాగిస్తున్నారు. అయితే అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద వారి హక్కుల నిర్ధారణ కాకమునుపే అటవీశాఖ అధికారులు వారిని తొలగిస్తున్నారు. ఇటువంటి సమస్యపై హైకోర్టులో కేసు దాఖలు అయినది. రాష్ట్రహైకోర్టు జోక్యం చేసుకుంటూ వారి దరఖాస్తులు అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద విచారణ జరపాలని అది పూర్తయ్యేంతవరకు వారిని అటవీ భూమి నుండి తొలగించారాదని ఆదేశించింది **(రిట్ పిటీషన్ నెం. 26246/2010 తేది. 22-10-2014)**

❖ అటవీ భూములు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అటవీశాఖాధికారులు అటవీ భూమి నుండి తొలగించాలని చూస్తున్నారు. సాగుకు రక్షణ కల్పించాలని కోరుతూ సుంకిసాల వెంకయ్య తదితరులు రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. అయితే అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద దరఖాస్తు పెట్టుకునే గడువు 31-05-2008అని గడువు ముగిసిన తరువాత దరఖాస్తులు చెల్లవని అటవీ అధికారులు వాధించారు. అయితే వాస్తవానికి అటవీ హక్కుల చట్టం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి గడువు లేదని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వులు కూడా ఇచ్చింది. కోర్టు వాదనలు విన్న తరువాత అటవీ భూములలో పిటీషనర్లు సాగు చేస్తున్నారని బుజువు అయినందున అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద హక్కుల విచారణ పూర్తయ్యేంతవరకు వారిని భూములనుండి తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది.**(రిట్ పిటీషన్ 15719 /2012 తేది 11-6-2015).**



# 4. షెడ్యూల్డు ప్రాంత గ్రామసభ అధికారాలు

# (పెసా చట్టం)

## 1. గ్రామం - గ్రామసభ

### 1. షెడ్యూల్డు ప్రాంతాలలో గ్రామాలను ఎలా ప్రకటిస్తారు?

షెడ్యూల్డు ప్రాంతాలలో గ్రామాల జాబితాను రూపొందించవలసిందిగా సంబంధిత జిల్లాల కలెక్టర్లను ముందుగా గిరిజన సంక్షేమ కమీషనరు కోరవచ్చు. ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారితో జిల్లా కలెక్టరు సంప్రదించి, రూపొందించిన గ్రామాల ప్రతిపాదనను కమీషనరు సమీక్షించిన తర్వాత, షెడ్యూల్డు ప్రాంతాల గ్రామాలుగా ప్రకటిస్తారు.

### 2. "గ్రామాన్ని" ఎలా పరిగణించవచ్చు?

ఆచార సంప్రదాయాల ప్రకారం వారి వ్యవహారాలు నిర్వహించుకుంటూ నివశిస్తున్న ప్రజల ఆవాసం లేదా ఆవాసాల సముదాయం లేదా శివారు గ్రామం లేదా శివారు గ్రామాల సముదాయాలను "గ్రామం"గా పరిగణించవచ్చు.

### 3. గ్రామసభ అంటే ఏమిటి?

గిరిజన సంక్షేమ కమీషనర్ ప్రకటించిన ప్రతీ గ్రామానికి ఒక గ్రామసభ ఉంటుంది. గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాలో పేర్కొనబడిన వ్యక్తులందరూ గ్రామసభ సభ్యులుగా ఉంటారు. ఇటువంటి గ్రామసభకు స్థానిక పాలనలో కీలకమైన పాత్ర ఉంటుంది.

## 2. గ్రామసభ నిర్వహణ - పద్ధతి

### 1. మొదటి గ్రామసభ ఎవరు ఏర్పాటుచేస్తారు?

మొదటి గ్రామసభను నిర్వహించడానికి డిప్యూటీ తహసిల్దారు హోదాకు తక్కువ కానటువంటి అధికారిని ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి ఈ నియమాలు కింద నియమించాలి. గ్రామసభ సమావేశానికి సంబంధిత గ్రామ పంచాయితీ సర్పంచ్ అధ్యక్షత వహించాలి. సర్పంచ్ లేనప్పుడు సాంప్రదాయ గ్రామ పెద్ద/స్వయం సహాయక గ్రూపు గ్రామసభ సమావేశానికి అధ్యక్షత వహించవచ్చు. ఆ గ్రామసభ తొలి సమావేశంలో వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శిని ఎన్నుకుంటారు.



**2. గ్రామసభ ఉపాధ్యక్షుడి, కార్యదర్శిలను ఎలా ఎన్నుకుంటారు?**

మెజార్టీ గ్రామ సభ్యులు చేతులు ఎత్తడం ద్వారా గ్రామసభ ఉపాధ్యక్షుడిని, కార్యదర్శిని ఎన్నుకోవాలి. ఉపాధ్యక్షుడు, కార్యదర్శి షెడ్యూల్డు తెగకు చెందిన వారై ఉండాలి. వారి పదవీకాలం 5 సంవత్సరాలు.

**3. తర్వాత జరిగే గ్రామసభను ఎవరు నిర్వహిస్తారు?**

తర్వాత జరిగే గ్రామసభలకు గ్రామసభ వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షత వహిస్తారు. గ్రామ సభ నిర్వహణకు సెక్రటరీ భాధ్యత వహించాలి.

**4. గ్రామసభ నిర్వహణకు కోరం ఎంత?**

గ్రామసభ సభ్యులలో 1/3వ వంతు కంటే తక్కువగాకాకుండా ఉండి అందులో కనీసం 50 శాతం మంది ఎస్.టి. సభ్యులు హాజరును గ్రామసభ సమావేశానికి కోరంగా పరిగణిస్తారు.

**5. గ్రామసభను ఎన్ని సార్లు జరుపుకోవాలి?**

ఏడాదిలో కనీసం రెండుసార్లు గ్రామసభ సమావేశాలు నిర్వహించాలి. అంటే ఏప్రిల్ 14వ తేదీన, మళ్ళీ అక్టోబర్ 3వ తేదీన తప్పనిసరిగా జరపాలి. ఈ సమావేశాలు చట్టపరంగా జరుగవలసినవి.

**6. ఇంకెప్పుడు గ్రామసభలు నిర్వహించుకోవచ్చు?**

అవసారాన్నిబట్టి గ్రామసభలను ఎన్నిసార్లు కావాలనుకుంటే అన్నిసార్లు నిర్వహించుకోవచ్చు.

**7. గ్రామసభ ఎక్కడ జరపాలి?**

గ్రామంలో, గ్రామసభ సభ్యులందరికి అనుకూల సమయంలో, అనువుగా ఉన్న స్థలం వద్ద జరపాలి.



**8. గ్రామసభ సమావేశం సభ్యులకు ఎలా తెలియజేయాలి?**

గ్రామసభ జరగడానికి ముందుగానే నోటీసు ద్వారా లేదా ఇతరత్రా సంప్రాదాయ సమాచారం అందించే పద్ధతిలో సభ్యులకు సమావేశం గురించి కార్యదర్శి తెలియజేయాలి. నోటీసులో గ్రామ సభ సమావేశం జరిగే స్థలం, తేది, సమయం, సమావేశంలో చర్చించబోయే అంశాలు తెలియజేస్తే సభ్యులు చర్చించడానికి వీలుంటుంది. సమావేశం జరిగే ముందు కూడా సమావేశానికి హాజరయిన సభ్యులు అందరికీ అజెండా – కార్యక్రమ వివరాల తెలియజేయాలి.

**9. ఎవరు పాల్గొనాలి?**

గ్రామ సభ సభ్యులు అందరూ గ్రామసభలో పాల్గొనాలి. స్త్రీలు, ఒంటరి మహిళలు, ఇతర బలహీన, అశక్తతకు గురయిన వర్గాల వారందరూ తమ నిర్ణయాలు స్వేచ్ఛగా తెలియజేసే విధంగా గ్రామసభ నిర్వహించాలి.

**10. గ్రామసభ రిజిస్టరు**

సమావేశాలలో ఆమోదించిన గ్రామసభ తీర్మానాలను ఒక రిజిస్టరులో నమోదు చేసుకోవాలి. గ్రామసభ కార్యదర్శి/ఉపాధ్యక్షుడు సందర్భాన్ని బట్టి సభ్యుల సంతకం/వేలిముద్రలను తీసుకోవాలి. మీటింగ్ నోటీసు, హాజరు పట్టీ, గ్రామసభ కార్యక్రమావళికి సంబంధించి గ్రామ కార్యదర్శి రిజిష్టర్లు నిర్వహించాలి.

**11. గ్రామసభ నిర్ణయాలు ఎలా పొందుపరచాలి?**

గ్రామసభలో చర్చించిన అంశాలు మినిట్స్ పుస్తకంలో అందరికీ అర్థమయ్యే భాషలో వ్రాయాలి. గ్రామసభ సమావేశం ముగిసిన అనంతరం గ్రామసభ నిర్ణయాలను కార్యదర్శి చదివి వినిపించి, సభ్యుల ఆమోదం పొందాలి. ప్రతీ తీర్మానపు అంశాన్ని ప్రత్యేకంగా వ్రాసి ఆమోదం లేదా ఇతరత్రా వాటితో కలిపి గ్రామసభ ఆమోదం పొందాలి. సభ్యులు తమ ఆమోదాన్ని చేతులు ఎత్తడం ద్వారా తెలియజేయాలి.

**12. తీర్మానాలు ఎవరికి పంపాలి?**

గ్రామసభ ఆమోదించిన తీర్మానాలను నెల లోపు గ్రామసభ కార్యదర్శి సంబంధిత ప్రభుత్వ శాఖలకు/సంస్థలకు తగుచర్యలు నిమిత్తం పంపాలి.

**13. గ్రామసభ కమిటీలు ఏర్పాటు:**

గ్రామసభ తీర్మానాలు అమలు జరుపుకోవడానికి గ్రామసభ ఎంపిక చేసిన గ్రామసభ సభ్యులతో వివిధ గ్రామసభ కమిటీలు ఏర్పర్చుకోవచ్చు. గ్రామసభ కార్యదర్శి పంపిన గ్రామసభ తీర్మానాలు అమలు కోసం సంబంధిత అధికార్లతో,

వ్యక్తులతో మాట్లాడి అనుకూల నిర్ణయాలు పొందేందుకు గ్రామకమిటీలు భాధ్యత తీసుకోవాలి. తీర్మానాల అమలు ప్రక్రియలో కమిటీలు గ్రామసభకు మరియు సంబంధిత అధికార్లకు మధ్య సంధానకర్తగా వ్యవహరించవచ్చు.

## ఇతర కమిటీలతో సమన్వయం:

ప్రస్తుతం గ్రామాలలో ఏర్పరిచిన నీటివినియోగ సంఘం, విద్యా కమిటీలు, వాటర్‌షెడ్ అభివృద్ధి కమిటీ, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ సంఘాలు, తల్లుల కమిటీ, స్వయం సహాయక సంఘాలు (ఎస్.హెచ్.జి), డ్వాక్రా గ్రూపులు, వెలుగు, గ్రామ సమాఖ్య (వి.ఓ), వనసంరక్షణ సమితి వంటి వివిధ ప్రభుత్వ ప్రమేయంతో ఏర్పడిన కమిటీలు ఆయా సంఘాల ప్రతిపాదనలు గ్రామసభ ముందు ఉంచి ప్రజల అభిప్రాయాన్ని, నిర్ణయానికి అనుగుణంగా అమలు చేయాల్సిఉంటుంది. గ్రామసభ నిర్ణయాలు అమలు విషయంలో గ్రామసభ కమిటీలు కూడా ప్రభుత్వం ఏర్పర్చిన కమిటీల సమన్వయంతో పనిచేయవచ్చు. ఆ విధంగా జరిగితేనే ప్రజల మనోభావాలకు, నిర్ణయాలకు గ్రామసభ తీర్మానం అద్దంపట్టినట్లవుతుంది. గ్రామాలలో స్వావలంబన, ఆదివాసీల స్వయంపాలన, సాధికారిత రూపుదిద్దుకోవడానికి వీలవుతోంది.

## గ్రామసభల కమిటీలు- బాధ్యతలు.

**1. సహజ వనరుల కమిటీ:** గిరిజన, గిరిజనేతర భూమి వివాదాలు, అటవీ హక్కుల గుర్తింపు, భూమి లేని పేదలకు ప్రభుత్వ భూమి అస్సైన్‌మెంట్, పట్టా ఉండి భూమి స్వాధీనంలో లేకపోవడం, స్వాధీనం ఉండి పట్టా లేని సమస్యలు, భూమి, అటవీ భూమి అభివృద్ధి, భూమి వినియోగంలో మార్పు, చిన్న తరహా నీటి వనరులు నిర్వహణ, వాటి సద్వినియోగం వంటి అంశాలకు సంబంధించిన గ్రామసభ చేసిన తీర్మానాలు అమలు అయ్యేలా కమిటీ కృషిచేయవచ్చు.

**2. ఆరోగ్య/విద్యా కమిటీ:** ఐ.సి.డి.ఎస్ కార్యక్రమాలు, గ్రామస్థాయి మెడికల్ సిబ్బంధి పనితీరు, ఆరోగ్య, వైద్య సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలు మరియు పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు, నిర్వహణ, పాఠ్యపుస్తకాలు అందుబాటు, విద్యాహక్కుల చట్టం కింద పేర్కొనబడిన మౌలిక సదుపాయాలు/హక్కులు, బడిమానిన పిల్లలు పాఠశాలలో చేర్పించే విషయంలో, కుల ధృవీకరణ పత్రాల మంజూరుకు సంబంధించిన గ్రామసభ తీర్మానాలు ఆరోగ్య, విద్యా కమిటీలు అమలు కోసం ప్రయత్నించవచ్చు.



**3. మౌలిక సదుపాయాల కల్పన కమిటీ:** విద్యుత్తు, రహదార్లు, మురుగు కాలువలు, రక్షిత మంచినీటి పథకాలు, కమ్యూనిటీ భవనం, పాఠశాల/అంగన్ వాడీ భవనాలు, ఇతరత్రా మౌలిక సదుపాయాల విషయంలోమౌలిక సదుపాయాల కల్పన కమిటీ గ్రామసభ నిర్ణయాలు అమలు కోసం ప్రయత్నించవచ్చు.

**4. మార్కెటింగ్ కమిటీ:** గిరిజనులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులు సేకరించుకున్నఅటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, విలువాధారిత వ్యవసాయ, అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్, వస్తుమారక విషయంలోధరల అంచనా, తదితర మార్కెటింగ్‌కు సంబంధించిన విషయాలలో గ్రామసభ చేసిన తీర్మానాల అమలు కోసం మార్కెటింగ్ కమిటీ భాధ్యత తీసుకోవచ్చు.

**5. నిఘా, పర్యవేక్షణా కమిటీ:** గ్రామసభ తీర్మానాల మేరకు ప్రభుత్వ పథకాలు అమలు మరియు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పనులు నిర్వహణపై నిఘా, పర్యవేక్షణ, సంబంధిత క్షేత్రస్థాయి నివేదికలు/వివరాలు గ్రామసభ ముందు ఉంచటం వంటి బాధ్యత కమిటీ చేపట్టవచ్చు.

**6. గిరిజన సాంస్కృతిక కమిటీ:** గిరిజన ఆచార, సాంప్రదాయ పరిరక్షణ, గిరిజన సంప్రదాయ వేడుకల నిర్వహణ, సంప్రదాయ వివాద పరిష్కారం సంబంధించిన గ్రామసభ తీర్మానాలను గిరిజన సాంస్కృతిక కమిటీ అమలు కోసం బాధ్యత తీసుకోవచ్చు.

**7. న్యాయ వ్యవహారాల కమిటీ:** న్యాయ సలహాలు మరియు సహాయం పొందే విషయంలో గ్రామసభకు ఇతర న్యాయవాదులకు/ప్రభుత్వ సంస్థలకు మధ్య సంధానకర్తగా కమిటీ వ్యవహరించవచ్చు. గ్రామసభ తీర్మానాల న్యాయబద్ధత విషయంలో తగు సూచనలు, సలహాలు పొందే విషయంలో న్యాయ వ్యవహారాల కమిటీలు భాధ్యత తీసుకోవచ్చు. గ్రామసభ తీర్మానాల మేరకు న్యాయ వ్యవహారాల కమిటీ వ్యవహరించాల్సి ఉంటుంది.

## 3. గ్రామసభ తీర్మానాలపై సమీక్ష:

(i) గ్రామసభ తీర్మానాన్ని విబేధించే వ్యక్తి లేదా సంస్థ అట్టి తీర్మానం ఆమోదం పొందిన 60 రోజుల్లోగా గిరిజన సంక్షేమ కమీషనరుకు అప్పీల్ చేసుకోవచ్చు. గ్రామసభ నిర్ణయానికి సంబంధించి వాస్తవికత లేదా చట్ట బద్దత గురించి విచారణ జరిపి, గిరిజనుల ప్రయోజనాలకు హాని జరగకుండా ఉండే ఆదేశాలు కమీషనరు జారీ చేయవచ్చు.

(ii) కమీషనరు జారీచేసిన ఆదేశాలపై అభ్యంతరాలుఉంటే అవి వెలువడిన 90 రోజులల్లోగా ప్రభుత్వాన్ని పునఃవిచారణ జరపమని పిటీషన్ దాఖలు చేయవచ్చును.

(iii) కమీషనర్ ఉత్తర్వులను సమీక్షించి గిరిజనుల ప్రయోజనాల హని కలుగకుండా తగు ఉత్తర్వులు జారీ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

## గ్రామసభ నిర్వహణ - గుర్తుంచుకోవలసిన ఆంశాలు

i గ్రామసభ నిర్వహణలో గ్రామ సభ తేది నిర్ణయించడం ముఖ్యమైనది. అందరికీ ఆమోదయోగ్యమైన తేది నిర్ణయించుకోవాలి.

ii గ్రామసభ నిర్వహణ తేది, కొంత గడువు ముందు తెలియజేయాలి.

iii యువకులు, స్త్రీలు, అన్ని వర్గాల వారు హాజరుయ్యేలా చూసుకోవాలి.

iv గ్రామసభ నిర్ణయాలు అందరికీ తెలియావచ్చేలా ఎక్కడైనా పొందుపర్చాలి. రానివారు తెలుసుకోగల్గుతారు.

v అంతకు ముందు జరిగిన గ్రామ సభ విశేషాలు తదుపరి గ్రామసభలో తెలియజేసుకోవచ్చు.

vi గ్రామసభ హాజరు పట్టి నిర్వహించాలి.

vii చర్చల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేలా చూడాలి.

viii గ్రామసభలో ఎజెండా అంశాలు దేనికదే విడివిడిగా చర్చించి, తీర్మానాలు చేయాలి.

ix కోరం వచ్చేలా చూసి సభ నిర్వహించుకోవాలి (కోరం అంటే గ్రామసభ మొత్తం సభ్యులలో 1/3 వంతు సభ్యులు హాజరు కావాలి. అందులో కనీసం సగం గిరిజనులు ఉన్నప్పుడే గ్రామ సభ నిర్వహించాలి).

x గ్రామసభ తీర్మానాలు పుస్తకములలో వ్రాసుకోవాలి.

xi గ్రామసభ తీర్మానాల కాపీలను నాలుగు వారాలలోగా సంబంధిత అధికార్లకు పంపించాలి.



## గ్రామసభ మౌలిఖఅధికారాలు

## (సమీక్ష, పర్యవేక్షణ, నిర్ణయాధికారం)

## గ్రామసభ నిర్ణయం కోసం ముందుంచాల్సిన అంశాలు:

**1. గ్రామ వ్యవసాయ ఉత్పాదక ప్రణాళికలు:** గ్రామంలో ఏయే పండ్ల తోటలు, ఆహారపంటలు, అటవీ ఫలసాయం ఇచ్చే మొక్కలు వేసుకోవాలి? వ్యవసాయ పద్ధతులు వాటికి సంబంధించిన వ్యవసాయ ప్రణాళికలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి వ్యవసాయ ఉత్పాదక ప్రణాళికలు గ్రామసభ ముందు ఉంచాలి.

**2. గ్రామాలలో ఉన్న ఉమ్మడి భూముల జాబితా:** గ్రామానికి చెందిన పోరంబోకు భూములు మరియు ఇతర సంబంధిత వివరాలు గ్రామసభ ముందు ఉంచాలి. గ్రామకంఠం, పోరంబోకు భూములు,చెర్వులు, సంప్రదాయ భూములు, మగనాల మెట్ట, పశువుల మేత ప్రదేశాలు, పుంతలు, ఫలసాయం ఇచ్చే వృక్షాలు, తోపులు, పంట నూర్చుకొనే స్థలాలు, స్మశాన వాటికలు వంటి వాటి వివరాలపై గ్రామసభ చర్చించి వాటి వినియోగంపై తగు నిర్ణయాలు తీసుకోవచ్చు.

**3. ఇంటి, ఇతర స్థిరాస్థుల యాజమాన్యాల బదలాయింపులు:** గ్రామంలో ఇండ్లు, భూముల అమ్మకాలు, కొనుగోలు ఇతరత్రా బదలాయింపులు జరిగితే వాటికి సంబంధించిన కొనుగోలు, అమ్మకందార్లు పేర్లు మరియు గిరిజనులు కాకపోతే ఆయా గిరిజనేతర్ల పేర్లు, చిరునామా, భూముల వివరాలు (సర్వే నెంబరు, విస్తీర్ణం, పట్టా), భూమి విక్రయధర, తదితర వివరాలు గ్రామసభ ముందుంచాలి. గ్రామసభ యాజమాన్యం బదలాయింపుల వల్ల కలిగే పర్యావసనాలు సమీక్షించి తీర్మానం చేయవచ్చు.

**4. గ్రామ పంచాయతీ ఆమోదించిన బడ్జెట్ అంచనాల ఆడిట్ నివేదికలు:** గ్రామ పంచాయతీ గతంలో తలపెట్టిన కార్యక్రమాలను కూడా గ్రామసభలు సమీక్షిస్తాయి. గ్రామ పంచాయతీ జమ,ఖర్చులు, వివరాలుపై ఆడిట్ నివేదిక గ్రామ సభకు సమర్పించవలసి వుంటుంది. గత సంవత్సరం అమలు చేసిన కార్యక్రమాల నివేదిక కూడా గ్రామసభ ముందుంచవలసి వుంటుంది. గత సంవత్సరం గ్రామ పంచాయతీ చేపట్టిన పనుల తీరు, పరిస్థితిని పరిశీలించేందుకు సభ్యులకు అవకాశం ఉంటుంది. గ్రామసభలో ప్రతీ అంశాన్ని చర్చించి, నిర్ణయాలు తీసుకోవడంతో గ్రామపంచాయితీ నిర్వాహకుల జవాబుదారీ, పారదర్శకత పెరుగుతోంది. మంచి గ్రామ పరిపాలనకు దారితీస్తుంది. పంచాయితీ, ప్రభుత్వ అధికార్ల భాధ్యత పెంచుతోంది.

**5. గ్రామ పంచాయతీకి పన్నులు, రుసుముల బకాయిలు ఉన్న బకాయిదారుల జాబితా:** గ్రామసభ సభ్యులు గ్రామ పంచాయితీకి చెల్లించాల్సిన పన్నులు, బకాయిదార్ల జాబితా తయారు చేసి గ్రామసభ చర్చించాలి. పన్నుల చెల్లింపు జరిగేలా ప్రయత్నించాలి.

**6. చౌక ధర దుకాణం/ డి.ఆర్.డిపో పనితీరు:** గ్రామంలో కుంటుంబాల వారీగా రేషన్ కార్డులు, వాటిపై పేర్కొన్న రేషను వివరాలు తెలుసుకోవాలి. గ్రామానికి కావలసిన మొత్తం రేషను ఎంత? ఆవిధంగా గ్రామానికి రేషన్ వచ్చిందాలేదా తెలుసుకోవాలి. వచ్చిన రేషన్ బియ్యం, కిరోసిన్, ఇతర వస్తువులు రిజిస్టర్‌లో సెల్స్ మెన్ నమోదు చేసాడా లేదా? ప్రభుత్వం పంపిన రేషన్ కార్డులో పేర్కొన్న విధంగా సరఫరా అవుతున్నదీ లేనిదీ పర్యవేక్షించాలి. డిపో సక్రమ నిర్వహణ, ప్రజలకు అనుకూల సమయంలో నిర్వహిస్తున్నదీ లేనిదీ గ్రామసభ సమీక్షించవచ్చు.

**7. అంగన్‌వాడీ పనితీరు:** అంగన్‌వాడీ కేంద్రం సక్రమంగా నిర్వహిస్తున్నదీ లేనిదీ చూడాలి. పిల్లలకోసం ప్రభుత్వం రూపొందించిన ఐ.సి.డి.ఎస్, మరియు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు అమలవుతున్నాయా లేదా తెలుసుకోవాలి. ప్రభుత్వ పథకాలు ఆశించిన లక్ష్యం నెరవేరుతున్నదీ లేనిదీ గ్రామసభలు సమీక్షించవచ్చు.

**8. సబ్ సెంటర్స్ పనితీరు:** అదే విధంగా సబ్ సెంటర్ల పనితీరు, అవి అందించాల్సిన సదుపాయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవచ్చు.

**9. పాఠశాలల/ సంక్షేమ హాస్టళ్ళ పనితీరు:** పాఠశాలలు మరియు సంక్షేమ హాస్టల్స్ సక్రమంగా నిర్వహిన్నదీ లేనిదీ పర్యవేక్షించవచ్చు. పాఠశాలలకు టీచర్ క్రమంగా వస్తున్నారా లేదా? పాఠ్యాంశాలు బోధన సక్రమంగా జరుగుతున్నదీ లేనిదీ తెలుసుకోవాలి. విద్యాహక్కు చట్టం కింద మౌలిక వసతులు, హక్కుల అమలు గ్రామసభలు సమీక్షించి నిర్ణయాలు తీసుకోవచ్చు.

**10.తాగునీటి సౌకర్యం:** గ్రామంలో ఉన్న త్రాగునీటి సౌకర్యాలు సమీక్షించాలి. కలుషిత నీరు తాగితే అనారోగ్యానికి గురవుతారు. రక్షిత మంచినీటి పథకాల అమలు కోసం గ్రామసభలు చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవచ్చు. తాగునీటి సౌకర్యం పౌరుల హక్కుగా గ్రామసభ గుర్తించాలి.

**11.విద్యుత్ సౌకర్యం:** గ్రామంలో విద్యుత్ సరఫరా, విద్యుత్ సౌకర్యం వంటి సమస్యలపై గ్రామసభ తీర్మానాలు చేయవచ్చు.



**12. ఇతర అభివృద్ధి కార్యక్రమాలు.**

**(ఎ) గ్రామాభివృద్ధి - ప్రణాళిక:** ప్రతి కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలియపరిచే వివరాలు రూపొందించిన గ్రామ ముఖ చిత్రాన్ని గ్రామసభ ఆమోదించాలి.వ్యక్తిగత/సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలు చేయడంలో గ్రామసభ భాగస్థులుగా చేయాలి. సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు గ్రామసభ అనుమతి అవసరం.

గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసుకొనే ముందు గ్రామంలో ఉండే వనరులు, ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకోవాలి. గ్రామ ప్రజలు అందరూ కలసి అవగాహన చేసుకొనేందుకు సామాజిక చిత్రపటం తయారు చేసుకోవచ్చు, గ్రామసభ అనుమతితోనే అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. గ్రామసభ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాల రచన సాగాలి. పెసా చట్టం ప్రభుత్వ పథకాల లబ్దిదారులను గుర్తించి, ఎంపికచేసే అధికారం గ్రామసభలకు ఇచ్చింది. దీంతో లబ్దిచేకూరవలసిన వ్యక్తులకు లబ్ది చేకూర్చే అవకాశం ఉంటుంది. గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయితీలు/ఇతర ప్రభుత్వ శాఖలు అమలు చేస్తాయి. అమలు చేయడంలో అయ్యేఖర్చు విషయంలో గ్రామసభకు జవాబుదారీగా పంచాయితీలు /ప్రభుత్వ అధికారులుఉండాలి. గ్రామసభకు విడుదల చేసిన నిధులు విషయంలో సంబంధిత సంస్థ/ప్రభుత్వ శాఖకు నిధుల వినియోగ ధృవ పత్రాన్ని సమర్పించాలి. (మోడల్ నమూనా చూడవచ్చు)

**(బి)చిన్న తరహా నీటి వనరుల నిర్వహణ:**

ప్రజల సమిష్ట ప్రయోజనాల కోసం చిన్న తరహా నీటి వనరుల ప్రణాళిక మరియు నిర్వహణ భాధ్యత గ్రామసభపై ఉంటుంది. కొత్త నీటి వనరుల ఏర్పాటు కూడా చిన్నతరహా నీటి వనరుల ప్రణాళికలో భాగంగానే చూడాలి.

**గ్రామసభ చర్చించుకోవలసిన అంశాలు:** సాగుభూమి విస్తీర్ణం ఎంత? వాటికి సాగునీటి సదుపాయ అవకాశాలు వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే విషయాలపై చర్చించుకోవచ్చు. కొండలపై కురిసిన వర్షపు నీరు నిరుపయోగంగా పార్లిపోతుంది. నీటి వనరులు సద్వినియోగం చేసుకొనే విధంగా చెక్‌డామ్‌లు ఇతర నీటి నిల్వ నిర్మాణాలు నిర్మించుకోవడం వంటి చర్యలు విషయంలో గ్రామసభ చర్చించి తీర్మానాలు చేయవచ్చు. అలానే తాగునీటికోసం నీటివనరుల వినియోగం గురించి, చెర్వులలో చేపల పెంపకం ద్వారా జీవనోపాధి మెరుగుకోసం గ్రామసభ

చర్చించవచ్చు. గ్రామస్థాయిలో చిన్నతరహా నీటివనరుల వినియోగంపై సమీక్ష జరిపి కార్యక్రమాలు రూపొందించి అమలు జరపటం వంటి విధులు గ్రామసభ నిర్వర్తించవచ్చు.

**(సి) చిన్న తరహా అటవీ ఉత్పత్తుల యాజమాన్యం మరియు విక్రయము:**

చిన్న తరహా అటవీ ఉత్పత్తుల యాజమాన్యంపై గ్రామసభకు హక్కు ఉంటుంది. చిన్న తరహా అటవీ ఫలసాయం కొనుగోలు విషయంలో గిరిజన సహకార సంస్ధకు గుత్తాధిపత్యం ప్రభుత్వం కల్పించింది. గిరిజనులకు గిట్టుబాటుధర చెల్లించి మధ్యదళారీల దోపిడీ నుంచి విముక్తి చేసేందుకు జి.సి.సి (గిరిజన సహకార సంస్ధ)కు అధికారం ఇచ్చింది. అయితే గిరిజనులు సేకరించుకొంటున్న చిన్నతరహా అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చెల్లించడంలో మరియు దళారుల దోపిడీ నుండి కాపాడే విషయంలో జి.సి.సి విఫలమయింది. జి.సి.సి గిట్టుబాటు ధర చెల్లించకపోతే ఎవరు ఎక్కువ ధర చెల్లిస్తే వారికే గ్రామసభ తీర్మానం మేరకు అమ్మవచ్చు. అయితే గిరిజనులు సేకరించుకుంటున్న అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరల విషయంలో ఇతరులు మోసగించకుండా రక్షణ కల్పించే విషయంలో జి.సి.సి భాద్యత కొనసాగించవచ్చు.



**అటవీ ఉత్పత్తులు సేకరణదారుల వివాద పరిష్కారం:**

చిన్నతరహా అటవీ ఉత్పత్తులు సంప్రదాయక సేకరణ, యాజమాన్యం, వినియోగం సంబందించిన హద్దుల విషయంలో ఏదైనా వివాదం తలెత్తినప్పుడు పరిష్కారం కోసం సేకరణదారుడు పరిష్కారం కోసం గ్రామసభను కోరవచ్చు. అటువంటి సేకరణదారులనుండి చిన్నతరహా అటవీ ఉత్పత్తి యాజమాన్య హక్కులపై



వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వివాదాన్ని పరిష్కరిస్తూ గ్రామసభ ఒక తీర్మానాన్ని చేయవచ్చు.

గ్రామసభ తప్పనిసరిగా చిన్నతరహా అటవీ ఉత్పత్తి సేకరణదారుల పేర్లతో కూడిన రిజిస్టరును నిర్వహించాలి.గ్రామసభ కనీసం అమ్మకం ధర కూడా చిన్నతరహా అటవీ ఉత్పత్తులకు ప్రకటించుకోవచ్చు. లేదా ఇతరత్రా బయట దొరికే మారకం విలువనుబట్టి వస్తుమార్పిడికి ధర నిర్ణయించుకొని తీర్మానించుకోవచ్చు. పంచాయితీలో ఉండే అన్ని గ్రామసభలు ఉత్పత్తుల గిట్టుబాటు ధర విషయంలో చర్చించుకొని తీర్మానం చేసుకుంటే బాగుంటుంది. సేకరించుకొన్న అటవీ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుంది. దళారీల మోసం తగ్గుతుంది.

సేకరణదారులు, చిన్న తరహా అటవీ ఉత్పత్తిదారులు బయట మార్కెటులో అమ్ముకొనేందుకు గ్రామసభ రవాణా పర్మిట్‌లు కూడా జారీచేయవచ్చు. చిన్న తరహ అటవీ, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకందార్లకు ఇతరుల నుంచి వచ్చే అంటంకాలు అధిగమించడానికి గ్రామసభ అండగా ఉండవచ్చు.

అటవీ ఫలసాయం ఇచ్చే మొక్కల పెంపకం విషయం గ్రామసభ తీర్మానాలు చేసి వాటి అమలుకు అటవీ శాఖను కోరవచ్చు. చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణ క్రమబద్ధీకరణకు సంబంధించిన నియమాలు కూడా ఏర్పర్చుకోవచ్చు. అటవీ ఫలసాయం ఇచ్చే చెట్లు పునరిజ్జీవంకోసం, రక్షణ కోసం నిర్ణయం తీసుకోవచ్చు. ఈ చర్చలన్నీ చిన్నతరహా అటవీ ఫలసాయ యాజమాన్యం హక్కులో భాగాంగానే చూడవచ్చు.

**(డి) భూముల అన్యాక్రాంతం నిరోధించడం మరియు అన్యాక్రాంతం కాబడిన గిరిజనుల భూమిని తిరిగి స్వాధీనం చేయడం:**

షెడ్యూల్డు ప్రాంతాల్లో గిరిజనుల, గిరిజనేతరుల మధ్య భూమి బదలాయింపులు చెల్లవు. అలాగే గిరిజనేతర్లు, గిరిజనేతర్ల మధ్య కూడా భూమి బదలాయింపులు చెల్లవని 1/70 నిబంధనలు స్పష్టంచేస్తున్నాయి. గిరిజనుల భూమి రక్షణకు రూపొందించిన భూమి బదలాయింపు నిబంధనలు 1/70 సరిగ్గా అమలుకు నోచుకోవడంలేదు. దీని కారణంగా గిరిజనుల భూమి అన్యాక్రాంతం జరుగుతుంది. గిరిజనుల భూమి తిరిగి రాబట్టుకోవడంలో గిరిజనులు విఫలయత్నం చేస్తున్నారు. గిరిజనుల భూమి అన్యాక్రాంతాన్ని నిరోధించడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. గిరిజనుల భూమి అన్యాక్రాంతాన్ని నిరోధించే హక్కు అన్యాక్రాంతం కాబడిన భూమిని చట్టబద్ధంగా తిరిగి రాబట్టేందుకు గ్రామసభకు అధికారం పంచాయితీరాజ్ చట్టం (పెసా) కల్పించింది.

(1) భూమి విషయంలో గ్రామసభ నిర్వహించవలసినవి:

(ఎ) సాగుదార్లుతో సహా పట్టాదారుల పేర్లు కలిగివున్న భూమి విస్తీర్ణం వివరాలతో కూడిన భూ కమతాదారుల జాబితాను తయారుచేసుకోవచ్చు.

(బి) సామాజిక హోదా, పట్టాదార్లు, నిజమయిన గిరిజనుడో కాదా అనే విషయాన్ని పరిశీలించవచ్చు.

(సి) గిరిజన మహిళ పేరిట భూములు కొనుగోలు చేసి, గిరిజనేతరుడు అనుభవిస్నుదీ లేనిదీ పరిశీలించవచ్చు.

(డి) అవసరమనుకుంటే క్షేత్రస్థాయిలో భూములను గిరిజనులు సాగుచేస్తున్నదీ లేదా ఇతరాత్రా తీసుకున్న భూములను గిరిజనేతర్లు సాగు చేస్తున్నదీ పరిశీలించే అధికారం ఉంటుంది.

(ఇ) ప్రభుత్వ భూమి అస్సైన్‌మెంటు కోసం లబ్ధిదారుల జాబితాను ఆమోదించే అధికారం.

(ఎఫ్) సమగ్ర దర్యాప్తు అనంతరం భూముల ఆక్రమణలు భూ బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు(1 ఆఫ్ 1970) కి విరుద్ధంగా ఉన్నాయని సంతృప్తి చెందినట్లయితే, గ్రామసభ ఒక తీర్మానాన్ని చేయవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం) లేదా ఆర్.డి.ఓ కి తదుపరి చర్యలు నిమిత్తం పంపించవచ్చు.

(2) భూముల స్వాధీన విషయంలో తలెత్తే వివాదాలను గ్రామసభ సమావేశాన్ని నిర్వహించి, విచారణ జరిపి తదుపరి చర్యలు చేపట్టవలసిందిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లేదా ఆర్.డి.ఓను కోరుతూ తీర్మానం చేయవచ్చు.

(3) గిరిజనుల భూమి అన్యాక్రాంతం జరిగిందని ఏదైనా ఫిర్యాదుపై లేదా స్వయంగానే గ్రామసభ సమావేశాన్ని నిర్వహించి, ఆ భూమిని తిరిగి గిరిజనులకు స్వాధీనం చేసేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లేదా ఆర్.డి.ఓ చర్యలు నిమిత్తం సముచిత తీర్మానం చేసి పంపించవచ్చు.

(4) గ్రామసభ తీర్మానాన్ని విభేధించేవారు తీర్మానం తేదీనుండి 60 రోజుల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లేదా ఆర్.డి.ఓ అధికారికి ఒక పిటీషను దాఖలు చేసుకోవచ్చు.



(5) 1 ఆఫ్ 1970భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనల క్రింద వ్యవహరిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లేదా ఆర్.డి.ఓ అధికారి పిటీషనును అనుమతించడం లేదా తిరస్కరించడం లేదా పునఃపరిశీలన కోసం తిరిగి సంబంధిత గ్రామసభకు పంపవచ్చు.

(6) అలా పంపబడిన పిటీషనును 30 రోజులలోపు గ్రామసభ సమావేశమై, వాదనలు విన్న తర్వాత నిర్ణయాన్ని, తీర్మాన రూపంలో ఆ అధికారికి పంపవచ్చు.

(7) గ్రామసభ తీర్మానాన్ని పరిశీలించి, పిటీషనును ఆమోదిస్తూ లేదా తిరస్కరిస్తూ సముచిత ఉత్తర్వును ఆ అధికారి జారీ చేయవచ్చును.

(8) 1 ఆఫ్ 1970 భూమి కేసుల్లో తప్పనిసరిగా సంబంధిత గ్రామసభను అభిప్రాయం కోసం భాగస్థులుగా చేయాలి. గ్రామసభ అభిప్రాయాన్ని తగురీతిలో విచారించాలి.

(9) ప్రతీ గిరిజన, గిరిజనేతర భూమి కేసుల్లో తీర్పు ప్రతులను సంబంధిత గ్రామసభకు విచారణాధికారి పంపించాలి.

(10) గిరిజనునికి భూమి తిరిగి అప్పగించే సమయంలో జరిపే పంచనామా పత్రాలపై గ్రామసభ సభ్యుని నుంచి సంతకాన్ని తీసుకోవాలి.



**(ఇ) ఎక్సైజ్:**

1. గ్రామంలో మద్యం ఉత్పత్తి లేదా తయారీ కోసం మద్యం ఉత్పత్తి యూనిట్‌ను నెలకొల్పాలనే ఉద్దేశ్యంపై ఎక్సైజ్ శాఖ గ్రామ సభ అభిప్రాయం కోరాలి. గ్రామసభ 4 వారాలలోపు ఒక తీర్మానం రూపంలో తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి. గ్రామసభ తీర్మానం ఆధారంగా గ్రామంలో మద్యం ఉత్పత్తి/తయారీ విషయంలో ఎక్సైజ్ శాఖ తదుపరి చర్యలను సంబంధిత గ్రామసభకు తెలియజేయాలి.

2. గ్రామంలో మద్యం దుకాణాలు తెరవడానికి కావలసిన లైసెన్సులు మంజూరు చేయడానికి ముందుగా గ్రామసభను సంప్రదించాలి. గ్రామసభ నాలుగు వారాలలోపు తమ అభిప్రాయాన్ని తీర్మానం ద్వారా తెలియజేయాలి. లైసెన్సు కేవలం స్థానిక గిరిజనులకు మాత్రమే మంజూరు చేయాలి.

3. గ్రామంలో మద్యం దుకాణం/బార్‌ను ప్రారంభించడానికి కావలసిన లైసెన్సును మంజూరు చేస్తున్నట్లు లేదా నిరాకరిస్తునట్లుగా ఎక్సైజ్ శాఖ వ్రాత పూర్వక ఉత్వర్వుల ద్వారా గ్రామ సభకు తెలియచేయాలి. ఈ విషయంలో గ్రామసభ తీర్మానానికి కట్టుబడి ఉండాలి, అదే అంతిమమైనది.

4. గిరిజనుల వివాహాలు, ఇతర సామాజిక మతపరమైన వేడుకలో మరియు వారి సాంస్కృతిక గుర్తింపు కోసం, అమ్మడానికి వీలులేకుండా కేవలం స్థానికంగా మద్యాన్ని వినియోగించడానికి వారి వారి గ్రామంలో నివసించే షెడ్యూల్డు తెగల వారు బట్టీ/ఉత్పత్తి చేయడానికి సాంప్రదాయ మద్యం పరిమాణాన్ని గ్రామసభ నిర్ణయించాలి.

**గ్రామసభలు జరుగకుండానే జరిగినట్లు వేలిముద్రలు, సంతకాలు తీసుకొని మోసం చేస్తున్నారు. సమావేశాలలో చర్చిస్తున్న విషయాలు ఒకటికాగా తీర్మాన కాగితాలు మరొకటి తయారు చేస్తున్నారు. నిరక్షరాస్యత, అమాయకత్వానికి తోడు సారామత్తులో ఉన్న గిరిజనులను అనేక స్వార్థపర శక్తులు దోపిడీ చేస్తున్నాయి. గిరిజన అభివృద్ధి కుంటుపడుతుంది. మధ్యపానం పూర్తిగా నిషేధించాలా గ్రామసభలు నిర్ణయించవచ్చు.**

**(ఎఫ్) ఆచార సంప్రదాయాలు పరిరక్షించుకునే హక్కు, వివాదాలు పరిష్కరించుకునే హక్కు.**

సంప్రదాయంగా వస్తున్న పంచాయితీలకు సంబంధించిన వ్యక్తిగత, ఆస్తుల వివాదాలను గ్రామసభ పరిష్కరించుకోవచ్చు. కుటుంబ, వివాహ, మనోవర్తి తగాదాలు, పంట నష్టం, భూమి పంపకాలు, భూమి ఆక్రమణలు వంటి తగాదాలు



పరిష్కరించవచ్చు. ప్రభుత్వ చట్టాల విధానాలకు వ్యతిరేకం కానటువంటి తగాదాలు గ్రామసభ పరిష్కరించవచ్చు.

ఆదిమవాస ప్రాంతాలకు చొరబడిన మైదాన ప్రాంత సంస్కృతి, ఆదివాసుల ఐకమత్యానికి, భాష, సాంస్కృతిక, సామాజిక జీవన విధానానికి ప్రతిబంధకంగా తయారయింది. వంశపారంపర్యంగా వస్తూ విలువలు కలిగిన ఆదిమవాస సంస్కృతిని కనుమరుగు చేయడానికి 'మైదాన' సంస్కృతి దోహదపడుతుంది. ఆదిమవాసుల గుండెల్లో సంబరానికి సంకేతంగా నిలిచిన ఆట, పాట, సంప్రదాయక నృత్యాలు క్రమేపీ అదృశ్యమవుతున్నాయి. వాటి స్థానంలో అశ్లీల సినీ సాహిత్యం ఆక్రమిస్తోంది.



జొన్న, కంది, అపరాలు, మామిడి, చిక్కుడు, సామ మున్నగు పంటలు చేతికి రాగానే కొత్తలు(పండుగలు) జరుపుకొనే సంస్కృతి గిరిజనులకు ఉంది. ప్రకృతిని ఆరాధించే ఆచార సంప్రదాయం ఆదిమవాసుల్లో ఉంది. భూదేవి, గంగానమ్మ వంటి గ్రామ దేవతలను కొలుస్తూ ప్రధాన పంటలు రాగానే సంబరంతో నైవేద్యం సమర్పించే ఉన్నత విలువలు గల సంస్కృతి వారిలో ఉంది. వారి ఆచారం సహజ వనరుల పట్ల గల ప్రేమకు సంకేతం.

హిందూ జీవన విధానం, వారి వివాహ పద్ధతుల ప్రభావం ఆదిమవాసుల జీవన విధానంపై పడడంతో ఎంతో వ్యయభారం, సమస్యలు మోయవలసి వస్తోంది. వైవాహిక సంబంధ సమస్యలు లేని ఆదిమవాస ప్రాంతాల్లో సామాజిక దురాచారాన్ని చాటే మైదాన ప్రాంత 'వరకట్న' సంస్కృతి ప్రబలి ఆదిమవాసులను సామాజిక అనైక్యత, ఆర్థిక దుస్థితికి గురిచేస్తోంది. ఈ నేపధ్యంలో గ్రామసభ అధికారాలు వినియోగించు కొని గిరిజన సంస్కృతిని పరిరక్షించుకోవాలి.

**(జి) మహిళా, శిశు సంక్షేమం:**

గ్రామసభ అంగన్‌వాడి కేంద్రాల బడ్జెట్‌ను ఆమోదించే అధికారం ఉంది. అందుకుగాను సంబంధిత శాఖ అంగన్‌వాడీ కేంద్రాల బడ్జెట్ ప్రతిపాదనను గ్రామసభ ముందు చర్చించడానికి, నిర్ణయం తీసుకోవడానికి ఉంచాలి.

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-గ్రామసభ అధికారాలు**

గ్రామ పంచాయితీ పరిధిలో చేపట్టే ప్రాజెక్టుల విషయంలో గ్రామసభ సిఫార్సులు కీలకం. ఉపాధిహామీ పధకం పనులు చేపట్టే విషయంలో గ్రామసభ చర్చించి, తీర్మానాలు పంచాయితీకి పంపించవచ్చు. ఉపాధి హామీ పనులు అమలు, పర్యవేక్షణ అధికారం గ్రామసభలకు ఉంటుంది. పనుల నాణ్యత, నిర్ణయించిన పనులు నిర్వహణ పర్యవేక్షించవచ్చు. ఉపాది హామీ పనులు పర్యవేక్షణకు 'నిఘా', పర్యవేక్షణ సంఘ సభ్యులను ఎంపికచేసి సంఘాన్ని గ్రామసభ ఏర్పాటు చేయవచ్చు.

గ్రామపరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల అమలుపై సామాజిక తనిఖీ (సాషల్ ఆడిట్) నిర్వహించే అధికారం గ్రామసభకు ఉంటుంది. సామాజిక తనిఖీ నిమిత్తం శ్రామికుల హాజరు పట్టి, బిల్లులు, ఓచర్లు, కొలతల పుస్తకాలు, పని మంజూరు ఉత్తర్వులు, మరియు వర్క్ ఆర్డర్లుకు సంబంధించిన అక్కౌంటు పుస్తకాలు, వేతన చెల్లింపు వివరాలు, పనుల నాణ్యత, పనులు పూర్తయినట్లు చెప్పే నివేదికలు ఇతరత్రా వివరాలు గ్రామ పంచాయితీ ముందుగా గ్రామసభకు అందజేయాలి. వివరాలను పరిశీలించి చర్చించిన తర్వాత సామాజిక తనిఖీలో వెల్లడైన వాస్తవాలు గ్రామసభ ప్రకటించవచ్చు.



# పెసా నియమాలు 2011

## 1. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత పంచాయితీరాజ్ విస్తరణ నియమాలు - 2011 (జి.ఒ.నెంబరు 66 - తేదీ 24-3-2011)

ఈ నియమాలు రాష్ట్ర షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తిస్తాయి.

### నిర్వచనాలు

**(1) ఈ నియమావళిలో, సందర్భం ఇతర విధంగా అవసరమయినప్పుడు మినహా**

(i) 'చట్టము' అనగా 1998 (1998లో 7వ (పెసా) చట్టం) పంచాయతీరాజ్ చట్టం ద్వారా సవరించిన 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం.

(ii) 'గ్రామసభ' అంటే ఈ క్రింది నియమం (4) ద్వారా అమలులోకి వచ్చే గ్రామసభ.

(iii) 'చిన్నతరహా నీటి వనరులు' అంటే త్రాగునీటికి ఉపయోగించే సహజనీటి నిల్వలు, 40 హెక్టార్లవరకు సాగుకోసం ఉపయోగించిన చెక్ డ్యాములు నిర్మాణం ద్వారా నిల్వచేసే నీటి వనరులు అని అర్థం,

(iv) షెడ్యూల్డు ప్రాంతాలు అంటే భారత రాజ్యాంగం 5వ షెడ్యూలులో 6వ పేరా క్రింద ప్రకటించబడిన ప్రాంతాలు.

(v) ఈ నియమాలలో పేర్కొన్న "కమీషనరు" అంటే గిరిజన సంక్షేమ శాఖ కమీషనరుగా భావించాలి.

**(2)** ఈ నియమాలలో ఉపయోగించి, నిర్వచించని పదాలకు ఆయా సంబంధిత గనులు, ఖనిజాల (క్రమబద్ధీకరణ అభివృద్ధి) చట్టము, 1957. ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంత భూ బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు 1959; ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత వడ్డీ వ్యాపార నిబంధనలు, 1960; ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత రుణ విమోచన రెగ్యులేషన్, 19960; ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తుల మరియు పశుగణ) చట్టం, 1966; ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967; ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం, 1968; ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత



గిరిజనులు రుణ విమోచన రెగ్యులేషన్, 1970; ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత చిన్న తరహా అటవీ ఉత్పత్తుల వర్తకం (వాణిజ్య క్రమబద్ధీకరణ) నిబంధనలు, 1979; అటవీ సంరక్షణ చట్టం 1980; ఆంధ్రప్రదేశ్ విద్యాచట్టం, 1982; ఆంధ్రప్రదేశ్ రైతుల సాగునీటి వ్యవస్థల నిర్వహణ చట్టం, 1997; ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) చట్టం, 1998; షెడ్యూల్డు తెగల మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసితుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం 2006 లేదా అమలులో ఉన్న ఏదేని ఇతర చట్టాలలో నిర్వచించిన అర్థాలే కలిగి ఉంటాయి.

**(3) షెడ్యూల్డు ప్రాంతాలలో గ్రామాలను ప్రకటించడం:**

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ షెడ్యూల్డు ప్రాంతాల (పెసా) చట్టం, 1998 ద్వారా సవరించబడిన పంచాయితీరాజ్ చట్టంలోని 3వ విభాగం నిమిత్తం.

(i) శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల షెడ్యూల్డు ప్రాంతాలలో గ్రామాల జాబితాను రూపొందించవలసిందిగా సంబంధిత జిల్లాల కలెక్టర్లను కమీషనరు కోరవచ్చు.

(ii) ఆచార, సంప్రదాయాల ప్రకారం వారి వ్యవహారాలు నిర్వహించుకుంటూ నివశిస్తున్న ప్రజల ఆవాసం లేదా ఆవాసాల సముదాయం లేదా శివారు గ్రామం లేదా శివారు గ్రామాల సముదాయాలను ''గ్రామం''గా పరిగణించవచ్చు.

(iii) అటువంటి అభ్యర్థన అందిన తర్వాత, జిల్లా కలెక్టరు, ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారితో సంప్రదించి, జనావాసం/శివారు గ్రామం లేదా వాటి గ్రూపులతో ఉన్న గ్రామాలతోకూడిన ఒక ప్రతిపాదనను రూపొందించవచ్చు.

(iv) ఆ విధంగా రూపొందించిన ప్రతిపాదన లేదా ప్రతిపాదనలను కమీషనరుకు సమర్పించాలి. అటువంటి ప్రతిపాదనలను కమీషనరు సమీక్షించిన తర్వాత, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి,

పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల షెడ్యూల్డు ప్రాంతాలలో గ్రామాలను ప్రకటిస్తారు.

**(4) గ్రామసభ, దాని విధులు:**

(i) గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాలో పేర్కొనబడిన వ్యక్తులతో కూడిన 'గ్రామసభ' ఆవిధంగా ప్రకటించబడిన ప్రతీగ్రామానికీ ఉంటుంది.

(ii) గ్రామ పంచాయతీ సర్పంచి గ్రామసభకు అధ్యక్షులుగా ఉంటారు. ఈ క్రింద పేర్కొన్న పద్ధతి ప్రకారం ఉపాధ్యక్షుడిని, కార్యదర్శిని గ్రామసభ ఎన్నుకోవాలి.

(iii) ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి మొదటి గ్రామసభను నిర్వహించడానికి డిప్యూటీ తహసిల్దారు హోదాకు తక్కువ కానటువంటి అధికారిని ఈ నియమాలు కింద నియమించాలి. గ్రామసభ సమావేశానికి సంబంధిత గ్రామ పంచాయితీ సర్పంచ్ అధ్యక్షత వహించాలి. సర్పంచ్ లేనప్పుడు సాంప్రదాయ గ్రామ పెద్ద/స్వయం సహాయక గ్రూపు గ్రామసభ సమావేశానికి అధ్యక్షత వహించవచ్చు.

(iv) గ్రామసభ సభ్యులలో 1/3వ వంతు కంటే తక్కువగాకాకుండా అందులో కనీసం 50 శాతం మంది ఎస్.టి. సభ్యులు హాజరును గ్రామసభ సమావేశానికి "కోరం"గా పరిగణిస్తారు.

(v) మెజార్టీ గ్రామ సభ్యులు చేతులు ఎత్తడం ద్వారా గ్రామసభ ఉపాధ్యక్షుడిని, కార్యదర్శిని ఎన్నుకోవాలి. ఉపాధ్యక్షుడు, కార్యదర్శిలు షెడ్యూల్డు తెగకు చెందిన వారై ఉండాలి. వారి పదవీకాలం 5 సంవత్సరాలు.

(vi) శాసనపర బాధ్యతగా ఏడాదిలో కనీసం రెండుసార్లు చట్టపర గ్రామసభ సమావేశాలు నిర్వహించాలి. అయితే వీటికి అదనంగా నిర్ణయించిన ప్రదేశం, సమయంలో అవసరమైనప్పుడు గ్రామసభ సమావేశాలు ఎన్నైనా ఏర్పర్చుకోవచ్చు.

(vii) సమావేశపు హాజరు పట్టీలో సమావేశానికి అధ్యక్షత వహించే సభ్యులు గ్రామసభకు హాజరైన సభ్యులందరి నుంచి సంతకాలను లేదా వేలిముద్రలను తీసుకోవాలి.



(viii) గ్రామసభ సమావేశం అనతంరం గ్రామసభ నిర్ణయాలను నిర్వహణ అధికారి చదివి వినిపంచి, సభ్యుల ఆమోదం పొందాలి. ప్రతీ తీర్మానపు అంశాన్ని ప్రత్యేకంగా వ్రాసి ఆమోదించడం లేదా ఇతరత్రా వాటితో గ్రామసభ ఆమోదం పొందాలి. సభ్యులు తమ ఆమోదాన్ని చేతులు ఎత్తడం ద్వారా తెలియజేయాలి.

(ix) సమావేశాలలో ఆమోదించిన గ్రామసభ తీర్మానాలను ఒక రిజిష్టరులో నమోదు చేసుకోవాలి. గ్రామసభ కార్యదర్శి/ఉపాధ్యక్షుడు సందర్భాన్ని బట్టి సభ్యుల సంతకం/వేలిముద్రలను తీసుకోవాలి.

(x) ఈ తీర్మానాలను నాలుగు వారాలలోపు గ్రామసభ కార్యదర్శి సంబంధిత ప్రభుత్వ శాఖలకు/సంస్థలకు పంపాలి.

(xi) ఎ) ఈ క్రింది అంశాలపై నిర్ణయాలకోసం గ్రామసభ ముందుంచాలి. గ్రామ వ్యవసాయ ఉత్పాదక ప్రణాళికలు.

(బి) గ్రామాలలో ఉన్న ఊరు ఉమ్మడి భూములు జాబితా, అంటే పంచాయితీకి చెందిన పోరంబోకు భూములు మరియు ఇతర సంబంధిత వివరాలు.

(సి) ఇంటి, ఇతర స్థిరాస్థుల యాజమాన్యాల బదలాయింపులు.

(డి) గ్రామ పంచాయతీ ఆమోదించిన బడ్జెట్ అంచనాల ప్రతి.

(ఇ) పంచాయతీ లెక్కల ఆడిట్ నివేదిక ప్రతి.

(ఎఫ్) గ్రామ పంచాయతీకి రావలసిన పన్నులు, రుసుముల బకాయిలు ఉన్న బకాయిదారుల జాబితా.

(జి) చౌక ధర దుకాణం/ డి.ఆర్.డిపో పనితీరు.

(హెచ్) అంగన్‌వాడీ పనితీరు.

(ఐ) సబ్ సెంటర్స్ పనితీరు,

(జె) పాఠశాలల పనితీరు.

(కె) సంక్షేమ హాస్టళ్ళ పనితీరు.

(ఎల్) త్రాగునీటి సౌకర్యం.

(ఎమ్) విద్యుత్ సౌకర్యం మరియు

(ఎన్) ఇతర అభివృద్ధి కార్యక్రమాలు.

(xii) ప్రతి కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలియపరిచే వివరాలు రూపొందించి వాటిని గ్రామసభ ఆమోదించాలి. మానవ, సహజ సిద్ధమైన వనరులతోపాటు అక్షరాస్యతా స్థాయి, భూమి లేని కుటుంబాల మరియు మహిళా యజమాన్య కుటుంబాల, ఇంతవరకు ప్రభుత్వం నుంచి పొందిన లబ్ది వాటి ప్రస్తుత పరిస్థితి, గ్రామ సమస్యలు వాటి ప్రాధాన్యతలు మున్నగు వివరాలను ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ మదింపు పద్దతి ద్వారా రూపొందించాలి.

(xiii) జనావాస ప్రాంతాలలో వ్యక్తిగత/సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలు చేయడంలో గ్రామసభను భాగస్థులుగా చేయాలి.

(xiv) గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, మరియు పథకాల లబ్ధి ప్రాధాన్యతలను రూపొందించడంలో సంబంధిత ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి నియమించిన బహుళ క్రమశిక్షణా బృందాలు, లేదా ఇతర ప్రభుత్వ ఏజన్సీల సలహాలను/సహాయాన్ని మండల ప్రజా పరిషత్తు కోరవచ్చు.

(xv) గ్రామసభకు విదుదల చేసిన నిధులు విషయంలో సంబంధిత సంస్థ/ప్రభుత్వ శాఖకు నిధుల వినియోగ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి.

**5. షెడ్యూల్డు ప్రాంతాలలో భూసేకరణ:**

(1) ఏదైనా చట్టం క్రింద ప్రభుత్వం లేదా సంబంధిత అధికారి భూసేకరణ ప్రతిపాదించినట్లయితే, ఆ ప్రతిపాదనలతో పాటు ఈ క్రింది సమాచారాన్ని మండల ప్రజా పరిషత్తుకు సమర్పించాలి.

(i) ప్రతిపాదిత ప్రాజెక్టు పూర్తి వివరాలతో పాటు అది కలుగచేసే ప్రభావం.

(ii) ప్రతిపాదిత భూసేకరణ.



(iii) గ్రామంలో కొత్తగా స్థిరపడే ప్రజలు, ఆ ప్రాంతం మరియు సమాజంపైచూపే ప్రభావం.

(iv) గ్రామ ప్రజలకు చెల్లించే వారి నష్టపరిహార మొత్తం, ఉద్యోగ అవకాశాలు.

(2) పూర్తి సమాచారం అందిన తర్వాత సంబంధిత అధికారుల ప్రతినిధులను మరియు ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ప్రతిపాదనలను పరిశీలించడం కోసం హాజరువావాలని కోరే అధికారం సంబంధిత మండల ప్రజా పరిషత్తు కలిగి ఉంటుంది. ఆవిధంగా పిలవబడిన వ్యక్తులు అంశాలవారీగా స్పష్టమైన, ఖచ్చితమైన సమాచారాన్ని అందజేయాల్సి ఉంటుంది.

(3) అన్ని వాస్తవాలను పరిశీలించిన తర్వాత ప్రతిపాదిత భూసేకరణ, నిర్వాసిత వ్యక్తుల పునరావాస ప్రణాళిక విషయం మండల ప్రజా పరిషత్తు సిఫార్సు చేయాలి.

(4) అట్టి మండల ప్రజాపరిషత్తు సిఫార్సులను భూసేకరణాధికారి పరిగణలోకి తీసుకోవాలి.

(5) మండల ప్రజాపరిషత్తు సిఫార్సులతో అంగీకరించని పక్షంలో మరోసారి పరిశీలనకోసం తిరిగి మండల ప్రజాపరిషత్తుకు భూసేకరణ అధికారి పంపుతారు.

(6) రెండవసారి సంప్రదింపులు తర్వాత కూడా మండల ప్రజా పరిషత్తు సిఫార్సులకు వ్యతిరేకంగా ఉత్తర్వును భూసేకరణ అధికారి చేసినట్లయితే, అందుకు గల కారణాలను వ్రాతపూర్వకంగా తెలియజేయాలి.

(7) పారిశ్రామిక ప్రాజెక్టులను నెలకొల్పే సందర్భంలో ఆ ప్రాజెక్టులవల్ల ప్రభావితమయ్యే అన్ని మండల ప్రజాపరిషత్తులను సంప్రదించాలి.

(8) భూసేకరణ ప్రకటన వెలువడిన తేదీ నుండి ప్రతి మూడు నెలలకు పునరావాస ప్రణాళిక ప్రగతిని మండల ప్రజాపరిషత్తుముందుంచాలి.

(9) సూచించిన చర్యలను తీసుకోవడంలేదని మండల ప్రజాపరిషత్తు

భావించినట్లయితే వ్రాతపూర్వకంగా ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరచవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఆవిషయంపై సముచిత చర్య తీసుకోవాల్సి ఉంటుంది.

(10) ఆర్.ఆర్. ప్యాకేజీలో ఈ క్రింద తెలియజేసిన అంశాలు తప్పనిసరిగా ఉండాలి.

(ఎ) ప్రాజెక్టు బాధిత ప్రతి ఎస్.టి. కేటగిరీ కుటుంబానికి, ఆయకట్టులో భూ కేటాయింపు విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలి.

(బి) సాంప్రదాయ హక్కులు/అటవీ ఉత్పత్తుల వినియోగం వంటి నష్టాలకుగానూ 500 రోజుల వ్యవసాయ కనీస వేతనాలకు సమానమైన అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రాజెక్టు బాధిత ప్రతి గిరిజన కుటుంబానికి అందించాలి.

(సి) ప్రాజెక్టు బాధిత గిరిజన కుటుంబాలు కోరుకుంటున్న విధంగా వారి సహజ నివాస ప్రాంతానికి దగ్గరలో వీలున్నంతవరకూ, ఒక సంఘటిత బ్లాకులో వారికి పునరావాసం కల్పించాలి. దీనివల్ల వారి జాతి, భాష, సాంస్కృతిక ఉనికి కొనసాగించుకోగలరు.

(డి) నది/కుంట/డ్యామ్‌లో చేపలు పట్టే హక్కుగల ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు రిజర్వాయరు ప్రాంతంలో చేపలు పట్టే హక్కును కల్పించాలి.

(ఇ) ప్రాజెక్టు బాధిత గిరిజన కుటుంబాలకు, పునస్థీకరణ, పునరావాసం షెడ్యూల్డు ప్రాంతాలలోనే కల్పించాలి.

**(6) షెడ్యూల్డు ప్రాంతాలలో చిన్న తరహా నీటి వనరుల నిర్వహణ:**

(i) గ్రామ పరిధిలో ఉన్న చిన్న తరహా నీటి వనరులను ఆ గ్రామ జనాభా సమిష్ట ప్రయోజనాలకోసం ప్రణాళిక మరియు నిర్వహణా భాధ్యత గ్రామసభపై ఉంటుంది.



(ii) చిన్న తరహా నీటి వనరులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గ్రామాల ప్రజల ప్రయోజనాలకు సంబంధించినవి అయితే ఆయా గ్రామాల ప్రజల సమీష్ట ప్రయోజనం కోసం చిన్నతరహా నీటి వనరుల ప్రణాళిక మరియు నిర్వహణ బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీపై ఉంటుంది.

(iii) సంబంధిత గ్రామ పంచాయతీ ప్రజల సమిష్ట ప్రయోజనం కోసం చిన్నతరహా నీటి వనరుల ప్రణాళిక మరియు నిర్వహణ బాధ్యత ఆయా మండల ప్రజా పరిషత్తుపై ఉంటుంది.

(iv) రెండు లేదా అంతకంటే ఎక్కువ మండలాల పరిధిలో చిన్నతరహా నీటివనరులు ఉన్నట్లయితే ఆయా మండలాల్లో నివసించే ప్రజల సమిష్ట ప్రయోజనం కోసం చిన్నతరహా నీటి వనరుల ప్రణాళికా మరియు నిర్వహణ బాధ్యత సంబంధిత జిల్లా పరిషత్తుపై ఉంటుంది.

(v) చిన్నతరహా నీటి వనరులు రెండు లేదా అంతకంటే ఎక్కువ జిల్లా పరిషత్‌ల పరిధిలో ఉన్నట్లయితే ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల సమిష్ట ప్రయోజనం కోసం ప్రణాళిక మరియు నిర్వహణ బాధ్యత తగిన సంస్థకు ఉంటుంది.

(vi) క్రొత్త నీటి వనరుల ఏర్పాటు కూడా చిన్నతరహా నీటి వనరుల ప్రణాళికలో భాగంగా ఉంటుంది.

(vii) మరమ్మత్తులు, పునరుద్ధరణ చర్యలు సీజన్‌ల వారీగా ఆయకట్టు నిర్ణయం, నీటి రెటేను విధించడం, వాటి వసూళ్ళు, వినియోగం వంటివన్నీ చిన్నతరహా నీటి వనరుల నిర్వహణలో బాగంగా ఉంటాయి.

(viii) ఆయా గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, తగిన ప్రభుత్వ సంస్థ, సముచిత నీటి రేటును వసూలు చేసి అందుకు సంబంధించిన అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడానికి వీలుగా సంబంధిత నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నట్లయితే వాటి మధ్య కుదుర్చుకున్న దామాషా ప్రకారం పంచుకోవాలి.

(ix) చిన్నతరహా నీటి కుంటల నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం అవసరమైన నిధులు ప్రభుత్వం సమకూర్చాలి. ఈ గ్రాంటును దామాషా ప్రకారం ఆయా గ్రామ పంచాయతీ ఖాతాకు బదిలీచేయాలి.

**(7) షెడ్యూల్డు ప్రాంతాలలో చిన్నతరహా ఖనిజాలు:**

**చిన్నతరహా ఖనిలాల అన్వేషణ కోసం లైసెన్సు లేదా మైనింగు లీజుల మంజూరు :**

(i) చిన్నతరహా ఖనిజాల అన్వేషణ కోసం లైసెన్సు, గనుల త్రవ్వకం కౌలు మంజూరుకు లేదా వేలం ద్వారా చిన్నతరహా ఖనిజాల తవ్వకాల విషయంలో మంజూరు కాబడే రాయితీలు షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తులు లేదా స్థానిక షెడ్యూల్డు తెగలకు చెందిన సభ్యులతో కూడిన సంఘాలు మాత్రమే అర్హత కలిగి ఉంటాయి.

(ii) షెడ్యూల్డు ప్రాంతాలలో చిన్నతరహా ఖనిజాల అన్వేషణ, లైసెన్సులకోసం లేదా గనుల త్రవ్వకం లీజు మంజూరుకోసం అందిన అన్ని దరఖాస్తులను మైనింగ్ డిపార్ట్‌మెంటు సంబంధిత గ్రామ పంచాయతీకి పంపాలి.

(iii) వ్యక్తిగతంగా లేదా గిరిజన సొసైటీలు, లేదా గిరిజన మైనింగ్ కార్పొరేషన్ విషయంలో అందిన దరఖాస్తులపై తమ ఆమోదాన్ని లేదా నిరాకరణను నాలుగు వారాలలోపు తీర్మానంద్వారా తెలియజేయాలి.

(iv) గ్రామ పంచాయతీ నిర్ణయాలే అంతిమమైనది. వాటికి కట్టుబడి ఉండాలి.

**(8) గ్రామ పంచాయతీ, మండల పరిషత్తుల అధికారాలు, విధులు:**

**I ఎక్సైజ్:**

(ఎ) గ్రామంలో మద్యం ఉత్పత్తి లేదా తయారీ కోసం మద్యం ఉత్పత్తి యూనిట్‌ను నెలకొల్పాలనే ఉద్దేశ్యంపై సంబంధిత గ్రామ సభ అభిప్రాయం కొరకు సంబంధిత శాఖ తెలియపరచాలి. గ్రామసభ 4 వారాలలోపు ఒక తీర్మానం రూపంలో తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి. గ్రామసభ తీర్మనం ఆధారంగా గ్రామంలో మద్యం ఉత్పత్తి/తయారీ విషయంలో సంబంధిత శాఖ నిర్ణయాన్ని సంబంధిత గ్రామసభకు తెలియజేయాలి.



(బి) గ్రామంలో మద్యం దుకాణాలు తెరవడానికి కావలసిన లైసెన్సులను మంజూరు చేయడానికి ముందుగా గ్రామసభను సంప్రదించాలి. గ్రామసభ నాలుగు వారాలలోపు తమ అభిప్రాయాన్ని తీర్మనం ద్వారా తెలియజేయాలి. లైసెన్సు కేవలం స్థానిక గిరిజనులకు మాత్రమే మంజూరు చేయాలి.

(సి) గ్రామంలో మద్యం దుకాణం/బార్‌ను ప్రారంభించడానికి కావలసిన లైసెన్సును మంజూరు చేస్తున్నట్లు లేదా నిరాకరిస్తునట్లుగా సంబంధిత శాఖ వ్రాత పూర్వక ఉత్వర్వు ద్వారా గ్రామ సభకు తెలియచేయాలి. ఈ విషయంలో గ్రామసభ తీర్వనానికి కట్టుబడి ఉండాలి, అదే అంతిమమైనది.

(డి) గిరిజనుల వివాహాలు, ఇతర సామాజిక మతపరమైన వేడుకలో మరియు వారి సాంస్కృతిక గుర్తింపు కోసం అమ్మడానికి వీలులేకుండా కేవలం స్థానికంగా మద్యాన్ని సేవించడానికి వారి వారి గ్రామంలో నివసించే షెడ్యూల్డు తెగల వారు బట్టీ/ఉత్పత్తి చేయడానికి సాంప్రదాయ మద్యం పరిమాణాన్ని గ్రామసభ నిర్ణయించాలి.

**II చిన్న తరహా అటవీ ఉత్పత్తుల యాజమాన్యం మరియు విక్రయము:**

(ఎ) ట్రేడ్ రెగులేషన్ 1979 (జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 20, యస్. డబ్ల్యు (ఎఫ్2) శాఖ, తేది 14-02-1983) కింద వెదురు మరియు బీడీ ఆకులు మినహాయించి, చిన్నతరహా అటవీ ఉత్పత్తుల సేకరణ విషయంలో జి.సి.సికి ఉన్న హక్కులకు లోబడే అటవీ శాఖ కార్యచరణ నిర్వహణ ప్రణాళిక అనుసరించి, శాస్త్రీయ పద్ధతులలో ఆయా అడవుల అభివృద్ధికి ఆయా డివిజన్‌లలో అటవీ శాఖ ఆధ్వర్యంలోనే వెదురు మరియు బీడీ ఆకుల నిర్వాహణ, కోత, విక్రయము వంటివి అటవీ శాఖ చేపడుతుంది. వెదురు, బీడీ ఆకుల పంటపై వచ్చే నికర ఆదాయాన్ని సంబంధిత గ్రామసభ ద్వారా సంబంధిత గ్రామసభ సభ్యులకు అటవీ శాఖ అందచేస్తుంది.

(బి) జనావాసాలలో చిన్నతరహా అటవీ ఉత్పత్తులు సంప్రదాయక సేకరణ, యాజమాన్యం, వినియోగం సంబందించిన హద్దుల విషయంలో వివాదాలు తలెత్తినప్పుడు సేకరణదారులు పరిష్కారం కోసం గ్రామసభకు తెలియపరచాలి.

(సి) చిన్నతరహా అటవీ ఉత్పత్తి యాజమాన్య హక్కులపై వచ్చిన వ్యక్తిగత సేకరణదారుల దరఖాస్తులను పరిశీలించిన తరువాత, వివాదాన్ని పరిష్కరిస్తూ గ్రామసభ ఒక తీర్మానాన్ని చేయాలి.

(డి) గ్రామసభ తప్పనిసరిగా చిన్నతరహా అటవీ ఉత్పత్తి సేకరణదారుల పేర్లతో కూడిన ఒక రిజిస్టరును నిర్వహించాలి.

(ఇ) సంబంధిత ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి ఈ నియమాలు అమలును సమీక్షిస్తారు.

(ఎఫ్) ఆయా ఐ.టి.డి.ఎ పరిధిలోగల వెదురు మరియు బీడి ఆకుల ఉత్పత్తుల నిర్వహణా నిమిత్తము ఏర్పర్చే కమిటీకి ప్రాజెక్టు అధికారి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

**III షెడ్యూల్డు ప్రాంతాలలోని భూముల అన్యాక్రాంతం నిరోధించడం మరియు అన్యాక్రాంతం కాబడిన గిరిజనుల భూమిని తిరిగి స్వాధీనం చేయడం:**

(1) గ్రామసభ నిర్వహించవలసినవి:

(ఎ) సాగుదార్లుతో సహా పట్టాదారుల పేర్లు కలిగివున్న భూమి విస్తీర్ణం వివరాలతో కూడిన భూ కమతాదారుల జాబితాను తయారుచేయాలి.

(బి) పట్టాదార్లలో గిరిజన కుల హక్కుల వాస్తవికతను విచారించాలి.

(సి) గిరిజన మహిళ పేరిట భూములు కొనుగోలు చేసి, గిరిజనేతరుడు అనుభవిస్నుదీ లేనిదీ పరిశీలించాలి.

(డి) కౌలు, తనఖా, ఇతరత్రా బదలాయింపుద్వారా భూములను తీసుకుని గిరిజనేతర్లు సాగు చేస్తున్నదీ లేదా భూముల సాగును అవసరమనుకుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించాలి.

(ఇ) ప్రభుత్వ భూమి అస్సైన్‌మెంటు కోసం లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలి.

(ఎఫ్) పైన (ఏ)–(ఇ) వరకు పేర్కొన్న అన్ని కేసులలో సమగ్ర దర్యాప్తు అనతరం కొన్ని భూముల సాగు భూ బదలాయింపు క్రమబద్ధీకరణ (సవరణ) నిబంధనలు 1959కి విరుద్ధంగా ఉన్నాయని భావించినట్లయితే ఆ ఉల్లంఘన వివరాలను పేర్కొంటూ గ్రామసభ ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. భూ బదలాయింపు క్రమబద్ధీకరణ (సవరణ) నిబంధనలు 1959 క్రింద వ్యవహరించే అధికారి వాటి పై తదుపరి చర్యలు చేపట్టాలి.



(2) భూముల స్వాధీన విషయంలో తలెత్తే వివాదాలపై గ్రామసభ సమావేశాన్ని నిర్వహించి, సంబంధిత వారినుండి వారి హక్కుకు సంభందించిన ఋజువులను సమర్పించవలసిందిగా కోరి, దర్మిలా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూ బదలాయింపు నిబంధన 1959 క్రింద సంబందిత అధికారిని తదుపరి చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ తగు తీర్మానం చేయవచ్చు.

(3) గిరిజనేతరులకు భూమి అన్యాక్రాంతం జరిగిందని ఏదైనా ఫిర్యాదుపై లేదా స్వయంగానే ఒక సమావేశాన్ని నిర్వహించి, సముచిత తీర్మానం చేసి ఆ భూమిని తిరిగి గిరిజనులకు స్వాధీనం చేసేందుకు అవసరమగు చర్యలకోసం సంబంధిత అధికారికి పంపాలి.

(4) గ్రామసభ తీర్మానాన్ని విబేధించేవారు తీర్మానం తేదీనుండి 60 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూ బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు 1959 క్రింద సంబంధిత అధికారికి ఒక పిటీషను దాఖలు చేసుకోవచ్చు.

(5) ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు 1959 క్రింద వ్యవహరిస్తున్న అధికారి అటువంటి పిటీషనును అనుమతించడం లేదా తిరస్కరించడం లేదా పునఃపరిశీలన కోసం తిరిగి సంబంధిత గ్రామసభకు పంపవచ్చు.

(6) అలా పంపబడిన పిటీషనును 30 రోజులలోపు గ్రామసభ సమావేశమై, వాదనలు విన్న తర్వాత నిర్ణయాన్ని, తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ 1959 క్రింద వ్యవహరిస్తున్న అధికారికి పంపాలి.

(7) ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ 1959 క్రింద అధికారం ఉన్న అధికారి గ్రామసభ తీర్మానాన్ని తప్పనిసరిగా

పరిశీలించి, పిటీషనును ఆమోదిస్తూ లేదా తిరస్కరిస్తూ సముచిత ఉత్తర్వును జారీ చేయాలి.

(8) ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు 1959 క్రింద వ్యవహరించు అధికారి గిరిజన మరియు గిరిజనేతరుల మధ్య నడిచే భూబదలాయింపు కేసులో అభిప్రాయంకోసం తప్పనిసరిగా సంబంధిత గ్రామసభను భాగస్థులుగా చేయాలి. సంబంధిత గ్రామసభ అభిప్రాయాన్ని తప్పనిసరిగా తగురీతిలో విచారించాలి.

(9) ప్రతీ గిరిజన, గిరిజనేతర భూమి కేసుల్లో తీర్పు ప్రతులను సంబంధిత గ్రామసభకు షెడ్యూల్డు ప్రాంత భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ 1959 క్రింద వ్యవహరించు అధికారి సమకూర్చాలి.

(10) అన్యాక్రాంత భూమి గిరిజనునికి తిరిగి అప్పగింస్తున్నపుడు విచారణ అధికారి ఆ మేరకు గ్రామసభ సభ్యుని నుంచి సంతకాన్ని తీసుకోవాలి.

**IV గ్రామ మార్కెట్‌లు/ఫాండీస్/సంతలు/అంగడులు లేదా ఏ పేరుతో పిలిచినప్పటికీ వాటి నిర్వహణ:**

(1) షెడ్యూల్డు ప్రాంతాలలో గ్రామ సంతలు (ఏ పేరుతో పిలిచినప్పటికీ) నిర్వహించడానికి సంబందిత గ్రామ పంచాయతీయే మార్కెట్ కమిటీగా ఉంటుంది.

(2) షెడ్యూల్డు ప్రాంతంలో జరిగే వారం వారీ సంతలో (ఏ పేరుతో పిలిచినప్పటికీ) ఆయా గ్రామ పంచాయతీలు మార్కెట్ కమిటీగా ఈ క్రింద విధులను నిర్వహించాలి.

(ఎ) స్థానిక గిరిజనులకు మాత్రమే లైసెన్సు మంజూరు చేయాలి.

(బి) మార్కెట్ యార్డుల నిర్వహణ, పోషణ.

(సి) గ్రామ పంచాయతీలు మార్కెట్ యార్డులో లావాదేవీలు తాత్కాలిక నిలుపదల, మూసివేయడం ప్రారంభం చేయు అంశాల క్రమబద్ధీకరణ.



(డి) మార్కెట్ విధులు నిర్వహించే వ్యక్తులపై పర్యవేక్షణ.

(ఇ) లైసెన్సు షరతుల అమలు.

(ఎఫ్) వ్యవసాయ ఉత్పత్తులు, ఎన్.టి.ఎఫ్ (కపపేతర అటవీ ఫలసాయం), ఉత్పత్తి, పశు సంపద లేదా వాటి సంబంధిత ఉత్పత్తులు, అందుకు సంబంధించిన అన్ని మార్కెటింగ్ అంశాల విషయంలో అమ్మకపు ఒప్పందాలు, అమలు లేదా రద్దు, తూకాలు, బట్వాడా, చెల్లింపులు వంటి ఇతర అంశాల క్రమబద్ధీకరణ.

జీవనోపాధి కోసం ప్రజలు లేదా అటవీ ఉత్పత్తుల సేకరణ వ్యక్తులు విక్రయం/వినియోగం కోసం అటవీ ప్రాంతాల్లో తలమోపు, సైకిల్, తోపుడుబండ్ల ద్వారా రవాణా స్థానిక స్థాయిలో ప్రాసెసింగ్, అదనపు విలువ సమకూర్చడం వంటి విషయాలన్నీ చిన్నతరహా అటవీ ఉత్పత్తుల అమ్మకంలోకే వస్తాయి.

(జి) మార్కెట్ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తి, ఎన్.టి.ఎఫ్. ఉత్పత్తి మరియు పశు సంపద లేదా పశు సంపద ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అవసరమగు సౌకర్యాలను సమకూర్చడం.

(హెచ్) ప్రకటిత వ్యవసాయ ఉత్పత్తులు, ఎన్.టి.ఎఫ్, పశు సంపద లేదా పశు ఉత్పత్తులు, ఇతర ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార లావాదేవీలలో కొనుగోలు దారుడు అమ్మకం దారులకు ఇతరులకు మధ్య ఉత్పన్నమయ్యే అన్ని వివాదాలకు పరిష్కారాన్ని చూపడం.

(ఐ) ఈ క్రింది సంబంధిత విషయములపై సమాచార సేకరణ, నిర్వహణ వ్యాప్తి.

(i) ప్రకటిత వ్యవసాయ ఉత్పత్తులు, పశు సంపద, పశు సంబంధిత ఉత్పత్తులు, ఇతర ఉత్పత్తి విక్రయ ధరలు మార్పులు.

(ii) ప్రకటిత సరుకుల ఉత్పత్తి, ప్రాసెస్సింగ్, నిల్వ.

(జె) కల్తీల నివారణ, గ్రేడింగు ప్రామాణీకరణ పెంపొందించేందుకు సాధ్యమయిన అన్ని చర్యలు తీసుకోవడం.

(కె) పంచాయతీ వసూలు చేయదగిన ఫీజు, చందాలు ఇతర మొత్తాల విధింపు, వసూళ్ళు, స్వీకరణ.

(ఎల్) షెడ్యూల్డు ప్రాంతాలో పైన పేర్కొన్న నిబంధనలను సమగ్ర అమలు కోసం అవసరమగు అధికారులను వారి సిబ్బందిని నియమించడం.

(ఎం) ప్రకటిత వ్యవసాయ ఉత్పత్తులు, పశుగణ, వాటి సంబంధిత ఉత్పత్తులు మార్కెట్ నిబంధనలకు అనుకూలంగా, వేలాన్ని నిర్వహించాలి.

(ఎన్) ప్రకటత వస్తువుల తూకాలు సక్రమంగా ఉండునట్లు చర్యలు తీసుకోవాలి.

(ఒ) మార్కెట్ యార్డులో వ్యక్తులు మరియు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం.

(పి) సంబంధిత శాఖ నియమాల ప్రకారం పై నియమాలు అతిక్రమించిన వారిని ప్రాసిక్యూట్ చేయడం.

(క్యు) దావా, చర్య, ప్రొసిడింగ్, దరఖాస్తులు లేదా మధ్యవర్తిత్వం ఆరంభించడం లేదా ఎదుర్కొవడం, లేదా వాటికి రాజీ పడటం.

(ఆర్) ఉత్పత్తిదార్లు ప్రత్యక్షంగా తాను పండించిన దానిని అమ్ముకోవడానికి వీలు కల్పించడం. కమిషన్ ఏజెంటు లేకుండా నేరుగా తన ఉత్పత్తులు వ్యాపారికి అమ్ముకొనేందుకు ఉత్పత్తి దార్ల తరపున ఇన్‌వాయిస్ మరియు బిల్లులు తయారీకి సహకరించడం, వాటికి కావలసిన అన్ని సౌకర్యములను సమకూర్చడం.

(ఎస్) మార్కెట్లు ఏర్పాటు, అభివృద్ధి విషయంలో ఎప్పటికప్పుడు జారీచేసే ప్రభుత్వ ఆదేశాలను అమలు పరచడం.

**(V) గిరిజనులకు అప్పులు ఇవ్వడం పై నియంత్రణ:**

షెడ్యూల్డు ప్రాంతాలలో ప్రైవేట్ వడ్డీ వ్యాపార సంస్థలకు లైసెన్సు మంజూరు చేయకూడదు.



**(VI) అన్ని సామాజిక రంగాలలోని పనిచేయు సంస్థలు, సిబ్బందిపై నియంత్రణ:**

**(i) విద్య :**

(ఎ) సంబంధిత గ్రామ పంచాయతీలద్వారా అన్ని విద్యా సంస్థల పరిపాలన నివేదికలను కోరే అధికారం మండల ప్రజా పరిషత్‌కు ఉంటుంది.

(బి) మండల పరిషత్తు పరిధిలోగల అన్ని విద్యా సంస్థల బడ్జెట్‌ను మే 31 తేదీ నాటికి అంటే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఆమోదించాలి.

(సి) తమ పరిధిలో ఉన్న అన్ని విద్యా సంస్థలలోని హాజరు మరియు ఉపాధ్యాయుల సక్రమ విధుల పర్యవేక్షణ, మరియు అక్రమపద్ధతులకు పాల్పడే ఉపాధ్యాయులపై తగిన క్రమశిక్షణ చర్యల కోసం సంబంధిత క్రమశిక్షణా అధికారికి మండల పరిషత్తు నివేదించాలి. ఆయా సంబంధిత గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్తుకు తెలియపరుస్తూ సంబంధిత శిక్షణాధికారి చర్య తీసుకోవాలి.

**(ii) సంక్షేమం వసతి గృహాల నిర్వహణ:**

(ఎ) మండల పరిషత్తు తన పరిధిలోని వసతి గృహాలలో విద్యార్థులకు ఆహార సరఫరా, మరమ్మతులు మరియు ఇతర దైనందిన కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షించాలి.

(బి) తన పరిధిలోని వసతి గృహ సంక్షేమ అధికారులనుండి విద్యా సంవత్సరంలో రెండు పర్యాయాలు వసతి గృహాల పరిపాలన నివేదికను మండల ప్రజాపరిషత్తు కోరాలి.

(సి) వసతి గృహాలలో విద్యార్థులను చేర్చుకొను విషయములో సిఫార్సులు చేయు అధికారాన్ని మండల పరిషత్తు కలిగి ఉంటుంది.

(డి) విధులకు గైర్హాజరు మరియు సక్రమంగా విధులు నిర్వహించని వసతి గృహాల సంక్షేమ అధికారులు మరియు ఇతర సిబ్బందిపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మండల పరిషత్తు సంబంధిత క్రమశిక్షణ అధికారికి సిఫార్సు చేయాలి. క్రమశిక్షణాధికారి ఆయా సందర్భాన్ని బట్టి మండల పరిషత్తుకు లేదా గ్రామ పంచాయతీకి తెలియపరుస్తు చర్య తీసుకోవాలి.

**(iii) ఆరోగ్యం:**

పంచాయతీ రాజ్ సంస్థలు తమ పరిధిలోని ఆరోగ్య కేంద్రాల/సంస్థలకు మద్దతును, మార్గదర్శకత్వాన్ని, సమీక్షచేస్తూ ఈ క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి చూపాలి.

(ఎ) రూరల్ హెల్త్ మిషనులో భాగంగాఉన్న జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం మరియు అన్ని ఇతర పథకాల సమీక్ష మరియు పర్యావేక్షణ.

(బి) మందుల సరఫరా మరియు వాటి వాడకాన్ని సమీక్షించడం.

(సి) గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య విస్తరణ కార్యకలాపాల సమీక్ష మరియు పర్యవేక్షణ.

(డి) వ్యాధులు ప్రబలకుండా నిరోధించుటకు తీసుకున్న చర్యలు సమీక్ష, పర్యవేక్షణ.

(ఇ) గ్రామీణ ప్రాంతాలలో వైద్య ఆరోగ్య సంస్థల నిర్మాణాలు, పరిసరాలను పరిశుభ్రత మున్నగు విషయాలపై సమీక్ష, పర్యవేక్షణ.

(ఎఫ్) గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పంచాయతీరాజ్ సంస్థలే అంటే గ్రామస్థాయిలో గ్రామ పంచాయితీ, మండలంలో మండల ప్రజా పరిషత్తు, మరియు జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తులు వాటి పరిధిలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును స్వయంగా నిర్వహిస్తాయి.

(జి) పంచాయతీరాజ్ సంస్థలు గ్రామాలలో రక్షిత నీటి సరఫరా, పరిశుభ్రత, పారిశుధ్య వంటి కార్యక్రమాల యాజమాన్య బాధ్యత తీసుకుంటాయి.

(హెచ్) ఆరోగ్య కేంద్రాల పనితీరు మెరుగుదలకు ఏమైన సూచనలు పంచాయతీరాజ్ సంస్థలు చేసినప్పుడు, సంబంధిత అధికారులు వాటిపై తీసుకున్న చర్యల నివేదికను పంపించే బాధ్యత వహించాలి. ఆయా గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు మరియు జిల్లా పరిషత్తు నిర్వహించే సర్వ సభ్య సమావేశానికి, ఏ.ఎన్.ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వరసగా హాజరవుతారు.



(ఐ) ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి లేదా ఏ.ఎన్.ఎం లేదా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆరోగ్యానికి సంబంధించిన అంశాలు లేదా పరిశుభ్రత, పారిశుధ్య మెరుగుదలకు మరియు రక్షిత నీటి సరఫరా విషయమై చేసిన సూచనలను పంచాయతీరాజ్ సంస్థల్లో పనిచేసే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తీసుకున్న చర్య నివేదికను సంబంధిత ఆరోగ్య అధికారి లేదా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి పంపాలి.

(జె) మండల పరిషత్తు పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు సబ్ సెంటర్ల బడ్జెట్‌ను ఆమోదించాలి.

(కె) ఆర్థిక సంవత్సరం ప్రారంభమయిన నెలలోపు తన పరిధిలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు సబ్ సెంటర్ల పరిపాలన నివేదికలను మండల పరిషత్తు కోరాలి.

**(iv) మహిళా, శిశు సంక్షేమం:**

(ఎ) అంగన్‌వాడి కేంద్రాల బడ్జెట్‌ను గ్రామసభ ఆమోదించాలి.

(బి) ఆర్థిక సంవత్సరం ప్రారంభమయిన నెలలోగా తమ పరిధిలోగల ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు అధికారి నుండి పరిపాలన నివేదికలను మండల పరిషత్తు కోరాలి.

(సి) గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడి వర్కర్లు అంటే హెల్పర్లు, వర్కర్లను నియామకం మరియు వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొవడానికి గ్రామ పంచాయతీకి అధికారం ఉంటుంది.

**(v) గిరిజన ఉప ప్రణాళికతో సహా స్థానిక ప్రణాళికలు, వనరులపైన నియంత్రణ:**

(ఎ) ఆర్థిక సంవత్సరం ఆరంభమయినప్పటి నుండి నెలలోగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్లకు తదుపరి జిల్లా కలెక్టర్లు మండలాల వారీగా మండల పరిషత్తులకు గిరిజన ఉపప్రణాళిక కేటాయింపు (భౌతిక మరియు ఆర్థిక) వివరాలను తెలియజేయాలి.

(బి) గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంవత్సరం ప్రారంభమయిన నెలలోగా గిరిజన ఉప ప్రణాళిక భౌతిక, ఆర్థిక కేటాయింపులు వివరాలను మండల పరిషత్తు అభివృద్ధి అధికారి తెలియచేయాలి.

(సి) నెలకు ఒకసారి మండల పరిషత్తు, గ్రామ పంచాయతీ వారివారి పరిధిలో జరుగు గిరిజన ఉప ప్రణాళిక అభివృద్ధి అమలును సమీక్షించాలి.

(డి) గిరిజన ఉప ప్రణాళిక అమలుపై పరిపాలన/నివేదికలను సంబంధిత జిల్లా కలెక్టరుగారి ద్వారా మండల పరిషత్తు, గ్రామ పంచాయతీ ప్రభుత్వానికి సమర్పించాలి.

**(9) అప్పీలు, పునఃవిచారణ, సమీక్షాధికారం :**

(i) గ్రామసభ తీర్మానాన్ని విబేధించే వ్యక్తి లేదా సంస్థ అట్టి తీర్మానం ఆమోదం పొందిన 60 రోజులలోగా కమీషనరుకు అప్పీల్ చేసుకోవచ్చు. గ్రామసభ నిర్ణయాల వాస్తవికత లేదా చట్ట బద్దత గురించి విచారణ జరిపి, గిరిజనుల ప్రయోజనాలకు హాని జరగకుండా ఉండే ఆదేశాలు కమీషనరు జారీ చేయవచ్చు.

(ii) కమీషనరు జారీచేసిన ఆదేశం/ఉత్తర్వు విభేదించు లేదా వ్యక్తి/సంస్థ అవి వెలువడిన 90 రోజులల్లోగా ప్రభుత్వాన్ని పునఃవిచారణ జరపమని పిటీషన్ దాఖలు చేయవచ్చు.

(iii) కమీషనర్ ఉత్తర్వులను సమీక్షించి గిరిజనుల ప్రయోజనాల హని కలుగకుండా తగు ఉత్తర్వులు జారీ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

## ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంత పంచాయితీరాజ్ (పెసా) చట్టం1998 (ఏక్ట్ 7/98)

ఈ చట్టం ఏప్రిల్ 1998 నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టంలో పేర్కొనబడిన నియమాలు భారత రాజ్యాంగ అధికరణ 244 క్రింద సూచించబడిన రాష్ట్ర షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తిస్తాయి.

షెడ్యూల్డు ప్రాంత గ్రామ పంచాయితీ, మండల, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన ప్రత్యేక నియమాలు.



**242 ఎ**

1) రాష్ట్ర షెడ్యూల్డు ప్రాంతంలో గల గ్రామ పంచాయితీ మండల పరిషత్, మరియు జిల్లా పరిషత్‌లకు ఈ నియమాలు వర్తిస్తాయి.

2) ఈ నియమాలు వీటికి భిన్నంగా ఉన్న ఇతర పంచాయితీరాజ్ చట్టాంశాలను అధిగమిస్థాయి.

**242 బి**

ఆచార, సంప్రదాయాల ప్రకారం వారి వ్యవహారాలు నిర్వహించుకుంటూ నివసిస్తున్న ప్రజల స్థావరాల సముదాయం లేదా శివారు గ్రామం లేదా శివారు గ్రామాలను "గ్రామం" గా పరిగణిస్తారు.

**242 సి**

1) ప్రస్తుతం అమలులో గల చట్టాలకు, సంప్రదాయబద్ధ వివాద పరిష్కార పద్ధతులకు భిన్నంగా కాకుండా ప్రజల ఆచార సాంప్రదాయాలు పరిరక్షించేందుకు 'గ్రామసభ'కు అధికారం ఉంటుంది.

2) ఎ) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ చేపట్టే సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుకు గ్రామసభ ముందుగా అనుమతినివ్వాలి.

బి) పేదరిక నిర్మూలనా పథకం మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల క్రింద లబ్ధిదారుల గుర్తింపు మరియు ఎంపికచేసే బాధ్యత ఉంటుంది.

సి) అభివృద్ధి పథకాల ప్రణాళికల క్రింద గ్రామ పంచాయితీలు ఖర్చు చేసిన నిధులకు వినియోగ ధృవీకరణ పత్రం ఆయా గ్రామసభల నుండి పొందాలి.

**242 డి**

షెడ్యూల్డు ప్రాంత మండల పరిషత్ మరియు గ్రామ పంచాయితీల పరిధిలో గల జనాభా ప్రాతిపదికపై ఆయా మండల పరిషత్ మరియు గ్రామ పంచాయితీల ఎన్నికలలో స్థానాలు కేటాయించాలి.

మొత్తం సీట్లలో ఒకటిన్నరకు తగ్గకుండా షెడ్యూల్డు తెగల వారికి రిజర్వేషన్లు ఉంటాయి.

గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు మండల పరిషత్ అధ్యక్ష స్థానాలు షెడ్యూల్డు తెగల వారికి కేటాయింపు.

**242 ఇ**

మండల పరిషత్‌లలో ఏ షెడ్యూల్డు తెగల వారికైనా ప్రాతినిధ్యం లభించకపోతే ఆ గిరిజన తెగల వారిని నామినేట్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఆ విధంగా నామినేట్ చేయబడిన వారి సంఖ్య మండల పరిషత్‌లకు ఎన్నిక కాబడుతున్న వారి సంఖ్యలో 1/10 వంతుకు మించరాదు.

**242 ఎఫ్**

షెడ్యూల్డు ప్రాంతంలో అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కొరకు చేపట్టే భూసేకరణ విషయంలో మరియు నిర్వాసితులయ్యే వారి పునరావాసం విషయంలో ముందుగా మండల పరిషత్‌లను సంప్రదించాలి. ప్రాజెక్టు ప్రణాళిక రచన మరియు దాని అమలు రాష్ట్రస్థాయిలో సమన్వయ పర్చబడుతుంది.

**242 జి**

చిన్న తరహా నీటివనరులు ప్రణాళిక మరియు నిర్వహణ బాధ్యత ఆయా గ్రామపంచాయితీ, మండల పరిషత్ లేదా జిల్లా పరిషత్‌లకు అప్పగించడం.

**242 హెచ్**

(1) షెడ్యూల్డు ప్రాంతాంలో గల లఘు ఖనిజాల సర్వే లైసెన్సు లేదా మైనింగు లీజులు మంజూరు చేసే ముందు గ్రామ పంచాయితీ సిఫార్సులను పరిగణలోకి తీసుకోవాలి.

(2) వేలం ద్వారా లఘు ఖనిజాలు వెలికి తీసుకొనేందుకు ఇవ్వబడే రాయతీల విషయంలో ముందుగా గ్రామ పంచాయితీ సిఫార్సులను పరిగణలోకి తీసుకోవాలి.



**242 ఐ**

(1) ప్రభుత్వం పేర్కొనబడిన విధంగా గ్రామ పంచాయితీ లేదా గ్రామసభ ఈ క్రింది అధికారాలు ఉంటాయి.

ఎ) మద్యపాన నిషేదం అమలు లేదా వినియోగ క్రమబద్ధీకరణ లో దా అమ్మకాలపై ఆంక్షలు విధించే అధికారం.

బి) చిన్న తరహా అటవీ ఫలసాయంపై యాజమాన్యం.

సి) షెడ్యూల్డు ప్రాంతంలో అన్యాక్రాంతం కాబడిన గిరిజన భూమిని స్వాధీనపర్చడం.

డి) గ్రామ సంతల నిర్వహణ.

ఇ) గిరిజనులతో చేసే వడ్డీ వ్యాపారంపై నియంత్రణాధికారం.

(2) మండల పరిషత్‌కు ఈ క్రింది అధికారాలు ఉంటాయి.

ఎ) సామాజిక రంగంలో పనిచేసే సంస్థలపై మరియు వాటితో పనిచేసే వారిపై నియంత్రణ.

బి) ఉప ప్రణాళిక ప్రాంతంతో సహా అన్ని స్థానిక ప్రణాళికల మరియు వనరులపై నియంత్రణ.

## కేంద్ర షెడ్యూల్డు ప్రాంత పంచాయతీ రాజ్ విస్తరణ చట్టం (పెసా) 1996

## పంచాయితీ చట్ట నిబంధనలు ( షెడ్యూల్డు ప్రాంతాలకు విస్తరణ) చట్టం 1996

1. ఈ చట్టాన్ని పంచాయతీ నిబంధనలు (షెడ్యూల్డు ప్రాంతాల విస్తరణ చట్టం 1996)గా పిలువబడుతుంది.

2. షెడ్యూల్డు ప్రాంతాలు “అంటే భారత రాజ్యాంగంలోని 244 అధికరణలో క్లాజు 11లో పేర్కొనబడిన ప్రాంతాలు.

3. సెక్షన్ 4లో పేర్కొనబడిన మినహాయింపులు మార్పులకు లోబడి భారత రాజ్యాంగంలో తొమ్మిదవ భాగంలో పంచాయతీలకు సంబంధించిన నియమాలు షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తిస్తాయి.

4. ఈ క్రింది పేర్కొనబడిన నియమాలకు భిన్నంగా భారతరాజ్యాంగం తొమ్మిదవ భాగంలో పేర్కొనబడిన నియమాలతో నిమిత్తం లేకుండా ఏ రాష్ట్ర శాసనసభ చట్టాలు చేయడానికి వీలులేదు.

ఎ) ఆచార, సంప్రదాయాలు, సామాజిక మరియు మతపరమైన పద్ధతులు మరియు సామాజిక వనరుల నిర్వహణ సాంప్రదాయ పద్ధతులకు అనుగుణంగానే రాష్ట్ర శాసనసభలు పంచాయతీ చట్టాలు రూపొందించాలి.

బి) ఆచార, సంప్రదాయా ప్రకారం వారి వ్యవహారాలు నిర్వహించుకుంటూ నివశిస్తున్న ఆవాసం, ఆవాసాల సముదాయం లేదా శివారు గ్రామం లేదా శివారు గ్రామాలను "గ్రామం"గా పరిగణిస్తారు.

సి) గ్రామ పంచాయతీ ఎన్నికల జాబితాలో చేర్చబడిన వ్యక్తులందరు ప్రతి గ్రామంలో ఉండే గ్రామ సభలో సభ్యులు.

డి) ప్రజల ఆచార సంప్రదాయాలు వారి సాంస్కృతిక గుర్తింపు ఉమ్మడి వనరుల పరిరక్షణ మరియు సంప్రదాయ పద్ధతులలో వివాదాలు పరిష్కరించుకొనే అధికారం గ్రామసభకు ఉంటుంది.

ఇ) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ చేపట్టే సామాజిక మరియు ఆర్థిక పథకాల ప్రణాళికల అమలుకు ముందుగా గ్రామసభ అనుమతి పొందాలి.

పేదరిక నిర్మూలన పథకం మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కింద లబ్ధిదారులు గుర్తింపు మరియు ఎంపిక చేసే బాధ్యత.

ఎఫ్) 'ఇ' సెక్షనులో పేర్కొనబడిన అభివృద్ధి పథకాల ప్రణాళికల కింద చేసిన నిధుల ఖర్చుకు వినియోగ ధృవీకరణ పత్రం ఆయా గ్రామ పంచాయతీలు గ్రామసభల నుంచి పొందాలి.

జి) గ్రామ పంచాయతీ ప్రాతిపధికపై భారత రాజ్యాంగం తొమ్మిదవ భాగంలో రిజర్వేషను కల్పించిన ఆయా కులాల జనాభా ప్రాతిపదికపై షెడ్యూల్డు ప్రాంతాలలో పంచాయతీలకు రిజర్వేషన్లు ఉంటాయి. అయితే మొత్తం సీట్లలో షెడ్యూల్డు తెగల వారికి ఒకటిన్నర కంటే తగ్గకుండా ఉండాలి.



అన్ని పంచాయతీ స్థాయిలలో చైర్మన్ పదవులు గిరిజనులకు కేటాయించబడ్డాయి.

హెచ్) మధ్యంతర స్థాయి లేదా జిల్లా స్థాయి పంచాయతీలలో ఏ షెడ్యూల్డు తెగల వారికైనా ప్రాతినిధ్యం లభించనిచో ఆ గిరిజన తెగల వారిని నామినేట్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. అయితే ఆ విధంగా నామినేట్ చేయబడిన వారి సంఖ్య ఆయా పంచాయతీ సంస్థలకు ఎన్నిక కాబడుతున్న వారి సంఖ్యలో 1/10 వంతుకు మించరాదు.

ఐ) షెడ్యూల్డు ప్రాంతాలలో అభివృద్ధి ప్రాజెక్టు నిర్మాణాల కొరకు చేపట్టే భూసేకరణ విషయంలో మరియు నిర్వాసిత్వానికి గురికాబడే వారి పునరావాసం విషయంలో ముందుగా గ్రామసభ లేదా గ్రామ పంచాయతీలను సంప్రదించాలి. ప్రాజెక్టు ప్రణాళిక రచన మరియు అమలు విషయంలో రాష్ట్ర స్థాయిలో సమన్వయ పర్చడం జరుగుతోంది.

జె) చిన్నతరహా వనరులు (చెర్వులు, కాలువలు, కుంటలు)నిర్వహణ బాధ్యత ఆయా స్థాయి పంచాయతీలకు అప్పగించాలి.

కె) షెడ్యూల్డు ప్రాంతాలలో లఘు ఖనిజాల మైనింగ్ లీజులు లేదా సర్వే లైసెన్సులు జారీచేయడానికి ముందుగా ఆయా గ్రామ సభ లేదా గ్రామపంచాయతీ సిఫార్సులు ఖచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలి.

ఎల్) వేలం ద్వారా లఘు ఖనిజాలు వెలికి తీసుకొనేందుకు ఇవ్వబడే రాయతీల విషయంలో గ్రామ సభ లేదా గ్రామ పంచాయతీ సిఫార్సులు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలి.

ఎమ్) షెడ్యూల్డు ప్రాంతాలలో పంచాయతీలు స్వపరిపాలన సంస్థలుగా రూపుదిద్దుకొవడానికి వీలుగా గ్రామసభలకు మరియు ఆయా పంచాయతీ స్థాయికి ఈ క్రింది అధికారాలు రాష్ట్ర శాసనసభ సమకూర్చాలి.

(1) మద్యపాన నిషేదం అమలు లేదా వినియోగ క్రమబద్ధీకరణ లేదా అమ్మకాలపై ఆంక్షలు విధించడం.

(2) చిన్నతరహా అటవీ ఫలసాయంపై యాజమాన్యం

(3) షెడ్యూల్డు ప్రాంతాలలో గిరిజనుల భూమి అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం లేదా చట్ట వ్యతిరేకంగా అన్యాక్రాంతం కాబడిన గిరిజనుల భూమిని తిరిగి స్వాధీన పర్చుకొనేందుకు తగు చర్యలు తీసుకొనే అధికారం.

(4) గ్రామసంతల నిర్వహణ.

(5) గిరిజనులతో చేసే వడ్డీ వ్యాపారంపై నియంత్రణాధికారం.

(6) సామాజిక రంగంలో పనిచేసే సంస్థల పని తీరుపై నియంత్రణ.

(7) ఉప ప్రణాళిక ప్రాంతంతో సహా అన్ని స్థానిక ప్రణాళికల మరియు వనరులపై నియంత్రణ.

ఎన్) దిగువ స్థాయి పంచాయతీ/గ్రామసభల అధికారాలు ఎగువస్థాయి పంచాయతీలు కబళించకుండా అన్ని స్థాయి పంచాయతీలు స్థానిక స్వపరిపాలన సంస్థలుగా రూపొందేలా తగు అధికారాలు రాష్ట్ర శాసనాలలో పొందుపర్చాలి.

ఒ) షెడ్యూల్డు ప్రాంతాలలో జిల్లాస్థాయిల పంచాయతీ పరిపాలనా ఏర్పాట్లు 6వ షెడ్యూలు కింద సూచించిన పాలనా పద్ధతిగా ఉండేటట్లు రాష్ట్ర శాసన సభ చూడాలి.

5. ఈ చట్టం అమలులోకి రాకముందు అమలులో ఉన్న పంచాయతీ చట్ట నియమాలు ఈ చట్టానికి భిన్నంగా ఉన్నట్లయితే అవి ఆయా రాష్ట్ర శాసనసభలు సవరణ లేదా రద్దు చేసేంతవరకు కొనసాగుతాయి లేదా ఈ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందిన తేది నుండి ఒక ఏడాది వరకు మాత్రమే అమలులో ఉంటాయి. అలాగే ప్రస్తుతం ఉన్న పంచాయతీ సంస్థలు ఆయా రాష్ట్ర శాసనసభలు రద్దు చేసేంత వరకు లేదా వాటి పూర్తికాల పరిమితి అయ్యేంతవరకు కొనసాగుతాయి.



# గ్రామ పంచాయితీలకు అధికారాల బదిలీ -ప్రభుత్వ ఉత్తర్వులు

## 1. పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ

### 1. వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాలు : -

ఎ) వాటర్ షెడ్ ప్రాజెక్టుల ప్రణాళికల తయారు మరియు అమలులో పాల్గొనుట.

బి) గ్రామసభ ద్వారా వాటర్ షెడ్ ప్రాజెక్టుల యందు భూమి/నీరు వినియోగ ప్రణాళికలను ఆమోదించుట.

సి) వాటర్ షెడ్ ప్రాజెక్టుల అమలు యందు ప్రత్యక్ష భాగస్వామ్యం కొరకు స్వయం సహాయక సంఘాల, గ్రామ సమైఖ్యసంఘాల వినియోగదారుల గ్రూపుల ఏర్పాటుకు సహకరించుట.

డి) వాటర్‌షెడ్ ప్రాజెక్టుల ద్వారా ఏర్పడిన ప్రజల ఉమ్మడి ఆస్థులను నిర్వహించుట.

ఇ) పనుల ప్రగతిని పర్యవేక్షించుట, నాణ్యతను పరిశీలించుట.

ఎఫ్) వాటర్‌షెడ్ ప్రాజెక్టుల కింద వ్యక్తిగత పనులను చేపట్టడానికి కావలసిన లబ్దిదారుల ఎంపిక మరియు అవసరమగు సహాయము అందించుట.

జి) పనుల ప్రగతిని అనుసరించి మండల పరిషత్తుల ద్వారా గ్రామపంచాయితీలకు జిల్లా నిటి యాజమాన్య సంస్థ నిధులను విడుదల చేస్తుంది. వాటర్ షెడ్ ప్రాజెక్టు అమలు కాలమందు సెక్రటరీ సేవలను గ్రామపంచాయితీ వినియోగించుకొనవచ్చును.

### 2. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం : -

ఎ) వార్షిక శ్రామిక బడ్జెట్‌ను తయారు చేయుట, ఆమోదించుట.

బి) ఉపాధి పనులను గుర్తించుట

సి) ఉపాధి ద్వారా వేతనాలు కోరే వారి పేర్లను నమోదు చేసుకొనుట, జాబ్ కార్డులు జారీ చేయుట, ఉపాధి కోరే వారిని ప్రోత్సహించుట, పనులను ప్రారంభించుట.

డి) అన్ని రికార్డులు, రిజిస్టర్లు నిర్వహించుట.

ఇ) షెల్ఫ్ ఆఫ్ వర్కులను నిర్వహించుట (ఉపాధి పనులను గుర్తించి ఉంచుకొనుట)

ఎఫ్) పనుల జరిగే స్థలాల వద్ద అన్ని వసతులు కల్పించేలా చూడటం.

జి) అప్పగించిన పనులకు సామాగ్రిని సేకరించుకొనుట (మెటీరియల్)

హెచ్) సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నిర్మహించుట.

ఐ) ఉపాధి కోరిన ప్రతీ కుటుంబానికి కనీసం 100 రోజుల పని దొరికేలా చర్యలు తీసుకొనుట.

జె) హాజరు పట్టీలు నిర్వహించుట, మండల ప్రజా పరిషత్తుకు ఏప్పటికప్పుడు అందచేయుట.

కె) ఫీల్డ్ అసిస్టెంటు, మేట్‌లను గుర్తించుటలో సహకరించుట.

ఎల్) సామాగ్రి కొనుగోలు కొరకు, జిల్లా నీటి యాజమాన్య సంఘం ప్రాజెక్టు డైరెక్టర్/ మండల ప్రజాపరిషత్తు ద్వారా నిధులు విడుదలచేస్తుంది.

ఎమ్) ఉపాధి హామీ పథకం అమలులో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌ల సేవలను గ్రామపంచాయితీ తీసుకొనవచ్చును.

**3. పింఛనులు : -**

ఎ) గ్రామసభలలో అర్హత గల ఫించనుదారులను గుర్తించుట.

బి) చనిపోయినవారిని గుర్తించి వారి పేర్లను జాబితాల నుండి తొలగించేందుకు గ్రామసభ సిఫార్సుల కోసం వివరాలు ముందుంచుట.

సి) పింఛను బట్వాడాను గ్రామసభలో సమీక్షించుట.

డి) నూతన పింఛన్ దార్ల జాబితాలను ఎప్పటికప్పుడు తయారుచేసుకోవడం.

ఇ) పింఛను పంపిణీ సంబంధించిన రికార్డులను నిర్వహించుట.

ఎఫ్) గ్రామపంచాయితీ సర్పంచ్/సెక్రటరీల సమక్షములో పింఛనుల పంపిణీ జరుగుతుంది.



జి) స్థానికుల నిర్ణయం ప్రకారం గ్రామపంచాయితీ కార్యదర్శి గ్రామసమైఖ్య సహకారంతో సేవలు.

**(జి.ఓ.ఎం.ఎస్.నెం.571. పి.ఆర్.డి (ఆర్.డి) శాఖ, తేది: 26-12-2007)**

**4. నీటి సరఫరా, పారిశుధ్యం : -**

**1. నీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధిపరచుట (రూ. 132 కోట్లు వార్షిక ప్రణాళిక):-**

ఎ) గ్రామసభ మరియు గ్రామ పంచాయితీల ప్రమేయముతో పథకములు మరియుఅమలు చేసే ప్రదేశాలను గుర్తించడం.

బి) ఒకే గ్రామపంచాయితీ పరిధిలో గల పథకముల నిర్వహణ (వార్షిక కేటాయింపు 63 కోట్లు)

సి) ఓ.హెచ్.ఎస్.ఆర్‌లు శుభ్రపరచుట, నూతులను క్రమంతప్పకుండా క్లోరినేట్ చేయుట.

డి) గ్రామ పంచాయితీ పరిధిలోగల అన్ని గ్రామాల కుటుంబాలకు త్రాగునీటి సరఫరాను సక్రమంగా అందచేయుట.

ఇ) నీటి నాణ్యతను పరిశీలించుట, కాపాడుట.

ఎఫ్) గ్రామంలో మంచినీటి పైపులైను పనుల నిర్వహణ

జి) ఇంటి కనెక్షన్లను ప్రోత్సహించుట.

హెచ్) నీరు మరియు పారిశుధ్య కమిటీలను ఏర్పాటుచేసి యూజర్ చార్జీలు వేసి వసూలు చేయటం.

**2. గ్రామీణ పారిశుధ్యం : -**

ఎ) గ్రామ పంచాయితీ నందు సంపూర్ణ పారిశుధ్య ప్రణాళికలు తయారుచేయుట మండల పరిషత్‌కు సమర్పించుట.

బి) సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమాన్ని అమలుచేయటం.

సి) వీధులను శుభ్రపరచుట, మురుగు కాల్వల శుభ్రత, నిర్మాణాలు చేసట్టడం, వ్యర్థపదార్థాల నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, మురుగునీటి పారుదల, ఇంకుడు గుంటలు, మంచినీటి వనరుల చుట్టు ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించుట, డంపింగ్ యార్డులను ఏర్పాటుచేయుట మరియు ఆరోగ్యం, పారిశుద్ధ్యం పై అవగాహన కలుగచేయుట.

**(జి.ఓ.ఎం.ఎస్.నెం.569-పి.ఆర్. అండ్ ఆర్.డి. శాఖ ది.22.12.2007)**

## 2. వ్యవసాయం మరియు సహకార శాఖ

**1. భూసార మరియు నీటి సంరక్షణ - వాటర్ షెడ్ అభివృద్ధి : -**

వాటర్‌షెడ్‌ల ఎంపిక

**2. విపత్తుల నిర్వహణ ప్రకృతి వైపరిత్యాలు : -**

ప్రకృతివిపత్తులు సంభవించినప్పుడు నష్టాలను అంచనా వేయడానికి సర్వే చేయించి నివేదికలు తయారుచేయటం.

**3. ప్రోత్సాహక బహుమతులు : -**

రైతుల జాబితాలను రూపొందించి మండల పరిషత్తులకు పంపుట.

**(జి.ఓ.ఎం.ఎస్.నెం. 1 వ్యవసాయ మరియు సహకార శాఖ తేది:01-01-2008)**

## 3. పశుసంవర్థక, మత్స్యాభివృద్ధి-మత్స్యకారుల సంక్షేమశాఖ

**1. పశు సంవర్థక సేవలు : -**

ఎ) గ్రామాలలో పశువైద్యశిబిరాల నిర్వహణలో సహకారం.

బి) వ్యాధులు ప్రబలినపుడు సమాచారమును పశుసంవర్ధక శాఖ వారికి తెలియపరుచుట.

సి) పశు – సంవర్ధక శాఖనందు పనిచేయుచున్న సిబ్బంది పనితీరుని పర్యవేక్షించుట, ఎక్కడైనా సిబ్బంది అవసరమైనచో పారా–వెట్స్‌ని గుర్తించుట.



**2. పశుగ్రాసం అభివృద్ధి : -**

ఎ) పశుగ్రాసం అవసరాలను గుర్తించి మండల పరిషత్తుకు నివేదించుట.

బి) పశుగ్రాసం పండించుటకు లబ్ధిదారులను గుర్తించుట.

సి) లబ్ధిదారులకు, రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీచేయుట.

**3. పశుగన భీమా : -**

ఎ) పశువులకు భీమా సౌకర్యం వర్తింపచేయుటకు లబ్ధిదారులను ఎంపిక చేయటం, ప్రీమియం వసూలుకు సహకరించటం.

**4. ప్రకృతి వైపరిత్యాల సమయంలో సహాయ కార్యక్రమాలు : -**

ఎ) ప్రకృతి వైపరిత్యాల సమయంలో పశువులకు ప్రత్యేక సహాయ శిబిరాలు నిర్వహించుట, ఇతర సహాయం కొరకు లబ్ధిదారులను/రైతులను గుర్తించుట.

**5. భవనాల నిర్మాణము మరియు నిర్వహణ : -**

భవనాల నిర్మాణం కొరకు అనువైన స్థలాల ఎంపిక, భవనాల నిర్మాణపు పనులు/మరమ్మత్తు/నిర్వహణలను పర్యవేక్షించుట.

**6. ప్రభుత్వేతర పశుగణ క్షేత్రాల నియంత్రణ : -**

ప్రభుత్వేతర పశుగణ క్షేత్రాలకు అనుమతులు జారీచేయుట.

**7. కబేళాలు : -**

కబేళాల ఏర్పాటు, మాంస ప్రమాణాలు పరిశీలించుట.

**8. పరపతి సౌకర్యం : -**

పరపతి సౌకర్యం కొరకు లబ్ధిదారుల ఎంపిక.

**9. రైతుల సామర్థ్యాల పెంపుదల : -**

గ్రామాలలో అవగాహణ శిబిరాల ఏర్పాటుకు వారి అవసరాలు గుర్తింపు.

**(పశు సంవర్ధన, పాడి అభివృద్ధి మరియు మత్స్యశాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 106 తేది: 31-12-2007)**

**10. భూతల మరియు సముద్ర ప్రాంతాలలో మత్స్యాభివృద్ధి : -**

ఎ) చేపల పెంపకమునకు గ్రామ కుంటలను అభివృద్ధి చేయుట.

బి) వివిధ కార్యక్రమాల క్రింద సహాయం కోరకు లబ్ధిదారులను గుర్తించుట.

సి) పడవలు, వలలు మరియు ఇతర సామాగ్రి పంపిణీలో మండల పరిషత్తుకు సహకరించడం.

డి) చేపల కుంటల మరియు చెరువుల అభివృద్ధి.

ఎఫ్) గ్రామపంచాయితీ ఆధీనములోగల చెఱువులు/కుంటలలో చేపల వేట హక్కులకు లీజుకు ఇవ్వటం.

**11. మత్స్యకారుల సంక్షేమ కార్యక్రమాలు : -**

ఎ) ప్రభుత్వం/మండల పరిషత్/జిల్లా పరిషత్ పథకాల అమలుకు గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక.

బి) భీమా పథకములలో చేరే విధంగా మత్స్యకారులను ప్రోత్సహించుట.

సి) అర్హతగల మత్స్యకారులను (పురుషుల మరియు స్త్రీలతో) గుర్తించి స్వయం సహాయక సంఘముల ఏర్పాటు.

**(పశు సంవర్ధన, పాడి అభివృద్ధి మరియు మత్స్యశాఖ**
**జి.ఓ.ఎం.ఎస్.నెం. 1 05 తేదీ: 31-12-2007)**

## 4. సాంఘిక సంక్షేమ శాఖ

**1. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో అడ్మిషన్లు : -**

అర్హతగల విద్యార్థుల గుర్తించుట, వారి పేర్లు మండల పరిషత్తుకు సిఫారసు చేయుట.

**2. స్కూల్ యూనిఫారములు ఇతర వస్తువుల పంపిణీ : -**

దుస్తులు ఇతర వస్తువుల పంపిణీని చేపట్టడం, సంబంధిత రికార్డులను నిర్వహించటం.



**3. కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం : -**

కమ్యూనిటీ భవనాల నిర్మాణం కొరకు స్థలం ఎంపిక

**4. అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్ఠ : -**

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు స్థలాల ఎంపిక

**5. పౌరహక్కుల రక్షణ మరియు అత్యాచారాల నిరోధక చట్టాల అమలు : -**

ఎ) షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల వారిపై అత్యాచారాల నివారణకు కరపత్రాలు, పోస్టర్లు మరియు స్లైడ్‌ల ద్వారా చట్టాలపై సాధారణ అవగాహన కలుగచేయుట.

**(జి.ఓ.ఎం.ఎస్.నెం.138 సాంఘిక సంక్షేమ శాఖ ది.24.12.2007)**

## 5. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ

**1. కులాంతర వివాహాలు చేసుకొన్న దంపతులకు ప్రోత్సాహకాలు : -**

కులాంతర వివాహం చేసుకొన్న అర్హతగల దంపతులను గుర్తించుట.

**2. హాస్టల్‌లో విద్యార్థుల ప్రవేశం కొరకు నమోదు : -**

సమీపంలోగల హాస్టల్ నందు ప్రవేశం కోరకు నియమాల ప్రకారం అర్హతగల విద్యార్థుల పేర్లను గ్రామపంచాయితీ సిఫార్సు చేయవచ్చు.

**3. ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం : -**

పారిశుద్ధ్య నిర్వహణ

**(జి.ఓ.ఎం.ఎస్.నెం.35 - వెనుకబడిన తరగతుల సంక్షేమ (బి2) శాఖ తేది.24.12.2007 )**

## 6. ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖ

**1. ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం : -**

ఎ) పంచాయితీ రాజ్ సంస్థలు తమ పరిధిలోగల ఆసుపత్రుల కర్యకలాపాలు సమీక్షించి తగు సూచనలు ఇవ్వవచ్చును.

బి) జాతీయ ఆరోగ్య మిషను మరియు ఇతర కార్యక్రమముల క్రింద వచ్చు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించుట మరియు పర్యవేక్షించుట.

సి) మందుల సరఫరా మరియు ఉపయోగమును సమీక్షించుట.

డి) గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కార్యకలాపాలను సమీక్షించుట మరియు పర్యవేక్షించుట.

ఇ) అంటువ్యాదులు ప్రభలకుండా తీసుకున్న చర్యలను సమీక్షించి, పర్యవేక్షించుట.

ఎఫ్) వైద్య, ఆరోగ్య సంస్థల నిర్మాణము, నిర్వహణ మరియు పరిసరాల పారిశుద్ధ్యము సమీక్షించి పర్యవేక్షించుట.

జి) జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు గ్రామ పంచాయితీలు తమతమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల కార్యకలాపములు తమ స్వంతముగా భావించవలయును.

హెచ్) పంచాయితీరాజ్ సంస్థలు రక్షిత త్రాగునీరు, ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యము మొదలగు కార్యకలాపముల యాజమాన్యం స్వీకరించవలెను.

**(జి.ఓ.ఎం.ఎస్.నెం.324 - ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ తేది.24.12.2007)**

## 7. పాఠశాల విద్యా శాఖ

### 1. పాఠశాల విద్య : -

ఎ) ప్రతీ గ్రామ పంచాయితీ నందు గ్రామ సర్పంచ్ అధ్యక్షునిగా విద్యకు సంబంధించిన ఉపకమిటీ ఏర్పాటు చేయాలి.

బి) గ్రామ పంచాయితీ పరిధిలో గల అన్ని పాఠశాలల పనితీరును ఉపకమిటీకి పర్యవేక్షించే అధికారం ఉంటుంది.

సి) పాఠశాల ఉపాధ్యాయులు విద్యా ఉపకమిటీతో సమావేశం నిర్వహించి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హజరు, డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలు, పాఠశాల నిర్వహణ అవసరాలు గుర్తించి గ్రామ పంచాయితీనుంచి కోరవలసిన సహకారం గురించి చర్చించవలెను.



ఉపాధ్యాయుల హజరు తనిఖీ, పాఠశాల సక్రమనిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, తనిఖీచేసే అధికారం గ్రామ పంచాయితీకి ఉంటుంది.

పాఠశాల అభివృద్ధికి సంబంధించి నిర్వహణ సామాగ్రి, నూతన నిర్మాణాల నాణ్యత ప్రమాణాలను ఉపకమిటి తనిఖీ చేసి లోపాలను ఉన్నత అధికారులకు తెలియజేసే అధికారం ఉంటుంది.

ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ గ్రామ పంచాయితీ సహకారంతో విద్యా ఉపకమిటిలు చేపట్టాలి.

**(జి.ఓ.ఎం.ఎస్.నెం.2 - పాఠశాల విద్యా శాఖ తేది.3.1.2008 )**

# గ్రామసభ తీర్మానాలు - మోడల్ నమూనాలు

## 1. గ్రామ సభ తీర్మానం

గ్రామం పేరు :
తేదీ :
గ్రామసభ జరిగిన ప్రదేశం/సమయం:
హాజరైన సభ్యుల సంఖ్య :
ఎజెండా అంశాలు : 1.
2.
3.

చర్చించిన అనంతరం ప్రతిపాదనలు:

(1) ప్రతిపాదన :
ఆమోదం : అంగీకరించే వారి సంఖ్య ( )
వ్యతిరేకించే వారిసంఖ్య ( )
తీర్మానం :

(2) ప్రతిపాదన :
ఆమోదం : అంగీకరించే వారి సంఖ్య ( )
వ్యతిరేకించే వారిసంఖ్య ( )
తీర్మానం :

(3) ప్రతిపాదన :
ఆమోదం : అంగీకరించే వారి సంఖ్య ( )
వ్యతిరేకించే వారిసంఖ్య ( )
తీర్మానం :

(సం.) (సం.)
కార్యదర్శి వైస్ ప్రెసిడెంట్
(గ్రామసభ) (గ్రామసభ)

గ్రామసభ సభ్యుల సంతకాలు:





## 2. నిధుల ధృవీకరణ పత్రం:

గ్రామసభ తీర్మానంసంఖ్య :
తేదీ :
గ్రామ పంచాయితీ పేరు :
గ్రామం పేరు :
పనుల వివరాలు :
మంజూరుకాబడిన బడ్జెట్ వివరాలు :
**ఖర్చుల వివరాలు :**
కూలీలకు :
మెటీరియల్‌కు :
**రవణా మరియు ఇతర ఖర్చులు** :
పని పేరు :
పూర్తయిన పని వివరం :
పూర్తికావలసిన పని వివరం :

కార్యదర్శి వైస్ ప్రెసిడెంట్
(గ్రామసభ) (గ్రామసభ)
తేదీ:

## 3 గ్రామసభ ఉమ్మడి ఆస్తుల నిర్వహణ రిజిష్టరు

| వరుస సంఖ్య | ఉమ్మడి ఆస్థి పేరు | వివరాలు | ప్రస్తుత వినియోగం | వినియోగంలో మార్పులు | తీర్మానాల వివరాలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

ఉమ్మడి ఆస్థులు:

1. చెర్వులు, 2. కాలువలు, 3. చెక్‌డాం / రిజర్వాయర్లు 4. వాటర్ షెడ్ నిర్మాణం, 5. రక్షిత మంచినీటి పథకం, 6. రహదార్లు, 7. కమ్యూనిటీ భవనం, 8. పాఠశాల భవనం, 9. ప్రాధమిక ఆరోగ్య సబ్ సెంటర్లు, 10. పౌర సరఫరా డిపోలు, 11. అంగన్‌వాడీ కేంద్రాలు, 12. మహిళా మండలి భవనం, 13. లైబ్రరీ, 14. మార్కెట్ స్థలాలు, 15. మురుగు కాల్వలు, 16. ఇతర ప్రభుత్వ నిర్మాణాలు, 17. ఉమ్మడి భూములు, 18. వృక్షాలు, 19. పోరంబోకు భూములు, 20. పుంతలు, 21. తోపులు, 22. రచ్చబండ స్థలాలు, 23. పంటనూర్పు స్థలాలు, 24. ఇతర సాంప్రదాయక స్థలాలు.



## 4. ప్రభుత్వ పథకాలు - లబ్దిదారు రిజిస్టర్

| వరుస సంఖ్య | ప్రభుత్వం/పథకం పేరు | లబ్దిదారుని పేరు | ఇప్పటివరకూ ఎటువంటి లబ్దిచేకూరింది | భూమిలేని పేదలు | ఒంటరి మహిళలు | నిరాధరణకు గురైనవారు | వికలాంగులు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

## 5. గ్రామసభ నగదు పుస్తకం

బ్యాంకు పేరు:
పోస్టాఫీసు:
గ్రామపెద్దపేరు:

| వరుస సంఖ్య | తేది | సొమ్ము చెల్లింపు మొత్తం | చెల్లించిన వారిపేరు | ఎందు నిమిత్తం | జమచేసిన తేదీ | నెలాఖరుకు జమఅయిన మొత్తం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

## 6. గిరిజన భూమి అన్యాక్రాంతంపై ఫిర్యాదు

| | | |
|---|---|---|
| గ్రామసభ తీర్మానం సంఖ్య | : | |
| తేదీ | : | |
| ఫిర్యాదు దారుని పేరు | : | |
| గిరిజనేతరుని పేరు | : | |
| ఆక్రమణ భూమి వివరం | : | |
| సర్వే నెంబరు | : | |
| విస్తీర్ణం | : | |
| గిరిజనుని భూమి బదలాయింపు | : | |
| జరిగిన తీరు | : | అమ్మకం/కౌలు/తనఖా/దానం/ ఆక్రమణ/బినామీ/ఇతరత్రా బదలాయింపులు |
| ఉల్లంఘంచిన నియమాలు | : | భూ బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు(1 ఆఫ్ 1970) |
| తీర్మానం | : | |

కార్యదర్శి (గ్రామసభ) — వైస్ ప్రెసిడెంట్ (గ్రామసభ)

తేదీ:

**ఉదాహరణ - తీర్మానం:** గిరిజన, గిరిజనేతర్ల భూమి వివరాలు, సాగువివరాలు, సంబంధించిన పత్రాలు పరిశీలించిన తర్వాత భూ బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు(1 ఆఫ్ 1970)అతిక్రమించి గిరిజనేతరుడు సాగు చేసుకుంటునట్లుగా గ్రామసభ విచారణలో తేలింది. అందువల్ల భూ బదలాయింపు క్రమబద్ధీకరణ నిబంధనలు(1 ఆఫ్ 1970)కింద పేర్కొనబడిన విచారణాధికారికి తదుపరి విచారణ నిమిత్తం పంపించడానికి తీర్మానించబడినది.





## 7. గిరిజన భూమి సాగు వివరాలు నమోదుకు విజ్ఞప్తి

| | | |
|---|---|---|
| గ్రామసభ తీర్మానం సంఖ్య | : | |
| తేదీ | : | |
| ఫిర్యాదు దారుని పేరు | : | |
| గిరిజనేతరుని పేరు | : | |
| భూమి వివరం | : | |
| సర్వే నెంబరు | : | |
| విస్తీర్ణం | : | |
| భూమి వాస్తవ సాగు స్వభావం/ స్వాధీనం | : | గిరిజన, గిరిజనేతర వివాదస్పద భూమి ప్రస్తుతం గిరిజనుల సాగులో ఉన్నది. |
| తీర్మానం | : | |

కార్యదర్శి (గ్రామసభ) — వైస్ ప్రెసిడెంట్ (గ్రామసభ)

తేదీ:

**ఉదాహరణ - తీర్మానం:** వివాదస్పద భూమి సాగు విషయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి విచారణ చేయగా గిరిజన సాగులోనే గత రెండు సంవత్సరాలనుండి ఉంటూ గిరిజనుడు అనుభవిస్తున్నట్లుగా తేలినది. అందువల్ల రెవెన్యూ లెక్కలలో గిరిజనుడి పేరును సాగుదారుని కాలంలో నమోదు చేయవలసినదిగా కోరడమైనది. ఈ విజ్ఞప్తిని తహసిల్‌దార్, గ్రామ రెవిన్యూ అధికారికి రెవెన్యూ లెక్కల్లో మార్పుల కోసం గ్రామసభ తీర్మానించడమైనది.

## గ్రామసభ

### 8. చిన్నతరహా అటవీ ఉత్పత్తుల రవాణా పర్మిట్

తీర్మానం సంఖ్య :

తేదీ :

1. సేకరణదార్లు/అమ్మకందార్ల పేర్లు :
2. చిన్నతరహా అటవీ ఉత్పత్తుల వివరాలు :
3. చిన్నతరహా అటవీ ఉత్పత్తుల పరిమాణం :
4. రవాణా చేస్తున్న మార్కెట్ స్థలం/ఊరు :
5. రవాణా రూట్ వివరాలు :
6. రవాణా ఎలా చేస్తున్నది (సైకిల్, మనిషి మోత, ఇతర వాహనాలు, వాటి వివరాలు :
7. పర్మిట్ రుసుం/చెల్లింపు వివరాలు :

(సం.)
రవాణా దారులు

| | |
|---|---|
| (సం.) | (సం.) |
| కార్యదర్శి | వైస్ ప్రెసిడెంట్ |
| (గ్రామసభ) | (గ్రామసభ) |

తేదీ:



## విషయ సూచిక


ముందుమాట 01

నా మాట

1. షెడ్యూల్డ్ ప్రాంత పాలన
   భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ ప్రాంత నియమాలు
   ఆంధ్రప్రదేశ్ ఏజన్సీ ప్రాంత న్యాయ విచారణ నియమాలు
2. షెడ్యూల్డ్ ప్రాంత భూమి చట్టాలు – నిబంధనలు
   ఏజెన్సీ ప్రాంతాల వడ్డీ మరియు భూమి బదలాయింపు చట్టం 1917
   ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంత భూమి బదలాయింపు నిబంధనలు 1/59
   భూమి బదలాయింపు నియమాలు 1969
   భూమి బదలాయింపు (సవరణ) నిబంధనలు 1/70
   భూమి బదలాయింపు (సవరణ) నిబంధనలు 1/71
   భూమి బదలాయింపు (సవరణ) నిబంధనలు 1/78
   భూమి సర్వే సెటిల్‌మెంట్ నిబంధనలు 2/1969
   భూమి సర్వే సెటిల్‌మెంట్ నిబంధనలు 2/1970
   భూమి ఆక్రమణ చట్టం 1905
   ప్రగతిశీల కోర్టు తీర్పులు
   భూ సంబంధ రెవెన్యూరిజిష్టర్
3. అటవీ చట్టాలు – ఆదివాసీల హక్కులు
   అటవీ హక్కుల గుర్తింపు చట్టం – 2006
   కొన్ని ప్రశ్నలు సమాధానాలు
   కోర్టు ఉత్తర్వులు
4. షెడ్యూల్డ్ ప్రాంత గ్రామ సభ అధికారాలు (పెసా చట్టం)
   పెసా నియమాలు 2011
   రాష్ట్ర పెసా చట్టం 1998
   కేంద్ర ప్రభుత్వ పెసా చట్టం 1996
   గ్రామ పంచాయితీలకు అధికారాల బదిలీ – ఉత్తర్వులు
   గ్రామ సభ తీర్మానాలు – మోడల్ నమోనాలు

## ఇతర ప్రచురణలు .......

1. గిరి'జన' జీవన సంఘర్షణ
2. ఆదివాసుల అరణ్యరోదన
3. మడ అడవుల ప్రాముఖ్యత - పరిరక్షణలో మన బాధ్యత
4. ఆదివాసీ ప్రాంతాల్లో ఉమ్మడి అటవీ యాజమాన్యం - పరిశీలన
5. సంక్షిప్త న్యాయదర్శిని
6. మన చట్టాలు తెలుసుకుందాం
7. పంచాయితీరాజ్ చట్ట సవరణ - వివరణ
8. ఏవి మానవహక్కులు
9. ఏజెన్సీ ప్రాంత చట్టాలు - న్యాయ విద్య
10. అభివృద్ధిలో ఆదివాసులు
11. ఆదివాసీ ప్రాంత ఉద్యమాల నేపథ్యం
12. Land Rights of Adivasis in Andhra Pradesh
13. జాతీయ గిరిజన విధాన ముసాయిదా 2006
14. Land Mark Judgments on Land Transfer Regulations 1 of 70.
15. ఆదివాసీల అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006
16. ఏజెన్సీ ప్రాంతాలలో అమలుకాని గ్రామ పంచాయితీ పాలన
17. గ్రామ పంచాయితీ అధికారాలు -బాధ్యతలు, పంచాయితీ సెక్రటరీ విధులు
18. హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ - మావన హక్కులు
19. ఏజెన్సీ ప్రాంత వనరుల పరాయీకరణ - ఆదివాసీల నిరాశ్రయత
20. పోల'వరం' కాదు ఆదివాసీలకు శాపం
21. Gram Panchayats- Case Law Digest
22. మహిళల హక్కులు
23. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంత పంచాయితీ రాజ్ నియమములు
24. షెడ్యూల్డు ప్రాంత గ్రామ సభల నిర్వహణ - మార్గదర్శి
25. అభివృద్ధిలో ఆదివాసీలు - బులిటెన్ - 2
26. Status of Adivasis / Indigenous Peoples Land Series - 7
27. Implementation of Tribal Sub plan stratagies - Impact on livelilhoods of Tribals in Andhra Pradesh
28. Land Rights of Adivasis in Telangana & Andhra Pradesh
29. Adivasis Struggle for Identity & Survival
30. అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006 - లక్ష్యం అమలు పరిస్థితి -(తెలంగాణా)
31. అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006 - లక్ష్యం అమలు పరిస్థితి -(ఆంధ్రప్రదేశ్)